# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 17 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 56 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణకు
# నాలుగో అద్భుతం: సీఎం రేవంత్



- రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం
- ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- తెలుగు సినిమా ఎదుగుదలలో ఆర్ఎఫ్‌సీ పాత్రను కొనియాడిన ముఖ్యమంత్రి
- ఈనాడు, ఈటీవీ తెలుగు ప్రజల జీవితంలో భాగమయ్యాయని వ్యాఖ్య
- రామోజీ ఆశయాలను కొనసాగిస్తున్న కుటుంబాన్ని అభినందించిన రేవంత్

2

## రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతికి తేనీటి విందు

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ మేరకు ఆదివారం బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి రాకతో రాజ్‌భవన్‌లో గవర్నర్ తేనీటి విందు ఏర్పాటు చేశారు. గవర్నర్ తేనీటి విందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తదితరులు హాజరయ్యారు. - హైదరాబాద్, నవంబర్ 16 (నినాదం)



## తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంటును
# ప్రపంచానికి చూపిస్తాం

### ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులకు ఆహ్వానం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. గ్లోబల్ సమ్మిట్ వేదిక పరిశీలన



ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 2047 తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంటును ప్రపంచానికి చూపిస్తామని, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమ్మిట్ వేదిక పరిశీలనలో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీని సందర్శించి, మీడియాతో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలతోపాటు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని, మొదటి సంవత్సరం సాధించిన విజయాలను రాష్ట్ర ప్రజలకు చాటి చెప్పామన్నారు.

- హైదరాబాద్, (నినాదం):

ఈ రెండవ సంవత్సరం సాధించిన విజయాలతో పాటు 2047 డాక్యుమెంట్ ను ప్రపంచానికి వివరించాలని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ ప్రత్యేక నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. 2047 వరకు తెలంగాణ ఏరకంగా ఉండ బోతుంది, ఏ రకంగా ఉండాలి అనే విషయాలను ప్రజా ప్రభుత్వం వివరించదలుచుకుందని, ఈ విజయాలను వివరిస్తూ భవిష్యత్తును చాటి చెప్పేందుకు నగరానికి నలు దిక్కులా అవసరమైన వేదికలను పరిశీలిస్తున్నామన్నారు. భారత్ ఫీచర్ సిటీ, హైటెక్స్, గచ్చిబౌలి, దుండిగల్ తదితర ప్రాంతాలను వేదికల కోసం పరిశీలిస్తున్నామని, భారత్ ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల ఓపెన్ ల్యాండ్ ను పరిశీలిస్తున్నామని, డిప్యూటీ సీఎం తెలిపారు తెలిపారు. ఇటీవల దుబాయ్ ఫెస్టివల్ నిర్వహణకు ఒక కొత్త నగరాన్ని దుబాయ్ బయట ప్రాంతంలో ఎంపిక చేసి నిర్వహించారని,

## జిల్లాలో 32 కోట్ల ధాన్యం మాయం

# మిల్లర్ల మాయాజాలం!

## విజిలెన్స్ రిపోర్ట్‌తో బట్టబయలు

### కేసులు లేకుండ పొలిటికల్ అండ.. మళ్లీ ధాన్యం కేటాయించిన అధికారులు



*ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మిల్లర్లు పూర్తిగా అమ్మేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. మిల్లింగ్ చేసి బియ్యం అప్పగించాల్సిన మిల్లర్లు చేతులెత్తేస్తున్నారు. కేసులు పెట్టాల్సిన అధికారులు మిల్లర్లతో చేతులు కలిపి పంచుకు తింటున్నారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు. ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వ ధాన్యం అమ్ముకున్న మిల్లర్లకు అండగా ఉ ంటున్నారు. దీంతో కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యం బియ్యం కాకుండా పక్క రాష్ట్రాలకు వెళ్ళిపోతుంది.*

*- జగిత్యాల ప్రతినిధి నవంబర్ 16 (నినాదం)*

జిల్లా కలెక్టర్లు మళ్లీ సీజన్ రాగానే కల్పిట్ మిల్లర్ల కు ధాన్యం కేటాయించడం ఆశ్చర్యాన్ని గురి చేస్తుంది. జగిత్యాల జిల్లాలో 14 రైస్ మిల్లులు ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని దాదాపు రూ 32 కోట్ల విలువైన ధాన్యాన్ని అమ్ముకున్నట్లు FCI విజిలెన్స్ అధికారులు జగిత్యాల జిల్లా సివిల్ సప్లై అధికారులకు రిపోర్ట్ అందజేశారు. వాస్తవానికి వీరిపై 6ఏ కేసులతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుంది. జిల్లా సివిల్ సప్లై అధికారులు మిల్లర్లపై ఎడతెగని ప్రేమతో తిరిగి ధాన్యం కేటాయించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సొమ్మును పదేపదే ధాన్యం అమ్ముకున్న మిల్లర్లకు తిరిగి ధాన్యం కేటాయించడం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు కలెక్టర్ ను తప్పుదోవ పట్టించడం కోసం కొందరు యూనియన్ నాయకులు ప్రజాప్రతినిధులు కలిసి ఒత్తిడి తీసుకొస్తున్నట్టు తెలుస్తుంది. జిల్లాలో మిల్లింగ్ సాఫీగా సాగుతున్నట్లు మిల్లర్లు అధికారులు కలిసి కలెక్టను. నమ్మిస్తున్నట్లు తెలుస్తుంది నేతల అండ చూసుకొని..అక్రమాలకు పాల్పడుతూ కేసులు కాకుండా జాగ్రత్తలు పడుతున్నారు కోర్టు కు వెళ్లి స్టే తెచ్చుకుంటున్నారు డిఫాల్ట్ మిల్లర్లు ధాన్యం కేటాయింపులకు నుంచి తప్పించుకునేందుకు సివిల్ సప్లయ్ అధికారులు సహాయం చేస్తున్నట్లు తెలుస్తుంది.

### ఎన్నెన్ని మాయలో...!

2023 /24 సీజన్ కు సంబంధించిన దాన్యం అమ్ముకున్న మిల్లర్ కు 2024 /25 అంటే ఈ సీజన్ ధాన్యం ఇస్తే మళ్లీ అమ్ముకున్న పరిస్థితి ..జగిత్యాల జిల్లా కథలాపూర్. మండలం సిరికొండకు చెందిన జి ఎస్ కె రైస్ మిల్లులో ఈ ఘటన చోటు చేసుకోవడం కలకలం రేపుతుంది. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం పర్యవేక్షణ కలెక్టర్ సత్యప్రసాద్ దగ్గరుండి చూస్తున్నారు. కలెక్టర్ పర్యవేక్షణలో వారం రోజులకే ధాన్యం అమ్ముకోవడం విశేషం. రైతుల దగ్గర నుంచి ధాన్యం సేకరించి డిఫాల్ట్ మిల్లర్లకు ధాన్యం కేటాయిస్తూ ప్రభుత్వ సొమ్మును పలహారంగా పంచి పెడుతున్నారని విమర్శలు వేస్తున్నాయి.

వాస్తవానికి జీవో 21 ప్రకారం వీరిపై సిక్స్ ఏ కేసులతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుంది.. అడిషనల్ కలెక్టర్ బాధ్యతలను తగ్గించి కలెక్టర్ పర్యవేక్షణ చేయడంతో ధాన్యం పారదర్శకంగా రైస్ మిల్లర్ల కేటాయిస్తారని ఊహించారు. కానీ రాజకీయ రంగ ప్రవేశం చేసి కొంతమంది యూనియన్ నాయకులు కలెక్టరుపై ఒత్తిడి తీసుకొచ్చి కోట్లాది రూపాయల ధాన్యం అమ్ముకున్న రైస్ మిల్లర్లకు కేసులు పక్కనపెట్టి తిరిగి ధాన్యం కేటాయిస్తున్నారంటే దొంగల చేతికి తాళపు చెవి ఇవ్వడమే అవుతుందని విమర్శలు వస్తున్నాయి.

### ధాన్యం వ్యత్యాసం వాస్తవమే..!: జితేందర్ రెడ్డి: జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

రైస్ మిల్లులో తనిఖీలు ఎప్పటికప్పుడు జరుగుతాయని. కథలాపూర్ మండలం సిరికొండ జీఎస్కే రైస్ మిల్లు ధాన్యం వ్యత్యాసం వాస్తవమే తగిన చర్యలు తీసుకుంటాము

## 2038 నాటికి రెండో అతిపెద్ద
## ఆర్థిక వ్యవస్థగా భారత్

### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడారు. 2014లో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉందన్నారు. ఇప్పుడు ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. వచ్చే ఏడాది నాటికి ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుందన్నారు.



- అమరావతి, నినాదం

5

## మాస్టారూ... మీరు గ్రేట్



గంగాధర్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

## అమాత్యుల సహకారంతో
# జిల్లా అభివృద్ధి

### భక్తులు సేద తీరేలా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

### మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా సమీపంలోని గట్టమ్మ గుట్ట వద్ద నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేదతీరే అవకాశం ఉందని, తల్లికి తలవంచందే భక్తులు ముందు కదలరని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

2

## వైట్ కాలర్ టెర్రరిజం..
# హరియాణా వైద్యురాలి అరెస్టు



**న్యూఢిల్లీ, ,నవంబర్ 16 (నినాదం):** ఢిల్లీ పేలుడు ఘటన తో అప్రమత్తమైన భారత బలగాలు దేశవ్యతిరేక శక్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. వైట్ కాలర్ టెర్రరిజంపైనా దృష్టి సారించాయి. ఈ క్రమంలోనే జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న హరియాణాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్నట్లు ..మిగతా 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో
# ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు హతం

### అందులో ఇద్దరు మహిళలు!



2



## మరోసారి
# సీఎంగా నీతీశ్

### 19 లేదా 20 తేదీలలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం

**పాట్నా, నవంబర్ 16 (నినాదం):** ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే విజయం సాధించడంతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు చర్యలు చేపట్టారు. మరోసారి బిహార్ ముఖ్య మంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారని కూటమి వర్గాలు పేర్కొన్నాయి. నవంబర్ 19 లేదా 20 తేదీలలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం ఉన్నట్లు తెలిపాయి. ఇందుకు పట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ..మిగతా 2లో

## మీడియా స్వేచ్ఛ, అదుపునకు స్వచ్ఛందంగా పనిచేసే
# ప్రెస్ కౌన్సిల్ అవసరం

### సీనియర్ సంపాదకులు దేవులపల్లి అమర్



**హైదరాబాద్, నవంబర్ 16 (నినాదం):** మీడియా స్వేచ్ఛతో పాటు మీడియాను అదుపు చేయడానికి ప్రభుత్వ ఆజమాయిషీ లేని ప్రెస్ కౌన్సిల్ లాంటి వ్యవస్థలు అత్యంతఆవశ్యకమని సీనియర్ సంపాదకులు దేవులపల్లి అమర్ అన్నారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ మీడియా అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం (నేషనల్ ప్రెస్ డే) కార్యక్రమాన్ని ..మిగతా 2లో

## రాజ్యాంగ సవరణపై
# సీజేఐ కీలక వ్యాఖ్యలు



### రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా భావించలేదు: సీజేఐ బీఆర్ గవాయ్

**అమరావతి, నవంబర్ 16 (నినాదం):** ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ..మిగతా 2లో

# రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణకు నాలుగో అద్భుతం: సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబర్ 16 (నినాదం):** రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు-2025 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రామోజీ ఫిల్మ్ సిటీని రాష్ట్రానికి 'నాలుగో అద్భుతం'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకలో రామోజీరావు దార్శనికతను, ఆయన సేవలను ప్రముఖులు స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ మహేశ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పారిశ్రామిక, సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. "హైదరాబాద్‌కు చారిత్రకంగా చార్మినార్, గోల్కొండ కోట వంటి అద్భుతాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో హైటెక్ సిటీ మరో అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతంగా చేరింది. ఇది తెలంగాణకు దక్కిన గొప్ప ఆస్తి" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ అవార్డులను ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలలో రామోజీ ఫిల్మ్ సిటీ పోషించిన పాత్రను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ఆస్కార్ స్థాయికి చేరిందంటే అందుకు రామోజీ ఫిల్మ్ సిటీ, ఇక్కడి స్టూడియోలు అందించిన చేయూత ఎంతో ఉంది" అని వివరించారు. ఈనాడు పత్రిక 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ, రామోజీరావు తెలుగు ప్రజల దినచర్యలో భాగమైపోయారని అన్నారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడటాన్ని ఆయన ఒక అలవాటుగా మార్చారు. ఇది రాజకీయ నాయకులకు సైతం ఒక వ్యసనంగా మారింది" అని తెలిపారు. తాను కూడా రోజూ ఈనాడు చదువుతానని, రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూస్తానని సీఎం తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రామోజీరావు తన జీవితంలో ప్రతి రంగంలో 'నెంబర్ వన్'గా నిలవడానికి రోజుకు 18 గంటలు శ్రమించారని, ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రేవంత్ రెడ్డి కొనియాడారు.



## మరోసారి సీఎంగా నీతీశ్

మొదటి పేజీ తరువాయి...

ఉంది. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం గాంధీ మైదానంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం ఆదివారం గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు సమర్పించనుందని.. ఆ తర్వాత కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాణస్వీకారానికి 19 లేదా 20లలో ఏ తేదీని నిర్ణయిస్తారనే విషయం ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపాయి. సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం తెలిపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. తద్వారా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు ప్రారంభమవుతాయి.

**దేశంలో అత్యధిక కాలం పనిచేసిన తొలి 10 మంది సీఎంలు వీళ్లే..**

మంత్రివర్గంలో సింహభాగం భాజపాకు.. కొత్త ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పు కోసం కేంద్రమంత్రి అమిత్‌షాతో కూటమి నేతలు శనివారం సమావేశమైనట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో భాజపాకు సింహభాగం వాటా దక్కే అవకాశం ఉన్నట్లు కూటమి వర్గాలు పేర్కొన్నాయి. తర్వాతి స్థానంలో జేడీయూ ఇతర పార్టీలు ఉన్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్)కి మూడు మంత్రి పదవులు ఇవ్వనున్నట్లు సమాచారం.

## తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంటును ప్రపంచానికి చూపిస్తాం

మొదటి పేజీ తరువాయి...

గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. హైదరాబాదు పెట్టుబడులకు అత్యంత అనుకూల ప్రాంతం. అద్భుతమైన వాతావరణం, తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉంటాయి అని గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్తంగా తరలివస్తున్న పారిశ్రామికవేత్తలకు వివరించనున్నామన్నారు. మీడియా సమావేశంలో ఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, వికాస్ రాజ్, శశాంక, నర్సింహారెడ్డి, కృష్ణ భాస్కర్, ముషారఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు

## వైట్ కాలర్ టెర్రరిజం.. హరియాణా వైద్యురాలి అరెస్టు

మొదటి పేజీ తరువాయి...

అక్కడి పోలీసులు వెల్లడించారు. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ అనే ముగ్గురు వైద్యులను ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారిలో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు పేర్కొన్నారు. అనంత్‌నాగ్‌లో ప్రియాంక ఉంటున్న వసతి గృహంపై దాడి చేసి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును ఫోరెన్సిక్ బృందాలు పరీక్షిస్తున్నాయన్నారు. దాదాపు 200మంది కశ్మీర్ వైద్యులపైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువున్న కశ్మీర్ విద్యార్థులపైనా నిఘా పెట్టినట్లు తెలిపారు.

ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం ఢిల్లీ ఉలిక్కిపడింది . ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని పోలీసులు గుర్తించారు. అనంతరం అతడితో సంబంధమున్న ఐదుగురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్రసంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలడంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర డాక్టర్లపైనా నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడంతోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదే కళాశాలలో చదివిన మరో ఇద్దరిని శనివారం ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.





## ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్‌కు ఘన స్వాగతం

**హైదరాబాద్, (నినాదం):** ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ హైదరాబాద్ పర్యటన సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో పుష్పగుచ్చాలు అందజేసి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ప్రభుత్వ సలహాదారుడు వేం. నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, జిల్లా అదనపు కలెక్టర్ జి.ముకుంద రెడ్డి, నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి పోలీస్‌లచే గౌరవ వందనం స్వీకరించారు.

## అమాత్యుల సహకారంతో జిల్లా అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

ఆదివారం జిల్లా కేంద్రంలోని ఘట్టమ్మ తల్లి దేవాలయం వద్ద రూ. 45 లక్షలతో నిర్మించి తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరమే ముందు సాగుతారని, జాతీయ రహదారి ఆనుకొని ఉన్న గట్టమ్మ తల్లి ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం భక్తులు సేద తీర్చడానికి అనేక స్థలాలు ఉన్నాయని, నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జికి నిధులు సరిపోను పక్షంలో అదనపు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





**భక్తుల విశ్వాసం పెంపొందించేలా అభివృద్ధి... మంత్రి సీతక్క**

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు జరిగిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల విషయంలో అనుకున్న సమయంలోనే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని, భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని పునరుద్ధరిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బంధువుగా బాధ్యుడిగా వ్యవహరిస్తూ అమ్మవార్ల జాతరను విజయవంతం చేయడానికి చొరవ చూపుతున్నారని, అమ్మవార్ల కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడమే కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రానున్న మేడారం జాతర సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం నుండి తాడ్వాయి మండల కేంద్రం వరకు పలు వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతోపాటు వారికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఈ ఓ వీరస్వామి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా స్వేచ్ఛ, అదుపునకు స్వచ్ఛందంగా పనిచేసే ప్రెస్ కౌన్సిల్ అవసరం

మొదటి పేజీ తరువాయి...





నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం దేవులపల్లి అమర్ మాట్లాడుతూ, సమాజంలో మీడియా పేరుతో జరుగుతున్న దుష్ప్రయోగాలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేసారు. వర్కింగ్ జర్నలిస్టులు, వార్తా పత్రికలు, చట్టాలు ఏలా రూపొందించాలో ఆనాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ సూచనల మేరకు దేశంలో మొదటి ప్రెస్ కమీషన్ తోపాటు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను 1966 నవంబర్ 16న ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రెస్ కౌన్సి ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన రోజునే జాతీయ పత్రికా దినోత్సవం (నేషనల్ ప్రెస్ డే) నిర్వహించుకోవడం ఆనావాయితిగా వస్తుందన్నారు. అందులో భాగంగా నేడు మనం ఈ రోజు సమావేశం ఏర్పాటు చేసుకుని ఆందరం ఒకే వేదికపె కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా అందరికి నేషనల్ ప్రెస్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని పత్రికలు, ఛానాల్స్ యాజమాన్యాలు మీడియా చట్టాలు, నైతిక నియామావళిని పాటించకపోవడం వలన, తప్పుడు వార్తలు ప్రచురించడం, ప్రసారం చేయడం వల్ల మీడియా మొత్తాన్ని దూషిస్తున్నారు. దీనిని అరికట్టాలంటే మీడియా సంస్థలు, సంఘాలు అన్ని ఒక తాటిపై వచ్చి మనపై ఉన్న అభద్రతాభావాన్ని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా సోషల్ మీడియా నియంత్రణకు చట్ట పరంగా సరియైన మార్గదర్శకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలని ఆయన కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రభుత్వం తరుపున తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భారత ప్రభుత్వం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియా కౌన్సిల్ ఇండియా మార్చే విధంగా అన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టుల సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం, మీడియా అకాడమి కృషి చేయాలన్నారు. గత రెండేళ్లుగా భారత ప్రెస్ కౌన్సిల్ కు పాలక వర్గాన్ని నియమించలేదని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పాలక వర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దీని ద్వారా పత్రికా స్వేచ్ఛ, నైతికత, జవాబుదారితనం, బాధ్యతలు మొదలగునవి పర్యవేక్షిస్తూ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు తప్పు చేస్తే మీడియాపై చర్యలు తీసుకునే అధికారం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు మారుతి సాగర్, మాజీద్, బసవ పున్నయ్య, రమణారావు, రంగసాయి, యూసుఫ్ బాబు, రమణ కుమార్, సువర్ణ, తదితరులు నేషనల్ ప్రెస్ డే సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమానికి తమ సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్ అధ్యక్షత వహించగా, జాయింట్ డైరెక్టర్ కే. వెంకట రమణ, మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, అధికారులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణపై సీజేఐ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి...



ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో మంగళగిరిలో కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

"సాంఘిక ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన ప్రసంగం.. ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలి. రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా చూడలేదు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారు. అంశం ప్రాధాన్యతను బట్టి సవరణ విధానాలను పొందుపరిచారు.

కొన్ని అంశాల్లో సవరణ సులభం.. కొన్ని అంశాల్లో చాలా కఠినం. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి ఏడాదే రిజర్వేషన్ల అంశంపై మొదటి సవరణ చేసుకున్నాం. రాజ్యాంగ సవరణ అంశంపై కేంద్రానికి, సుప్రీంకోర్టుకు మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కేశవానంద భారతి కేసులో రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు చెప్పింది. 1975 వరకు ఆదేశిక సూత్రాల కంటే ప్రాథమిక హక్కులకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. కేశవానంద భారతి కేసు తర్వాత ప్రాథమిక హక్కులతో పాటు ఆదేశిక సూత్రాలకూ సమ ప్రాధాన్యం దక్కింది.

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం ఉండాలన్నది నా అభిప్రాయం. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండరాదని విశాఖ కేసు తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. కొన్నేళ్లుగా మహిళలు న్యాయ విద్యలో బాగా రాణిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రజలకు అవగాహన ఉండాలి" అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు.

## చంద్రయాన్, గగన్‌యాన్‌పై ఇస్రో కీలక అప్డేట్స్

**న్యూఢిల్లీ, ,నవంబర్ 16 (నినాదం):**

ఇస్రో ముందు చంద్రయాన్-4, గగన్‌యాన్, సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, ఉపగ్రహాల ప్రయోగాలు సహా అనేక మిషన్లతో కూడిన భారీ ప్రణాళిక ఉందని ఆ సంస్థ చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్‌లో చేపట్టే ప్రయోగాల గురించి వివరించారు. ప్రస్తుతం ఇస్రో ఆ మిషన్లతో అత్యంత బిజీగా మారిందని చెప్పారు.



**ఏకంగా 7 ప్రయోగాలు**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు 7 ప్రయోగాలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు వి.నారాయణన్ తెలిపారు. వీటిలో పీఎస్ఎల్‌వీ, గగన్‌యాన్ మిషన్లతో పాటు ఓ వాణిజ్య కమ్యునికేషన్ ఉపగ్రహ ప్రయోగం కూడా ఉందని చెప్పారు. అంతేకాదు పూర్తిగా దేశీయంగా తయారు చేసిన పీఎస్ఎల్‌వీ ప్రయోగం కూడా ఇందులో ఉంటుందని పేర్కొన్నారు.

**చంద్రయాన్-4**

కేంద్ర ప్రభుత్వం చంద్రయాన్-4 మిషన్‌కు ఆమోదం తెలిపిందని ఇస్రో చీఫ్ వి.నారాయణన్ తెలిపారు. 2028 నాటికి చంద్రుడి నుంచి మట్టి నమూనాలను సేకరించి ఈ భూమిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఇది పనిచేస్తుందని చెప్పారు. ప్రస్తుతం రష్యా, అమెరికా, చైనాలకు మాత్రమే చంద్రుని నుంచి నమూనాలు సేకరించే టెక్నాలజీ ఉంది. అందుకే ఇస్రో సొంతంగా చంద్రుని నుంచి మట్టి నమూనాలు సేకరించే క్లిష్టమైన టెక్నాలజీని సొంతం చేసుకోవాలని చూస్తోంది.

**సొంత అంతరిక్ష కేంద్రం**

2023 నాటికి భారత్ సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. ఇప్పటికే దీని నిర్మాణ పనులు మొదలు అయ్యాయని తెలిపారు. 2028 నాటికి 5 మాడ్యూల్స్‌ను కక్ష్యలో ఉంచుతామని చెప్పారు. ఇదే జరిగితే అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకున్న మూడో దేశంగా భారత్ అవతరిస్తుంది.

జపాన్ అంతరిక్ష సంస్థ (జేఏఎక్స్ఏ)తో కలిసి చేపట్టిన లూపెక్స్ మిషన్ కూడా తమ ప్రణాళికలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రుడి దక్షిణ ధృవంలోని మంచును అధ్యయనం చేయడమే ఈ ప్రయోగ ఉద్దేశమని తెలిపారు. ఇకపై మిషన్ల డిమాండ్‌కు అనుగుణంగా, వచ్చే మూడేళ్లలో వ్యోమనౌకల వార్షిక ఉత్పత్తిని 3 రెట్లు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన వెల్లడించారు.

**గగన్‌యాన్ టైమ్‌లైన్**

గగన్‌యాన్ మిషన్‌పై నెలకొన్న సందేహాలపై ఇస్రో ఛైర్మన్ స్పష్టత ఇచ్చారు. మానవ సహిత గగన్ యాన్ మిషన్ ముందు అనుకున్నట్లుగానే 2027 నాటికి చేపడతామని స్పష్టం చేశారు. కేవలం మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగం గడువు మాత్రమే కాస్త మారిందని పేర్కొన్నారు. భారత వ్యోమగాములతో చేపట్టే తొలియాత్రకు ముందు 3 మానవ రహిత టెస్టింగ్ మిషన్లు జరుగుతాయన్నారు. మన వ్యోమగాములను చంద్రుడిపైకి పంపి, తిరిగి సురక్షితంగా భూమికి తీసుకువచ్చే మిషన్‌ను 2024 నాటికి సాకారం చేయాలని ప్రధాని మోదీ సూచించినట్లు వి.నారాయణన్ పేర్కొన్నారు.

'భారతదేశం విషయానికి వస్తే, 2020లో అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం బాగా పెరిగింది. కొన్నేళ్ల క్రితం దేశంలో కేవలం 3 స్టార్టప్‌లు ఉండగా, ఇప్పుడు ఏకంగా 450 స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయి. అందులో 330 స్టార్టప్‌లు చాలా చురుగ్గా పనిచేస్తున్నాయి' అని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు హతం

### అందులో ఇద్దరు మహిళలు!

**సుక్మా, నవంబర్ 16 (నినాదం):**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ చురుగ్గా సాగుతోంది. సుక్మా జిల్లాలో ఆదివారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. ఆ తర్వాత మావోయిస్టుల వద్ద ఉన్న 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్లు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినవారిని మిలిషియా కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడైన మడ్వి దేవా, సీఎన్ఎం కమాండర్ పోడియం గంగి, కిష్టారం ఏరియా కమిటీ సభ్యుడు సోడి గంగిగా గుర్తించారు. ఎన్‌కౌంటర్‌లో హతమైన మావోస్టులపై చెరో రూ.5 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. సుక్మా జిల్లాలోని భేజ్జీ, చింతగుఫా సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ఆదివారం ఉదయం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం నుంచి ఇరువైపుల నుంచి కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతం అయ్యారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. గతంలో అమాయక ప్రజలపై జరిగిన అనేక దాడుల్లో వీరి హస్తం ఉందని అధికారులు తెలిపారు.



**మరణించిన మావోయిస్టుల పేర్లు, వారి హోదాలు**

మడ్వి దేవా

ఇతడు మిలిషియా కమాండర్, ప్రసిద్ధ స్నిపర్, కొంటా ఏరియా కమిటీ సభ్యుడు. మడ్వి దేవాపై రూ.5 లక్షల రివార్డు ఉంది. అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు తీయడం, సైనికులపై దాడుల్లో మడ్వి దేవా హస్తం ఉంది.

పోడియం గంగి

సీఎన్ఎం కమాండర్ అయిన పోడియం గంగి, కొంటా ఏరియా కమిటీ సభ్యురాలు. ఆమెపై రూ.5 లక్షల రివార్డు ఉంది.

సోడి గంగి

సోడి గంగి కిష్టారామ్ ఏరియా కమిటీలో చురుకైన సభ్యురాలు. ఆమెపై రూడా రూ.5 లక్షల రివార్డు ఉంది.

**'బస్తర్ డివిజన్‌లో చివరి అంకంలో మావోయిజం'**

కాగా, సుక్మా జిల్లా ఎన్‌కౌంటర్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పట్టిలింగం స్పందించారు. బస్తర్ ప్రాంతంలో మావోయిజం ఇప్పుడు చివరి దశలో ఉందన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిర్ణీత సమయంలోపు బస్తర్‌లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అన్నారు. సైనికుల ధైర్యం మావోయిస్టుల వ్యూహాన్ని విఫలం చేసిందన్నారు. "ఈ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారు." అని సుందర్ రాజ్ తెలిపారు.

# క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం స్నేహభావం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, నవంబర్ 16:** క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం, స్నేహభావం పెంపొంది స్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో జరుగుతున్న ఖోఖో పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిగా హాజరైన జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల లో క్రీడాకారుల కోట త్వరలోనే భర్తీ చేసే ఆలోచనతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం క్రీడా నిర్వాహకులు తాజా మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, అన్నం అనిల్, వాసం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం హరిహరాదులకు ప్రీతికరం

## రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కార్తీకమాసం హరిహరాదులకు ఏంతో ప్రీతికరమని, మహిమాన్వితమైన కార్తీక మాసంలో ఆధ్యాత్మిక సాధనకు అత్యంత పవిత్రమైనదని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం కేపిహెచ్బి గోవర్ధన గిరి ఆలయం వద్ద కూకట్పల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించుకోవడం చాల ఆనందకరమైన విషయం అని అన్నారు. వనభోజనాలు, సమావేశాలు మాత్రమే కాకుండా యాదవ సోదరులు అందరూ కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కమిటీ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారి ఆరోగ్యపరమైన, విద్యాపరమైన, మాట సాయం అందించి మనం అందరినీ వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు. నా వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, రామచంద్ర యాదవ్, నాగరాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శంకర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రమణ, వికాస్, వెంకట సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు, యాదవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపద సమయంలో ఆరోగ్య రక్ష సీఎం సహాయనిధి

## బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 16 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారంకు చెందిన బోగిని రవి, సబేరా భానులు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు కావలసిన ఆర్థిక సహాయమును మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసి పత్రాలను బోగిని రవి(1,50,000/- రూపాయలు), సబేరా భాను (75,000/- రూపాయలు) ల ఎల్ ఓ సి పత్రాలను ఆదివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బాధితులకు ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు అత్యవసర అనారోగ్య కారణంగా కలిగే ఆపద సమయంలో అండగా ఉండేది సీఎం సహాయనిధి అని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఆసుపత్రి వైద్యానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు బలరామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివాజీ, ఇస్మాయిల్, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, శివా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెట్టెలపాడు వ్యవసాయ కార్మికులను కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాల ఆదుకోవాలి

## పుసులూరి నరేందర్




**పాలేరు నవంబర్.16.( నినాదం) :** అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం( ఏఐపీకేఎంఎస్) ప్రథమ మహాసభ పొంగు ఉప్పలయ్య అధ్యక్షతన తెట్టెలపాడుగ్రామంలో ఆదివారం జరిగినది. (ఏఐపీకేఎంఎస్) తిరుమలయపాలెం మండల ప్రథమ మహాసభకు,ముఖ్యఅతిథిగా హాజరైన తెట్టలపాడు మాజీ సర్పంచి.సర్పంచుల సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పుసులూరి నరేందర్ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కానీ. బిజెపి కేంద్ర ప్రభుత్వం గానీ వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయలేని పరిస్థితి ఈరోజు దేశంలో ఏర్పడిందని ఇప్పటికైనా వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేసి రోజుకు కొలతలతో సంబంధం లేకుండా 600 రూపాయలు వేతనం ఇవ్వాలని.అర్హత కలిగిన నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 10 లక్షల తోటి నిర్మాణం చేపట్టాలని. ఉపాదామి పనులను 200 రోజులకు పెంచాలని. వ్యవసాయ కూలీలకు ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ జాబ్ కార్డు . వృద్ధులకు 4000 రూపాయలు ఇవ్వాలని. వితంతులకు 6000 రూపాయలు ఇవ్వాలని. కాంగ్రెస్ ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేసి.కేంద్ర ప్రభుత్వం సంవత్సరాని,కోటి ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా 11 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కారం చూపించాలని నరేందర్ అన్నారు.మహాసభ ముందుగా,సంఘం,అధ్యక్షులు ఉప్పలయ్య జండా విష్కరణ చేయగా.సభకు అమరవీరులకు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించి మహాసభలు తీర్మానం చేసినారు. ఏఐపీకేఎంఎస్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులుగా పోలే పొంగు ఉప్పలయ్య. ఉపాధ్యక్షులు తోకల సీతారాములు. ప్రధాన కార్యదర్శి రాయిండ్ల చిరంజీవి. సహాయ కార్యదర్శి తుప్పాకుల నాగేశ్వరరావు. కోశాధికారి సుంచు భిక్షం మరో పదకొండు మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో( ఏఐపీకేఎంఎస్) పాలేరు డివిజన్ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు. పుసులూరి గిరిబాబు. విజయ్. బిల్లగిరి వెంకటేశ్వర్లు. తండా అంజయ్య. తోకల సీతారాములు.తుపాకుల నాగేశ్వరరావు,ఉన్నం నరేష్ తిమ్మిడి రఘుబాబు. పుసులూరి నవీన్. తదితరులు,రాయిండ్ల చిరంజీవి ప్రధాన కార్యదర్శి అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం తిరుమలయపాలెం మండల కమిటీ.వారు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడిని అభినందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో రాణించిన మాజీ సైనికుడు సీతారామయ్య అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అభినందించారు. గుంటూరులో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ ఇంటర్ డిస్ట్రిక్ట్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి మాజీ సైనికుడు సీతారామయ్య పాల్గొన్నారు. ఈ ఛాంపియన్ షిప్ లో ఆయన అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 2 బంగారు, 2 సిల్వర్ పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం మాజీ సైనికుడు సీతారామయ్యను శాలువతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, శర్మ, గుమ్మడి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవిత లక్ష్యం ఆనందంగా జీవితాన్ని గడపడమే : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రతి ఒక్కరి జీవిత లక్ష్యం ఆనందంగా జీవితాన్ని గడపడమేనని, ఆరోగ్యం సక్రమంగా లేకుంటే ఆనందంగా జీవితాలను గడపలేము అనే విషయం అందరికి తెలిసిందేనని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం వివేకానంద నగర్ డివిజన్, వేంకటేశ్వర నగర్ లో ఎన్ కేర్ సుమన హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి ఆహ్వానం మేరకు బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెగా వైద్యపరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత మెగా వైద్యపరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనే చాలా గొప్ప విషయం అని, ఈ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డికి, ఎన్ కేర్ సుమన హాస్పిటల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. మన జీవితంలో ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని, మన దగ్గర ఎంత సంపద ఉన్నా, ఆరోగ్యం లేకపోతే మనం ఆనందంగా ఉండలేమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దవాళ్ళు ఎప్పుడూ చెప్తూనే ఉంటారన్నారు. ఈ శిబిరంలో మనకు చర్మ వ్యాధులు, ఆర్థోపెడిక్ పరీక్షలు, బి.పి, షుగర్ టెస్టులు, రక్త పరీక్షలు ఉచితంగా చేసి, ఏమైనా చిన్న సమస్యలు ఉంటే, ఇక్కడే డాక్టర్లు సలహాలు ఇస్తారన్నారు. ఎలాంటి ఆహారం తీసుకోవాలి, రోజూ ఎంత వ్యాయామం చేయాలి అనే విషయాలను మనకు తెలియజేస్తారన్నారు. సరైన ఆహారం, వ్యాయామం మన జీవితంలో తప్పక పాటించాలని, అప్పుడే మనమందరం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్, నాగభూషణం, నర్సింగ్ రావు, బాలు యాదవ్, భాస్కర్ గౌడ్, రేవన్ రాజు, సాయి, మమత,రేణుక, జయశ్రీ, కార్యకర్తలు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.


## స్టాండర్డ్ షూ సోల్ అండ్ మోల్డ్ (ఇండియా) లిమిటెడ్

CIN: L24119TS1973PLC199873
201 బి, 2వ అంతస్తు, షాంగ్రిల్లా ప్లాజా, రోడ్ నెం. 2, పార్క్ వ్యూ ఎన్క్లేవ్, బంజారా హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ, 500034 ఫోన్: +91 63047 19944, ఇమెయిల్: sssmil.1907@gmail.com
(రూ. లక్షలలో)

**30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలు**

| | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | అర్ధ సంవత్సరపు ముగింపు | | సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|---|---|
| | | 30.09.2025 ఆడిట్‌కానివి | 30.06.2025 ఆడిట్‌కానివి | 30.09.2024 ఆడిట్‌కానివి | 30.09.2025 ఆడిట్‌కానివి | 30.09.2024 ఆడిట్‌కానివి | 31.03.2025 ఆడిట్‌అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 10.61 | 10.61 |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభము/(నష్టం) పన్నులకు పూర్వము | (1.33) | (4.85) | (2.86) | (6.19) | (10.95) | (18.56) |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభము/(నష్టం) పన్నులకు తర్వాత | (1.33) | (4.85) | (2.86) | (6.19) | (10.95) | (18.56) |
| 4 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | (1.33) | (4.85) | (2.86) | (6.19) | (10.95) | (18.56) |
| 5 | పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్క షేర్ రూ. 10/- ముఖ విలువ) | 518.15 | 518.15 | 518.15 | 518.15 | 518.15 | 518.15 |
| 6 | ఇతర ఈక్విటీ | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | (578.96) |
| 7 | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు: బేసిక్ & డైల్యూటెడ్ (వార్షికం కానిది) | (0.03) | (0.09) | (0.06) | (0.12) | (0.21) | (0.36) |

**గమనికలు:**
పైన తెలిపిన ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశమును సెబి (లిస్టింగ్ ఆబ్లిగేంట్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లో రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. పైన తెలిపిన ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు జాబితా చేయబడిన సంస్థ www.sssmil.com వద్ద కూడా లభించును మరియు ఇక్కడ అందించిన క్విక్ రెస్పాన్స్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా యాక్సెస్ పొందవచ్చును.

ఫలితాలను వీక్షించదానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.11.2025

స్టాండర్డ్ షూ సోల్ అండ్ మోల్డ్ (ఇండియా) లిమిటెడ్
సం/-
శ్రీ రాకేష్ కొల్ల
పూర్తికాలపు డైరెక్టర్
DIN : 09785871

## రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్

RASI REFRACTORIES
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇం.నెం. 15-145/9, కోదండరాం నగర్, శారదా టాకీస్ దగ్గర, సరూర్‌నగర్, హైదరాబాద్-500060, CIN: L26920TG1981PLC003339

**30.09.2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశము**
(రూ. లక్షలలో)

| క్ర.సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | ఆరు నెలల ముగింపు | | సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|---|---|
| | | 30.09.2025 ఆడిట్‌కానివి | 30.06.2025 ఆడిట్‌కానివి | 30.09.2024 ఆడిట్‌కానివి | 30.09.2025 ఆడిట్‌కానివి | 30.09.2024 ఆడిట్‌కానివి | 31.03.2025 ఆడిట్‌అయినవి |
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరం) | 1939.3 | 1084.21 | 1090.56 | 3023.51 | 2143.53 | 3672.88 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (మినహాయించబడిన /అసాధారణ ఐటమ్స్, పన్ను పూర్వము) | 406.23 | 27.6 | 62.62 | 433.83 | 11.43 | 3.94 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయించబడిన/ అసాధారణ ఐటమ్స్ తరువాత) | 406.23 | 27.6 | 62.62 | 433.83 | 11.43 | 3.39 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్ను తరువాత (మినహాయించబడిన/అసాధారణ ఐటమ్స్ తరువాత) | 406.23 | 27.6 | 62.62 | 433.83 | 11.43 | 8.91 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభము/(నష్టము) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | 406.23 | 27.6 | 62.62 | 433.83 | 11.43 | 8.91 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం | 47.13 | 47.13 | 47.13 | 47.13 | 47.13 | 47.13 |
| 7. | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానిది) | | | | | | |
| | బేసిక్: (రూ.) | 8.62 | 0.59 | 1.33 | 9.20 | 0.24 | 0.19 |
| | డైల్యూటెడ్ (రూ.) | 8.62 | 0.59 | 1.33 | 9.20 | 0.24 | 0.19 |

**గమనికలు:**
సెబి (లిస్టింగ్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనా యొక్క సారాంశమును స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com వద్ద కూడా లభించును.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.11.2025

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
మెస్సర్స్ రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్
కొండ వెంకన్న
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 05119181


# 21న రాష్ట్రపతి రాక



**అల్వాల్, నవంబర్ 16 (నినాదం) :** భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 21వ తేదీన హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. 21న మధ్యాహ్నం 1:10 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు రాష్ట్రపతి చేరుకుంటారు. మధ్యా హ్నం 1:30గంటలకు నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్తారు. అక్కడే మధ్యాహ్నా భోజనం చేయనున్నారు. సాయంత్రం 3:25 గంటల వరకు రాజ్‌భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు ద్రౌపది ముర్ము. 3:50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం చేరుకుంటారు. సాయంత్రం 4గంటల నుంచి 6 గంటల వరకు భారతీయ కళా మహోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 6:15 గంటలకు తిరిగి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. రాత్రి రాజ్‌భవన్ లో బస చేయనున్నారు. 22వ తేదీ ఉదయం 9:30గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పుట్టపర్తికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బయలుదేరనున్నారు.

# విద్యే ప్రజలకు వెలుగునిచ్చే దీపం

**విద్యాదానం అన్నిటికంటే గొప్పది**
**విద్యార్థుల భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీ**
**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం) :** విద్య సర్వరోగ నివారిని . . . ప్రతి సమస్యకు పరిష్కారం విద్యలోనే ఉందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. తొర్లికొండ గ్రామ ఉపాధ్యాయుడు జెస్సు వినోద్ కుమార్ పదవీవిరమణ మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయుడిగా ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ ప్రజల మనసులు దోచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కెల్ల విద్యా దానం గొప్పదని, తల్లిదండ్రుల తర్వాత పిల్లల జీవితాలను మార్చేది గురువులేనని, ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవా యజ్ఞమని తెలిపారు. అత్యాధునిక ఉద్యోగాల ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే స్కిల్స్ తప్పనిసరి అని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీను ఏర్పాటు చేసిందని ఆయన స్పష్టం చేశారు. మన విద్యార్థులు ఎక్కడికెళ్లినా తమ ప్రతిభతో, నైపుణ్యాలతో ఉద్యోగాలు సంపాదించగలగాలని ఇదే మా ప్రభుత్వ లక్ష్యమని భూపతిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో విద్యా రంగం నిర్లక్ష్యానికి గురై, విద్యార్థులు చెడు అలవాట్ల బారిన పడ్డారని ఆయన విమర్శించారు. పెండింగ్ బకాయిలను సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యతగా పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. పదవీవిరమణ పొందిన జెస్సు వినోద్ కుమార్‌ను అభినందిస్తూ, తెలంగాణ ఉద్యమ కాలంలో తనతో కలిసి పోరాడిన రోజులను ఎమ్మెల్యే స్మరించుకున్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు జెస్సు వినోద్ దంప తులు, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు అల్లాపూర్ శ్రీనివాస్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి , మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు జి. రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి చిన్నారెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి,పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నాయకులు అంకం నరేష్, ముఖ్య వ్యాఖ్యాత పోలస రాములు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు,బిజెపి తమిళనాడు కర్ణాటక జాతీయ సహ-ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి వారిని,హృదయపూర్వకంగా స్వాగతించారు.ఈ ఆత్మీయ సంభాషణ సందర్భంగా, దేశంలోని అత్యంత గౌరవనీయమైన ఆధ్యాత్మిక ప్రదేశాలలో ఒకటైన పవిత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించమని డాక్టర్ సుధాకర్ రెడ్డి గౌరవప్రదమైన ఆహ్వానం పంపారు.ఆలయం యొక్క గొప్ప చారిత్రక వారసత్వం, సాంస్కృతిక ప్రాముఖ్యత మరియు తెలంగాణ సంప్రదాయాలు మరియు మన దేశ ఆధ్యాత్మిక వారసత్వంతో దాని లోతైన సంబంధాన్ని డాక్టర్ రెడ్డి వివరించారు.

పాలేరు, నవంబర్ 16(నినాదం) :



# స్టేట్ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో రజత పతకం

## జాతీయ స్థాయికి ఎంపికైన మల్లారం విద్యార్థిని




**భీమదేవరపల్లి నవంబర్ 16 (నినాదం) :** భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన గరిగే అభినయశ్రీ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసి గ్రామం, మండలం, జిల్లా పేరును గర్వంగా నిలిపింది. హైదరాబాద్‌లోని వర్ధన స్కూల్‌లో 8 వ తరగతి చదువుతున్న అభినయశ్రీ, అండర్14 విభాగంలో అద్భుత ప్రతిభతో మెరిసింది. సికింద్రాబాద్‌లో నవంబర్ 14 నుండి 16 వరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 69 వ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ స్టేట్ చాంపియన్‌షిప్ 2025-26 లో భాగంగా జరిగిన 200 మీటర్ల పరుగుపోటీలో రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించింది. ఈ రాష్ట్ర స్థాయి విజయంతో అభినయశ్రీ డిసెంబర్ 1 నుండి 4 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరగనున్న ఎస్‌జీఎఫ్ఐ నేషనల్స్‌కు అర్హత సాధించింది. అభినయశ్రీ విజయంపై ఆమె కోచ్, వర్ధన స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో కూడా ఆమె మరింత మెరుగైన ప్రదర్శనతో పతకం సాధించి రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు నవంబర్ 16 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం పెద్ద చెరువు లో, చేప పిల్లలను విడుదల చేసిన మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం నాణ్యతమైన చేప పిల్లలను 100శాతం సబ్సిడీ చేప పిల్లలను పంపిణీ చేస్తుంది అన్నారు, ఈ కార్యక్రమంలో, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మత్స్య కార్మిక సొసైటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం అమలు చేయాలి

**బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ పరంగా కల్పించాలి**
**బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ**
**కల్వకుర్తిలో పెద్దఎత్తున బీసీల న్యాయ సాధన దీక్ష**




**కల్వకుర్తి, నవంబర్ 16 (నినాదం) :** బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ,బీసీ సంక్షేమ విద్యార్థి సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ లు బీసీల న్యాయ సాధన దీక్షను నిర్వహించారు.ఈ సంద ర్భంగా బీసీల న్యాయ సాధన దీక్షకు కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్,బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,కల్వకుర్తి బీసీ సంఘాల జేఏసీ నాయకులు సదానందంగౌడ్, మేకల రాజేందర్,లతో పాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు,వివిధ కళాశాలల విద్యా ర్థులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకు పార్టీ పరంగా కాకుండా రాజ్యాంగ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు ఎవరి భిక్ష కాదని అది బీసీల జన్మహక్కు అన్నారు. రాష్ట్రపతి వద్ద పెండిం గ్ లో ఉన్న 42 శాతం బీసీ బిల్లును తక్షణమే ఆమోదించాలన్నారు. న్యాయబద్ధంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బీసీ సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చుక్కాపురం అనిల్,బీసీ విద్యార్థి సంఘం కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు రాజు,నాయకులు గడ్డమీద వెంకటయ్య,దారమోని గణేష్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో కమ్మ కులస్తులు ముందుండాలి

**కమ్మ కులస్తులు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి**

**కమ్మ వనభోజన కార్యక్రమంలో**

**మంత్రి తుమ్మల, ఎమ్మెల్సీ తాత**





**ఖమ్మం, నవంబర్ 16:(నినాదం):** సమాజ అభివృద్ధిలో కమ్మ కులస్తులు ముందుండి, పేదవారికి సాయం చేయడంలో ముందుండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కార్తీకమాస సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమం సందడిగా జరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కుటుంబాలు తరలివచ్చి పూజలు, వనభోజనాల్లో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన చూపించారు. మామిడితోట మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూజా మండపం, దీపాలతో తీర్చిదిద్దిన దేవాలయ వాతావరణం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులం ఎక్కడ ఉన్నా అక్కడ అభివృద్ధి జరుగుతుందని, కృషి, నిబద్ధత, పట్టుదల వల్లే అన్ని రంగాల్లో కమ్మవారు గుర్తింపు పొందుతున్నారని అన్నారు. వ్యవసాయాన్ని పునాది చేసుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచిన వర్గం కమ్మవారేనని గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, సాగు విస్తరణ, సామాజిక సేవల్లో కమ్మ సంఘాలు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. ఎంఎల్సీ తాతా మధు మాట్లాడుతూ వ్యవసాయం నుంచి ఐటీ వరకు ప్రతి రంగంలో కమ్మవారి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కమ్మవారు ఎదిగి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. కష్టం అనేది కమ్మ కుల లక్షణమని, అదే ఈ వర్గాన్ని ముందుకు నడిపే శక్తి అని పేర్కొన్నారు. యువత చరిత్రను తెలుసుకుని సమాజాభివృద్ధిలో బాధ్యతగా పాల్గొనాలని సూచించారు.కార్యక్రమానికి మాజీ ఎంఎల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వనసమారాధనలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వనపూజలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. కుటుంబసభ్యులు కలిసి పూజలు చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, హారతులు కార్యక్రమానికి మరింత అందాన్ని తెచ్చాయి. పాల్గొన్నవారందరికీ సంఘం తరపున వనభోజనం అందించారు. వనసమారాధన కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్‌రావు, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం

**ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు**




**ఖమ్మం, నవంబర్ 16(నినాదం):** ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం అని, బ్రిటిష్ కాలం నుండి పత్రికా రంగం ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిర్రా రవి, గుద్దేటి రమేష్ బాబు లు మాట్లాడుతూ... అనాదిగా పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకంగా ఉండి వారు అందిస్తున్న వార్తలు పత్రిక రూపంలో ప్రజల మన్నులను పొందుతున్నాయని అన్నారు. 1966లో జస్టిస్ జె.ఆర్ ముధోల్కర్ నేతృత్వంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఏర్పడిందని, అదే ఏడాది నవంబరు 16 నుంచి ఇది పని చేయడం ప్రారంభించిందని, ఏటా ఇదే తేదీన 'జాతీయ పత్రికా దినోత్సవం'గా కొనసాగుతూ వస్తుందని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు బాగోలేక... పాల వాహనం ముందుకు రాక...

**కస్తూరిబా గాంధీ విద్యార్థినిల కష్టాలు**





**గుండాల, నవంబర్ 16 (నినాదం):** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ కళాశాల మరియు పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారి పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదభరితంగా మారినా కూడా కనీసం మండల అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం వారి విధి నిర్వహణలో చూపే బాధ్యతకు నిలువెత్తు అద్దం పడుతుంది. ప్రతీ రోజు కళాశాల, పాఠశాల విద్యార్థులకు అందించే పాలు, పెరుగు నిత్యం ఇల్లందు నుండి ఆటోలో వస్తుంటాయి. ఈ పాల వాహనం కస్తూరిబా వరకూ ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో సుమారు 400 మీటర్ల దూరంలో వాహనాన్ని నిలిపివేయడంతో అక్కడి నుండి విద్యార్థినిలు ప్రతీ రోజు గిన్నెలతో పాల ఉత్పత్తులను మోసుకుని వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది. ఇదే రహదారి గుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్ళాలన్న, ప్రతీ మంగళవారం జరిగే వారాంతపు సంతకు వెళ్ళాలన్న, హెల్త్ సబ్ సెంటర్ కు, పశువుల ఆసుపత్రికి వెళ్లాలన్న పాదచారులకు, బాలింతలకు, వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. అప్పుడప్పుడు ప్రభుత్వ కళాశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల మరియు కళాశాలలకు ఆర్టీసీ కార్గో ద్వారా వచ్చే సారంజామాను ఈ దారి గుండా తరలించాలంటే నరకయాతన తప్పడం లేదు. ఇకనైనా మండల అధికారులు ఈ రహదారిపై దృష్టి సారించి విద్యార్థుల, పాదచారుల, వాహనదారుల, బాలింతల అవస్థలను తీర్చాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వెన్నెల జలపాతం వద్ద ఆర్యవైశ్య వనభోజనాల సందడి



**జ్యోతి ప్రజ్వలన చేసిన మహిళలు**



**మణుగూరు నవంబరు 16 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, రథం గుట్ట వెన్నెల జలపాతం వద్ద వనభోజనాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. వనభోజనాల సందర్భంగా మహిళలు జ్యోతి ప్రజ్జలను చేసి వనభోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వనభోజన కార్యక్రమంలో మణుగూరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వ్యాపారస్తులు వివిధ రకాల ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని వనభోజనాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్తీక మాసం వచ్చిందంటే వనభోజనాలు గుర్తుకొస్తాయి. చిన్న పెద్ద అనే వయసుతో నిమిత్తం లేకుండా అందరూ సరదాగా ఆటపాటలతో భక్తి భావంతో పూజలు చేస్తూ ఉసిరిక చెట్టు నీడన భోజనం చేస్తూ ఉంటారు. వెన్నెల జలపాతం వద్ద ఆనందంగా ఆహ్లాదకరంగా సాగే ఈ వనభోజనాలు మన సాంప్రదాయాలను చాటి చెబుతాయి. వనభోజనాలలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు వారి బంధువులు స్నేహితులతో కలిసి చెట్ల నీడనం భోజనం చేయడాన్ని వనభోజనాలు అంటారు. ప్రతి ఇంట్లో ఒక ఆధ్యాత్మిక వాతావరణ నెలకొని ఉంటుంది. ఏడాది కాలంలో ఎప్పుడూ కుదిరిన కుదరకపోయినా బంధుమిత్రులతో కలిసి ఒక్కరోజు సమయం గడిపేందుకు వనభోజనాలు గొప్ప సందర్భంగా మారుతుంది. పురాణాల కథనం ప్రకారం చెప్పాలంటే కార్తీక పూర్ణంలో వనభోజనాలు ప్రసక్తి ప్రముఖంగా కనిపిస్తుంది. ఈ వనభోజనాలంటేనే ప్రకృతితో బంధం గుర్తు చేసుకునే రోజు. ఐక్యత మరియు స్నేహం ఇది కుటుంబ సభ్యులు స్నేహితుల మధ్య బంధాలను బలపరుస్తుంది. ఆరోగ్యం ప్రకృతి మధ్య భోజనం చేయడం వల్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందనేది పురాణ వేదాలు చెప్తాయి.

కార్తీకమాసం ఇది సాధారణంగా కార్తీక మాసంలో ప్రత్యేకించి ఉసిరి చెట్టు కింద జరుపుకుంటారు. పచ్చటిచెట్ల మధ్య వెన్నెల జలపాతం లో పక్షులు కిలకిలలాడే శబ్దాలతో కోయిల రాగాలను వింటూ ఆటపాటలతో పూజలతో జరుపుకునేదే వనభోజనాలు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు దోస్పాటి వెంకటేశ్వరరావు తదితరు పాల్గొన్నారు. మణుగూరు మండలంలో ఉన్న వెన్నెల జలపాత అటవీ ప్రాంతంలో పచ్చని చెట్ల మధ్య సోయగాలని పరిపూర్ణమైన గాలిని పీలుస్తూ చిన్ననాటి బంధాలను కూడా గుర్తు చేసుకుంటూ మహిళలు ఆటలు పాటలతో సరదాగా గడిపారు.

## కార్తీక వనసమారాధనలతో.. కళకళలాడిన కూసుమంచి

**సత్యనారాయణ స్వామి వ్రతంలో 100 మంది జంటలు**

**ఆట పాటలతో అలరించిన చిన్నారులు**

**సంబరాల్లో మునిగిపోయిన మహిళలు**





**పాలేరు, నవంబర్.16 ( నినాదం):** కూసుమంచి మండల కేంద్రంలోని శివాలయం దగ్గర,శర్మ మామిడి తోటలో కార్తీక మాసం సందర్భంగా కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్యుల వన సమారాధన ఘనంగా, కన్నుల పండువగ నిర్వహించారు. కూసుమంచి మండల కేంద్రం నుంచే కాక కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఆర్యవైశ్య కుటుంబాలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో వైభవోపేతంగా కార్యక్రమం జరిగింది.ఆర్యవైశ్య కుటుంబాలు పిల్లాపాపలతో,కుటుంబ సమేతంగా పాల్గొని సందడి చేశారు.ఉదయం,8.00 గంటలకు గోపూజ, అనంతరం జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో 100 మంది దంపతులు (జంటలు ) పాల్గొన్నారు.తదుపరి వనభోజనాలు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు దగ్గర ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుల పెద్దలు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల వల్ల ఐక్యత నెలకుంటుందని, ఆధ్యాత్మిక, సామాజిక భావనలు పెంపొందుతాయని అన్నారు.ఈ కార్యక్రమానికి కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్,సెక్రటరీ ఓలేటి కోటేశ్వరరావు,కోశాధికారి దేవశెట్టి నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ,అర్వపల్లి నాగేశ్వరరావు,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్,వర్తక సంఘం అధ్యక్షుడు,చోడవరపు కృష్ణారావు,ఆర్యవైశ్య కుల పెద్దలు శిరంగి వెంకటేశ్వర్లు, బోనగిరి రాజేంద్రప్రసాద్, అర్వపల్లి రామకృష్ణ, జనార్ధన్, బూర్లె వేలాద్రి,బోనగిరి నరసింహారావు, కూసుమంచి మండల ఆర్యవైశ్య కుటుంబాలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



**పాలేరు నవంబర్.16.( నినాదం):** నేలకొండపల్లి మండల కేంద్రంలో మురుగన్,కేకే గురుస్వామి ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపం నందు అయ్యప్పస్వామి ఇరుముడి పూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. 41 రోజులు దీక్ష పూర్తిచేసి అయ్యప్పస్వాములు శబరిమలై అయ్యపస్వామి దర్శనానికి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో గుండా బ్రహ్మం, రాధాకృష్ణ, ఉపేందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదలే విజయానికి సోపానాలు







**ఈ జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరం**

**నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం**

**ఎమ్మెల్యే కూనంనేని**

**విజయవంతమైన జాబ్ మేళా..8500 మంది నిరుద్యోగులు హాజరు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్16(నినాదం):** కృషి, పట్టుదల, సమయ పాలనను పాటించి చదువులు సాగిస్తే విజయాలు వాటంతటవే వరిస్తాయని, నేటి యువత పెద్ద ఎత్తున చదువులపై శ్రద్ధ పెట్టి భవిష్యత్తు బంగారుమయంగా తీర్చుదిద్దుకోవాలని, ఇలాంటి జాబ్మేళాలను సద్వినియోగం చేసుకోని ఉద్యోగాలు సాధించి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలని, ఈ జాబ్మేళా నిరుద్యోగుల పాలిట వరమని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. 71 కంపెనీలతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు సుమారు 8500 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వలు కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరిచిన వారికి అప్పటికప్పుడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలు జారీ చేయడంతో పాటు వివిధ కంపెనీలు 2915 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. దీంతో నిరుద్యోగుల కుటుంబాల్లో సంతోషాలు వెల్లు విరిశాయి ముందుగా ఎమ్మెల్యే కూనంనేని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, నంగరేణి సంస్థ సి అండ్ ఎండి బలరామ్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పోట్రు, ఎస్పి రోహిత్ రాజ్తో కలిసి జ్యోతి ప్రజల చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని ఎందరో నిరుద్యోగులుగా ఉన్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం కేంద్రంగా జాబ్మళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని, తెలివితేటలు ఏ ఒక్కరి సొత్తుకాదని, పట్టుదలతో చదివి పైకి ఎదగాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు రంగాల్లో ఉన్న అవకాశాలు చేజిక్కించుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరుత్సాహానికి గురుకావద్దని, భగత్సింగ్, చేగవేరా, అంబేద్కర్, అబ్రహం లింకన్ వంటివారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. నేడు ఎంతో అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానాన్ని క్రమంగా పెంచుకుంటూ, ఆంగ్లభాషపై పట్టుపెంచుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు వస్తుందని, అనుభవం ఎంతో గొప్పదని తెలిపారు. ఓటమి నుంచి నేర్చుకున్న పాఠాలను నెమరు వేసుకుంటూ ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుతూ ముందుకు సాగిన వారు జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినప్పటికీ చలించరన్నారు. పుట్టగానే ఎవ్వరూ గొప్పవారు కారని, పేదరికం నేర్పిన పాఠాలను మదిలో పెట్టుకుని ఎదిగేందుకు ప్రయత్నించిన వారే మేధావులని, ప్రస్తుతం మన మధ్యలో ఉన్న ఐఏఎస్. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐపిఎస్, ఎస్పి రాహుల్ మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన వారే అని, వారు నేడు నమాజంలో ఉన్నతమైన హెూదాల్లో ఉన్నారని, అందుకు వారు చేసిన కృషే కారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి జరుగుతుందని, ఎన్నడూ జరగని అభివృద్ధి ఈ రెండేళ్లలో ఈ నియోజకవర్గంలో జరిగిందన్నారు. శిథిలావస్థకు చేరిన బస్టాండ్ను పూర్తిగా తొలగించి రూ.16 కోట్లతో నూతన భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. కొత్తగూడెం రూపురేఖలు మార్చేందుకు మల్టిఫెక్స్‌తో పాటు షాపింగ్ కాంప్లెక్ నిర్మించనున్నామని, తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. అందే విధంగా పోస్టాఫీస్ సెంటర్ నుండి డబుల్ రోడ్ నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో రద్దీని తగ్గించేందుకు రూ.400 కోట్లతో బైపాస్ రోడు నిర్మించనున్నామని తెలిపారు. ఇప్పటికే ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందని, త్వరలో ఐటి హబ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాల్వంచ కేటిపిఎస్లో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ కేంద్రాలను త్వరలో నెలకొల్పేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని, ఇందుకోసం ఢిల్లీకి చెందిన ఓ సంస్థ ద్వారా సర్వే కూడా చేసినట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు తీవ్ర కృషి జరుగుతోందని, ఇందుకు కలెక్టర్ తోడ్పాటు మరువలేనిది అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో డయాలిస్ రోగుల సౌకర్యార్థం 20 డయాలిస్ యంత్రాలను అందుబాటులోనికి తెచ్చామని, మౌళిక నదుపాయాల కల్పనతో పాటు ప్రజారోగ్యానికి కూడా పెద్దపీట వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటిలు నియోజకవర్గాభివృద్ధికి ఎంతగానే సహకరిస్తున్నారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పేదరికం గొప్ప వరమని, ఆ నేపథ్యం నుండివచ్చి నేను కష్టపడి చదువుకుని జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. చదువొక్కటే మనిషి జీవితాన్ని అందంగా మారుస్తుందని, ఆ చదువుని నమ్ముకున్న వారు ఎవ్వరూ చెడిపోలేదన్నారు. ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతు యువత జీవితాలు వారి నడవడికమీద ఆధారపడి ఉంటాయని, చదువుకునే రోజుల్లో చదువులపైనే శ్రద్ధ పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం డైరెక్టర్ పా గౌతం పోట్రు మాట్లాడుతూ యువత ఉద్యోగాలు సాధించి ఉన్నతస్థానాల్లో నిలవాలని, సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అనంతరం సిఎం అండ్ ఎండి బలరామ్ నాయక్ మాట్లాడుతూ తాము చుదువుకునే రోజుల్ల ఇన్ని సౌకర్యాలు లేవని, పట్టుదలలే పెట్టుబడిగా కష్టపడి చదివామని, ఇళ్లకు దూరంగా ఉంటూ కాలేకడువులతో పుస్తకాలతో కుస్తీవట్టామని అందుకే నేడు మీముందు సగర్వంగా నిలిచామని తెలిపారు.

అనంతరం కారుణ్య నియామకాల్లో భాగంగా 374 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎక్కే సాబీర్ పాషా, సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, సెంట్రల్ సెక్రెటరి వంగా వెంకట్, కార్పొరేట్ సెక్రెటరీ రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ నాయకులు, ప్రెసిడెంట్ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ రంజాక్, పితాంబరం, ఏఐటియూసి నాయకులు వట్టికొండ మల్లిఖార్జున రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, నలిగంటి శ్రీనివాస్, ఉప్పుశెట్టి రాహుల్, ఫయూమ్, భూక్య ధన్లు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ డిమాండ్**

**జెండా ఆవిష్కరించి జిల్లా 8వ ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు చింతలచెర్వు కోటేశ్వరరావు**

**పోరాటాలే పరిష్కార మార్గం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్**

**ఖమ్మం, నవంబర్ 16(నినాదం):** జియంపియస్ ఖమ్మం జిల్లా 8వ మహాసభలు కొత్తగూడెం గ్రామం (14వ డివిజన్)లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహా సభలను సంఘం జిల్లా అధ్యక్షులు చింతలచెర్వు కోటేశ్వరరావు జెండావిష్కరించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో గొర్రెల, మేకల పెంపకం దారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రెండు లక్షలు నగదు బదిలీ చేయాలని, స్థానికంగా హాస్పిటల్ లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, 50 సంవత్సరాల దాటిన వారందరికీ ఐదు వేలు పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన గొర్ల కాపరులకు 25 లక్షలు ప్రమాద బీమా వర్తింపజేయాలని, గొర్రెలకు ప్రభుత్వమే సోసైటీల ఎన్నికలు వెంటనే పూర్తి చేసి జిల్లా బాడీ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములను బీడు భూములకు కెటాయించాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి సోసైటీ సభ్యత్వం కల్పించాలని తదితర డిమాండ్లపై ఉద్యమించనున్నట్లు వక్తలు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా గౌరవాధ్యక్షులుగా చింతలచెర్వు కోటేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులుగా యడ్ల తిరుపతిరావు, తుశాకుల లింగయ్య లతో పాటు 11మందిని కార్యదర్శి వర్గం గా 37మంది సభ్యులను ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభల్లో పాల్గొన్నవారు ఎరబోయిన గోవిందు మామిళ్ళ వెంకటేశ్వర్లు దొంతమైన నాగేశ్వరరావు మారుతి కొండల్ రావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం):** వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమంలో ఆదివారం నిర్వహించిన వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. 2004 సంవత్సరంలో అనాధగా ఆశ్రమంలో చేరిన మాధవి పెరిగి పెద్దదయింది.ఈ క్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు అమ్మాయికి జటప్రోలు గోపులాపురం గ్రామానికి చెందిన సందీప్ రెడ్డితో వివాహం నిర్వహించారు.ఆదివారం అనాధాశ్రమంలో నిర్వహించిన ఈ వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనాధలను చేరదీసి వారి బాగోగులు చూసుకుంటూ భవిష్యత్తు బాగును కోరి వివాహం జరిపిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి, నినాదం:** ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్లో ఏపీ హైకోర్టు న్యాయవాదులు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడారు. 2014లో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉందన్నారు. ఇప్పుడు ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. వచ్చే ఏడాది నాటికి ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుందన్నారు. 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

**రాజ్యాంగం వల్లనే..**

డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్ అత్యున్నతమైన రాజ్యాంగం రూపొందించారని ముఖ్యమంత్రి అన్నారు. చాయ్ వాలా దేశానికి ప్రధానమంత్రి అయ్యారంటే అది రాజ్యాంగం వల్లనేనని పేర్కొన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు కావొస్తుండడం గర్వకారణం అన్నారు. ప్రతిఒక్కరూ రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని ఆకాంక్షించారు.



## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి

### సీజే బీఆర్ గవాయ్



**అమరావతి, నినాదం:** భారత రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని,ఈ కాలంలో అనేక సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్ లోనూ చట్టం చేశారని, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పాల్గొని ' ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు జస్టిస్ గవాయ్ మాట్లాడారు. రాజ్యాంగం గొప్పదనం గురించి మాట్లాడే అవకాశం తనకు రావడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. మహిళలపై అసమానత రూపుమాపేందుకు జ్యోతి రావ్ ఫులే ఎంతో కృషి చేశారని, పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు సమానత్వం ఉండాలనేది సుప్రీంకోర్టు విధానం. న్యాయ రంగంలో మహిళలు రాణిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకిచ్చారని అన్నారు. ఓ ఛాయ్ వాలా మోదీ దేశానికి ప్రధాని కాగలిగారని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో నిపుణులను అందించే సత్తా భారత్‌కు వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## మాస్టారూ ... మీరు గ్రేట్


### గంగాధర్‌కు మంత్రి లోకేష్ అభినందనలు



**అమరావతి, నినాదం:** విద్యార్థులకు వినూత్న రీతిలో విద్యా బుద్ధులు నేర్పుతున్న టీచర్ కొరుపోలు గంగాధర్‌ను మంత్రి లోకేష్ అభినందించారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడానికి, వారితో ఆడుతూ పాడుతూ, పునాది అభ్యసనాల ద్వారా విద్యా వికాసానికి పాటుపడుతున్న అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, బాపడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సింగిల్ టీచర్ కొరుపోలు గంగాధర్ మాస్టారికి అభినందనలు. పురాతన వస్తువులు సేకరించి, జి ఆర్ యాంటీ క్యూస్'పేరుతో బడిలో ప్రదర్శించి, వాటి చరిత్రను, ఉపయోగాన్ని పిల్లలకు వివరించిన తీరు బాగుంది మాస్టారు. వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసనాలను లక్షలాది ఫాలోవర్లు ఉన్న మీ జి ఆర్ యాంటీ క్యూస్ సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ప్రచారం చేస్తున్నారని తెలిసి చాలా సంతోషించాను. మీ కృషి మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుంది మాస్టారు అంటూ రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

## తిరుపతిలో విషాదం..

### రిజర్వాయర్‌లో ఇద్దరు యువకులు మృతి



**తిరుపతి, నినాదం:** తిరుపతిలోని తాతయ్య గుంటలో విషాదం చోటు చేసుకుంది. రేణిగుంట మండలం మల్లెమడుగు రిజర్వాయర్‌లో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి చెందారు. ముగ్గురు యువకులు ప్రాజెక్టులో ఈతకు దిగగా లోతు ఎక్కువగా ఓ యువకుడు శివ గల్లంతయ్యారు. కాపాడే ప్రయత్నంలో అతని స్నేహితుడు నరేష్ సైతం నీటిలో మునిగిపోయారు. మూడో యువకుడు శేఖర్ వెంటనే గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహాయంతో ఇద్దరి మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీలో ప్రమాదకరంగా ఆర్థిక పరిస్థితి

### వైఎస్ జగన్ ఆందోళన



**అమరావతి, నినాదం:** కూటమి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ప్రమాదకర పరిస్థితిలో ఉందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. 2025-26లో అర్ధ సంవత్సర ఆర్థిక పరిస్థితిపై కాగ్ విడుదల చేసిన గణాంకాలు ఉటంకిస్తూ కాగ్ నివేదికను ట్విట్టర్‌లో పోస్టు చేశారు. సంపద సృష్టిస్తామంటూ కూటమి నాయకులు చెప్పిన దానికి భిన్నంగా పరిస్థితి ఉందని విమర్శించారు. సొంత ఆదాయాలు ఏమాత్రం పెరగకపోగా, మూల ధన పెట్టుబడులు గణనీయంగా తగ్గిపోతుందని ఆరోపించారు. 2025-26లో ఆర్థిక సంవత్సర వృద్ధి 17.1శాతం లక్ష్యంగా పెట్టుకోగా నేడు కేవలం 7.03 శాతం మాత్రమే పెరిగిందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ పనితీరును గమనిస్తే వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతుందని ఎలా ప్రచారం చేస్తారని మండిపడ్డారు. గడిచిన రెండేళ్లలో కేవలం 2.75 శాతం మాత్రమే పెరిగిందని వివరించారు. 2019-24 సంవత్సరంలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో 9.87శాతం రాష్ట్ర రెవెన్యూ పెరిగిందని అన్నారు. రూ. 58,031 కోట్లు ఉన్న బడ్జెట్ రూ. 91,922 కోట్లకు పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల విషయంలో మాత్రం దూసుకుపోతుందని ఆరోపించారు.

**మీ సిగ్గు లేని ప్రచారాలు ఆపండి**

ఏపీ ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా ఆర్థిక పరిస్థితి ఉందని జగన్ తెలిపారు. కాగ్ నివేదికలను ఉటంకిస్తూ వైఎస్ జగన్? వివరాలను ఎక్స్‌లో పోస్టు చేశారు. తక్కువ ఆదాయ వృద్ధి, తక్కువ మూలధన పెట్టుబడి, పెరిగి పోతున్న రుణభారం అంటూ జగన్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా..'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరకరంగా మారింది. కాగ్ విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా పరిస్థితి ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వ పనితీరును గమనిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనపడతాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్ను ఆదాయాల వార్షిక వృద్ధి కేవలం 7.03% మాత్రమే ఉంది. 2025-26లోనైనా రాష్ట్రం ఆర్థికంగా కోలుకుంటుందని చాలామంది ఆశించారు. కానీ, కాగ్ విడుదల చేసిన గణాంకాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. సొంత ఆదాయాలు ఏమాత్రం పెరగకపోగా, మూలధన పెట్టుబడులు కూడా గణనీయంగా తగ్గిపోతుంది. అయినప్పటికీ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందంటూ ఎలా ప్రచారం చేస్తారు?. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీ వృద్ధిని 12.02%గా ప్రభుత్వం ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆ వృద్ధిని 17.1%గా లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఫలితాలు దారుణంగా ఉన్నట్లు కాగ్ నివేదికలే తేల్చి చెప్తున్నాయి. సంపద సృష్టి లేకపోవటంతో రాష్ట్రం తిరోగమనంలో ఉంది. కానీ, అభివృద్ధిలో వేగంగా పరుగులెత్తుతోందంటూ ఎలా మాట్లాడతున్నారు?' అని ప్రశ్నించారు.

## వాడి కంటే లేదు.. మీకైనా బుద్ధి ఉండాలిగా..


- నిందితుడికి సహకరించిన అమ్మ, అమ్మమ్మ..



**గుంటూరు, నినాదం:** గుంటూరు రూరల్ మండలంలో నివసించే బాలిక పదో తరగతి చదువుతోంది. గత మే నెలలో బంధువుల ఇంటిలో శుభ కార్యం ఉండటంతో తల్లిదండ్రులు ఆమెను ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పంపించారు. అక్కడ నెల్లూరుకు చెందిన బన్నీ అనే యువకుడు పరిచయం అయ్యాడు. ఆ విద్యార్థిని ఫోన్ నంబర్ తీసుకున్నాడు. ఆ తర్వాత నుండి తరుచూ ఫోన్ చేసి ప్రేమిస్తున్నట్లు చెప్పాడు. కొంతకాలం పోయిన తర్వాత ఆ విద్యార్థిని చదువుకుంటున్న పాఠశాల వద్దకు స్నేహితుడితో కలిసి వచ్చాడు. ఆ బాలికకు మాయ మాటలు చెప్పి అక్టోబర్ పదో తేదిన తనతో పాటు తీసుకెళ్లాడు. ఐదు రోజుల పాటు తన వద్ద ఉంచుకున్నాడు. అక్టోబర్ 15వ తేదిన ఆ బాలిక మెడలో పసుపు కొమ్ముతో తయారు చేసిన తాళి కట్టాడు. దీంతో భయభ్రాంతులకు గురైన బాలిక ఇంటికి వెళ్లిపోతానని చెప్పింది. అయితే బన్నీ అమ్మ, అమ్మమ్మ ఆ బాలికకు నచ్చ జెప్పి పెళ్లైన వెంటనే పుట్టింటికి వెళ్లకూడదని చెప్పారు. ఆ రోజు తమ ఇంటిలోకే బాలికను ఉంచారు. రాత్రి సమయంలో బన్నీ.. ఆ బాలికపై అత్యాచారం చేశాడు. మరుసటి రోజు బాలిక గొడవ చేస్తుండటంతో ఆమెను తీసుకొని గుంటూరు రూరల్ మండలంలోని బాలిక స్వగ్రామానికి వచ్చాడు. అయితే అప్పటికే మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు బాలిక కోసం గాలించడం మొదలు పెట్టారు. ఇంటికి తిరిగి వచ్చిన బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులు పోలీసులకు చెప్పారు. దీంతో పోలీసులు అక్కడికి వచ్చి వివరాలు సేకరించారు. బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి బన్నీని అరెస్ట్ చేశారు. అయితే అత్యాచారంపై దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడికి అమ్మ, అమ్మమ్మ, స్నేహితుడు సహకరించినట్లు గుర్తించారు. బన్నీ అమ్మ, అమ్మమ్మను కూడా అరెస్ట్ చేసిన పోలీసులు.. వారికి సహకరించిన మరో స్నేహితుడి కోసం గాలిస్తున్నారు. ప్రేమ పేరుతో మైనర్ బాలికలను మోసం చేసి పెళ్లి చేసుకుంటే పోక్సో కేసులు పెడతామని గుంటూరు సౌత్ జోన్ డిఎస్పీ భానోదయ చెప్పారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..

### కంపార్టుమెంట్లు ఫుల్



**తిరుమల, నినాదం:**కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వారాంతపు సెలవుదినాలు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,852 మంది భక్తులు దర్శించుకోగా 31,277 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3 16 కోట్లు వచ్చిందన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న భారత క్రికెటర్ శ్రీచరణి



**తిరుమల, నినాదం:** ఇటీవల జరిగిన మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత్ జట్టు ఘన విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన కడప జిల్లాకు చెందిన భారత మహిళా క్రికెటర్ శ్రీచరణి తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ ఆమెను శాలువతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీవారి ఆశీస్సులతో భవిష్యత్తులో క్రికెట్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి పాల్గొని శ్రీచరణికి అభినందనలు తెలిపారు.

## తన కార్యాలయం ముందే నిరాహార దీక్ష చేపట్టిన ఈఈ..



**ఒంగోలు, నినాదం:** ఒంగోలు ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ముందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు నిరసనకు దిగడం చర్చనీయాంశంగా మారింది. విధుల్లో చేరి కొంతకాలమే అయినా, తన భద్రతపైనే అనుమానాలు కలిగించే పరిస్థితులు నెలకొన్నాయని, ఉన్నతాధికారులకు పలుమార్లు తెలిపినా స్పందన రాకపోవడంతో గాంధేయమార్గంలో నిరసనకు దిగినట్టు తెలిపారు. గ్రామీణ నీటి పారుదల శాఖలో ఆయనో ఉన్నతాధికారి. ఒంగోలు ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నాగేశ్వరరావు పనిచేస్తున్నారు. ఆయన విధుల్లో చేరి రెండు నెలలైంది. అయితే రామాజంనేయులు అనే కాంట్రాక్టర్ తనకు గతంలో రావాల్సిన బిల్లులు మంజూరు చేయాలని బెదిరింపులకు దిగుతున్నాడట. ఫోన్ చేసి చంపేస్తానని, తన బిల్లులు మంజూరు చేయకుంటే ఫీల్డ్‌లో ఎలా తిరుగుతావో చూస్తానని హెచ్చరించాడట. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, పరిస్థితి ఇలాగే ఉంటే తనను కాంట్రాక్టర్ చంపేస్తాడన్న భయం వెంటాడుతోందని ఆ ఉన్నతాధికారి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. తనకు కాంట్రాక్టర్ నుంచి ప్రాణహాని ఉన్నందున అతడిపై చర్యలు తీసుకోవాలంటూ ఒంగోలులోని తన కార్యాలయం ముందే నిరసన దీక్ష చేపట్టారు.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ వ్యవహారం కాస్తా రచ్చకెక్కడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఉద్యోగుల్లో ఈ వ్యవహారం తీవ్ర చర్చకు దారి తీసింది. ఒంగోలులోని ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ముందు ఈఈ నాగేశ్వరరావు నిరసన దీక్ష చేపట్టారు. ఓ కాంట్రాక్టర్ నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆరోపిస్తూ, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ నాగేశ్వరరావు ఎస్ఈ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గానికి చెందిన ఓ కాంట్రాక్టర్ తనను ఫోన్లో చంపుతానని బెదిరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కాంట్రాక్టర్ రామాంజనేయులు అనే వ్యక్తి తనకు ఫోన్ చేసి తనకు చెందిన పాత బిల్లులు మంజూరు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో తన ప్రాణ రక్షణ కోరుతూ నిరసన దీక్ష చేపట్టినట్టు ఈఈ నాగేశ్వరరావు తెలిపారు. తాను ఎక్కువగా ఫీల్డ్‌లో డ్యూటీ చేయాల్సి వస్తుందని, అలాంటిది తన బిల్లులు మంజూరు చేయకపోతే ఎలా తిరుగుతావో చూస్తానంటూ కాంట్రాక్టర్ బెదిరిస్తున్నా ఎవరూ స్పందించకపోవడంతో గాంధేయమార్గంలో నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. తనకు కాంట్రాక్టర్ రామాంజనేయులు నుంచి ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై విచారణ చేపట్టేందుకు వచ్చిన ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ స్పందిస్తూ తమ శాఖ ఉద్యోగి, కాంట్రాక్టర్ మధ్య గల వివాదంపై ప్రస్తుతం విచారణ సాగుతుందని, త్వరలో పరిష్కరిస్తామని చేస్తామని చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ తెలిపారు. ఈ వ్యవహారం ఆర్‌డబ్ల్యుఎస్ ఉద్యోగుల్లో చర్చకు దారి తీసింది.

## ఉపాధి కోసం దేశం దాటి వెళ్లింది..

- గల్ఫ్ కంట్రీకి వలస వెళ్ళిన ఆ యువతి మృతి



**అమరావతి, నినాదం:** ఉపాధి కోసం గల్ఫ్ కంట్రీకి వలస వెళ్ళిన ఆ యువతి ఉసురుపోయింది. సిక్కోలు జిల్లాకి చెందిన యువతి బెహ్రాన్‌లో అనుమానాస్పదంగా మృతి చెందింది. మృతికి రెండురోజుల ముందే తనను తీవ్ర ఇబ్బందులు పెడుతూ వేధిస్తున్నారని.. స్వస్థలానికి వచ్చేస్తానని కుటుంబ సభ్యులకు ఫోన్ లో చెప్పింది. ఆ తర్వాత ఆత్మహత్య చేసుకుందని కబురు రావడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం వెదుళ్ళవలస గ్రామానికి చెందిన సవలాపురపు నాగమణి నాలుగేళ్ల క్రితం జీవనోపాధి కోసమని బెహ్రాన్ వెళ్ళింది. ఏజెంట్ ద్వారా బెహ్రాన్ చేరుకున్న ఆమె అక్కడ ఒక వస్త్రదుకాణంలో పనిచేస్తూ కుటుంబ సభ్యులకు డబ్బులు పంపించేది. ఏడాది కిందట ఇంటికి వచ్చిన ఆమె కొద్దిరోజులు ఇక్కడ ఉండి మళ్ళీ ఐదు నెలల కిందట బెహ్రాన్ కి ఉపాధి కోసం వలస వెళ్ళింది. గతంలో వెళ్లినప్పుడు అంతా బాగానే ఉన్నా.. రెండవసారి మళ్ళీ బెహ్రాన్ వెళ్ళినప్పుడు మాత్రం ఆమె ఇరకాటంలో పడింది. వంటమనిషిగా ఉపాధి అని చెప్పి ఇంటి పని, వంట పని చేయించటంతో పాటు, గొర్రెలు, ఒంటెలకు మేత పెట్టటం వంటి పనులు చేయిస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతుండేవారంటూ నాగమణి తల్లి సరోజినీకి చెప్పింది. పది మంది చేయాల్సిన పని ఒక్క వ్యక్తితో చేయిస్తూ వేధిస్తూ ఉండేవారని పలుమార్లు చెప్పిందని.. ఆ ఇంటి వృద్ధుడు దారుణంగా వేధించేవాడని నాగమణి కన్నీరు పెట్టుకుందని సరోజని చెప్పింది. తనతో ఫోన్ లో మాట్లాడేటప్పుడు ఇవన్నీ విషయాలు చెప్పడంతోపాటు.. త్వరలోనే ఇంటికి వస్తానని చెప్పిందని నాగమణి తల్లి కన్నీరుమున్నీరయ్యింది. ఈ క్రమంలోనే వారం రోజుల క్రితం ఫోన్ చేసిన నాగమణి అక్కడ తనకు చాలా ఇబ్బందులు పెడుతున్నారని, వేధిస్తున్నారని చెప్పినట్లు తల్లి సరోజిని తెలిపారు. తనను స్వస్థలానికి తీసుకువెళ్లాలని అక్కడ పరిస్థితి వివరించి మంత్రి నారా లోకేష్, డిప్యూటీ.. పవన్ కళ్యాణ్ లకు ఫోన్ చేసి వేడుకోవాలనుకుంటున్నాని చెప్పిందని సరోజని తెలిపారు. అయితే తాము కూడా వచ్చేయమని చెప్పామని, అయితే ఇంతలోనే ఏం జరిగిందో కానీ, శ్రీకాకుళం జిల్లాలో ఉంటున్న నాగమణి కుటుంబ సభ్యులకు.. నాగమణి గత ఆదివారం ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం అందింది.. ఆమెను బెహ్రాన్ పంపిన ఏజెంట్‌కు అక్కడి నుంచి సమాచారం రావడంతో అతను నాగమణి కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసాడు. తిరిగి వచ్చేస్తానని చెప్పిన కుమార్తె ఆత్మహత్యకు పాల్పడి ఉండదని, అక్కడ ఎవరో ఆమెను హత్య చేసారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఆమె తల్లి సరోజని. తమ కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లు ఫొటోలు, వీడియోలు చూపించాలని ప్రాధేయపడినప్పటికీ.. ఏజెంట్ అందుకు అంగీకరించలేదని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో దిక్కుతోచని నాగమణి కుటుంబ సభ్యులు గత ఐదు రోజులుగా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాగమణి మృతదేహాన్ని స్వస్థలానికి చేర్చడంలో చొరవ చూపాలని మృతురాలి తల్లి సరోజని కోరుతున్నారు. అసలే తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం అని ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకొని తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

### తాటిపర్తి చంద్రశేఖర్



**తాడేపల్లి, నినాదం:** ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి నేతలు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక మాఫియాన్ని నడుపుతున్నారా?. రాష్ట్రంలో రాజకీయ రక్తపాతాన్ని పారిస్తున్నారు. రెడ్‌బుక్ పేరుతో తీవ్రమైన దారుణాలకు పాల్పడుతున్నారు. ఏపీలో కేవలం కక్ష సాధింపు రాజకీయాలు నడుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. "హనీట్రాప్ చేసిన ఒక జూనియర్ ఆర్టిస్ట్ ఫిర్యాదుతో పీఎస్ఆర్ ఆంజనేయుల్ని జైల్లో పెట్టారు. అక్రమాలు బయట పెట్టిన ఐపీఎస్ అధికారి సంజయ్ ఇప్పటికీ జైల్లోనే ఉన్నారు. రెడ్‌బుక్ వైఎస్సార్‌సీపీ నేతలపైనే కాదు.. అధికారులపై కూడా ప్రయోగించి వేధిస్తున్నారు" అని చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. "కూటమి నేతలు.. భారీగా భూ దోపిడీ, ఇసుక, మైనింగ్ స్కాంలు చేస్తున్నారు. అదేమని ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. ఏపీలో ఉంది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు.. ట్రబుల్ ఇంజిన్ సర్కార్. కూటమి పాలనలో రాష్ట్రంలో అన్ని అక్రమ వ్యాపారాలు జరుగుతున్నాయి. కూటమి నేతలు ప్రైవేటీకరణ పేరుతో దోపిడీ చేస్తున్నారు. కూటమి నేతల దోపిడీని వైఎస్సార్‌సీపీ బయటపెడుతోంది. కూటమి నేతలు టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీష్‌ను మానసికంగా వేధించారు. సతీష్ మరణానికి కూటమి ప్రభుత్వమే కారణం. సతీష్ మృతిపై ఎల్లో మీడియా కట్టుకథలు చెబుతోంది. ..ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే, పోస్టుమార్టం జరగక ముందే హత్య అని టీడీపీ నేతలు ఎలా చెప్పారు?. గొడ్డలి వేటు గాయాలతోనే సతీష్ రైలు ఎక్కాడా?. రక్తపు మరకలు ఎవరూ చూడలేదా?. హత్య జరుగుతుంటే జనం ఎవరూ చూడలేదా?. కట్టుకథలను టీడీపీ నేతలు ఎందుకు ప్రచారం చేస్తున్నారు?. సతీష్ వీపు మీద గొడ్డలి వేటు ఉన్నట్టు ఎల్లో మీడియా ఎలా ప్రచారం చేసింది?" అంటూ చంద్రశేఖర్ దుయ్యబట్టారు.

## భద్రతాపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం

- ఎస్పీ సతీశ్ కుమార్



**శ్రీ సత్యసాయి జిల్లా, నినాదం:** పుట్టపర్తిలో శ్రీ సత్యసాయిబాబా శత జయంతోత్సవాలను పురస్కరించుకొని వీవీఐపీలు, విదేశాలకు చెందిన అతిథులు, వివిధ రాష్ట్రాలకు చెందిన వారు వస్తున్నారు. కాబట్టి భద్రతాపరంగా అన్ని జాగ్రత్తలను తీసుకుంటున్నాం అని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్ తెలిపారు. టెంపుల్ ప్రవేశం, బయటకు వెళ్లేదారులను ఇప్పటికే గుర్తించామన్నారు. అక్కడ రెండు విభాగాలుగా భద్రత ఏర్పాట్లను చేశామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా నుంచే కాకుండా బయట నుంచి అదనగా 2500ల బలగాలు, స్పెషల్ పార్టీస్, గ్రే హౌండ్స్ సిబ్బందిని పిలిపిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ముఖ్యమంత్రి కూడా ఇక్కడకు రానున్నారని తెలిపారు. రోడ్ ఓపెన్ పార్టీస్, ఏరియా డామినేషన్ లకు ప్రణాళికను రూపొందిస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని స్పష్టం చేశారు. కర్నాటక నాగేపల్లి జంక్షన్, బ్రాహ్మణపల్లి ఏరియా దారుల్లో మామిలకుంట క్రాస్ దగ్గర 24 గంటలు వాహన తనిఖీలు చేపడుతున్నాం అన్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసిన తరువాతే లోపలికి పంపిస్తున్నామని తెలియజేశారు. 330 సీసీటీవీ కెమెరాలతో నిఘా పెట్టామన్నారు. 10 డ్రోన్స్ వరకు వినియోగంలోకి తీసుకువచ్చామన్నారు. ప్రతి ఇంటికి వెరిఫికేషన్ కోసం వెళ్తున్నామన్నారు. అలా ఒక రౌండ్ పూర్తి చేశామన్నారు. ప్రత్యామ్నాయ రోజుల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. అనంతపూర్-బెంగళూరు, కదిరి-చెన్నై, కడప-పులివెందుల నుంచి వచ్చే బస్సులకు సపరేట్ డ్రాపింగ్ పాయింట్స్ ఇచ్చామన్నారు. బ్రాహ్మణపల్లి రోడ్డులోని శిల్పారామం ఎదురుగా సుమారు 35 ఎకరాల స్థలం ఉందన్నారు. అక్కడ ఒక ఐదు పార్కింగ్ స్థలాలను గుర్తించామని తెలిపారు. వైజంక్షన్ నుంచి కమ్మవారిపల్లి జంక్షన్ వైపు కూడా వేలాది వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలాన్ని గుర్తించామని తెలియజేశారు. డ్రాపింగ్ పాయింట్ టెంపుల్ నుంచి కిలోమీటర్ లోపలే ఉంటుందన్నారు. డ్రాప్ చేసిన తరువాత పార్కింగ్ కు వెళ్లేందుకు కావాల్సిన సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. హెలికాప్టర్లు ఎక్కువ వస్తే వాటిని కడప ఎయిర్ పోర్టుకు గానీ, బెంగళూరు ఎయిర్ పోర్టుకు గానీ డైవర్ట్ చేసి.. అక్కడి నుంచి ఉత్సవాలకు తీసుకొచ్చే ఏర్పాట్లను చేస్తున్నామన్నారు.



# బీజేపీ 'వ్యూహ' రహస్యం!

## ఐదేళ్లు సీఎంగా ఉంటారా? రెండేళ్ల ఒప్పందం తెరపైకి!

ఎడిటోరియల్

బీహార్ రాజకీయాలు అత్యంత ఉత్కంఠగా, గందరగోళంగా మారాయి. జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టడానికి సిద్ధమవుతున్నప్పటికీ, ఆయన అధికారం ఐదేళ్లు నిలిచేనా లేదా అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఎన్డీయే కూటమిలో బీజేపీకి జేడీయూ కంటే ఎక్కువ స్థానాలు ఉన్నప్పటికీ, బీజేపీ నితీశ్ నాయకత్వాన్నే అంగీకరించడం వెనుక ఉన్న 'వ్యూహ రహస్యం' ఏమిటనే చర్చ రాజకీయ వర్గాలను ఊపేస్తోంది. ఈ అనూహ్య నిర్ణయం వెనుక ఉన్న కారణాలు, నితీశ్ పాలనా కాలంపై ఉన్న అనిశ్చితి బీహార్ రాజకీయాన్ని తీవ్ర సస్పెన్స్‌లోకి నెట్టాయి.

### సీట్లు తక్కువైనా పీఠం ఎందుకంటే?

ఎన్డీయే కూటమిలో ఎక్కువ సీట్లు గెలిచినప్పటికీ బీజేపీ అధిష్ఠానం నితీశ్‌కు మద్దతు ఇవ్వడానికి ప్రధానంగా రెండు బలమైన రాజకీయ కారణాలు దోహదపడ్డాయి.

మొదటిది, ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో బీహార్ రాష్ట్రంలో బీజేపీ కూటమికి మహిళలు, దళితులు, అత్యంత వెనుకబడిన వర్గాల (ఈబీసీ) ఓట్లు భారీగా పడటంలో నితీశ్ కుమార్ పాత్ర కీలకమైనది. నితీశ్‌కు ఉన్న 'సుశాసన్ బాబు' ఇమేజ్, ఆయన అనుభవం ఈ కీలక ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి దోహదపడ్డాయి. ఈ ఓటు బ్యాంకును దూరం చేసుకోకుండా ఉండేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా నితీశ్‌కు మద్దతు ఇచ్చింది.

రెండో కీలక అంశం... కేంద్ర రాజకీయాల్లో జేడీయూ ఎంపీల బలం. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో బీజేపీ, టీడీపీ తర్వాత 12 మంది ఎంపీలతో జేడీయూ మూడో అతిపెద్ద భాగస్వామ్య పక్షంగా ఉంది. ఈ బలం కేంద్రంలో కీలకంగా ఉన్నందున, రాష్ట్రంలో నితీశ్‌ను కాదని సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రతిపాదిస్తే, అది కేంద్రంలో జేడీయూ మద్దతుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ రాజకీయ సమీకరణాల దృష్ట్యా, బీజేపీ ప్రస్తుత రాజకీయ వాతావరణంలో ఈ సాహసం చేయదలుచుకోలేదు. ఎల్జేపీ ఎంపీ శాంభవి చౌదరి, 'హమ్' నేత జితన్ రామ్ మాంఝీ వంటి మిత్రపక్ష నేతలు కూడా నితీశ్‌కే మద్దతు తెలుపుతుండటం, నితీశ్ పదవి చేపట్టడాన్ని అనివార్యం చేసింది.

నితీశ్ నాయకత్వంలోనే ఉమ్మడి ప్రయాణం కొనసాగుతుందని బీజేపీ పైకి ప్రకటిస్తున్నప్పటికీ, ఈ తాత్కాలిక మద్దతు వెనుక రాష్ట్ర నాయకత్వాన్ని బలహీనపరిచే అంతర్గత వ్యూహం ఉందనే చర్చ కూడా బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా, నితీశ్ కుమార్ ఆరోగ్యం క్షీణించిందనే ప్రచారాన్ని ఉపయోగించుకుని, వ్యూహాత్మకంగా కొంతకాలం తర్వాత పీఠాన్ని తమకు దక్కించుకునే ఆలోచన బీజేపీలో ఉందనే ఊహాగానాలు రాజకీయ పరిశీలకుల నుంచి వస్తున్నాయి. అంతేకాకుండా, నితీశ్‌కు 'పల్టూ రామ్' అనే విమర్శలు ఉన్నప్పటికీ, ఆయనకున్న సుదీర్ఘ రాజకీయ జీవితం, పాలనా అనుభవం దృష్ట్యా, ఆయనను కాదని ముందుకు వెళితే వచ్చే రాజకీయ నష్టాన్ని భరించడానికి బీజేపీ ఇష్టపడటం లేదనేది కూడా వాస్తవం. ఈ కారణాల వల్ల, పైకి మద్దతు ప్రకటించినా, లోపల మాత్రం బీజేపీ తన ముఖ్యమంత్రి అభ్యర్థిని సిద్ధం చేసుకుంటోందనే అభిప్రాయం బలంగా ఉంది.

### ఐదేళ్ల పాలనపై కొనసాగుతున్న సస్పెన్స్

అయితే, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ఐదేళ్లు పూర్తికాలం కొనసాగుతారా? అనే అంశమే బీహార్ రాజకీయ వర్గాలను తీవ్ర అయోమయానికి గురిచేస్తోంది. గతంలో జరిగిందనే "ఆచారం" ఆధారంగా ఈ చర్చ మొదలైంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకున్న బీజేపీ.. కూటమి ధర్మాన్ని పాటించినప్పటికీ, పార్టీలో తమ అభ్యర్థికి పీఠం కట్టబెట్టాలనే అంతర్గత డిమాండ్ బలంగా ఉంది.

దీనికి తోడు, గతంలో కొన్ని సందర్భాల్లో నితీశ్‌కు, బీజేపీకి మధ్య "ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి కావాలనే" ఒప్పందాలు, లేదా కొన్ని సంవత్సరాల పరిమిత పాలన ఒప్పందాలు తెరపైకి వచ్చినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు సంవత్సరాల ఒప్పందం ప్రకారం కొన్నాళ్ల తర్వాత బీజేపీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలనే నిబంధన ఇప్పుడు ఏమైనా అమలులో ఉందా అనే విషయంలో స్పష్టత లేదు.

నితీశ్ కుమార్ ఆరోగ్యం కూడా అంచనాలకు ఒక కారణంగా మారింది. నితీశ్ ఆరోగ్యాన్ని ఒక కారణంగా చూపి, ఒకటి లేదా రెండేళ్ల తర్వాత బీజేపీ తమ అభ్యర్థిని సీఎం పీఠంపై కూర్చోబెట్టాలని భావించవచ్చని రాజకీయ విశ్లేషకులు బలంగా అంచనా వేస్తున్నారు. బీజేపీ అధిష్ఠానం వ్యూహాత్మకంగా మద్దతు ఇచ్చినా, నితీశ్ పూర్తికాలం కొనసాగడానికి అంతర్గత అంగీకారం ఉందా లేదా అనేది ఇప్పుడు రాజకీయంగా మిలిగిన అతిపెద్ద ప్రశ్న.

నితీశ్ ఇప్పటివరకు 9 సార్లు సీఎంగా ప్రమాణం చేసి రికార్డు సృష్టించారు. ప్రతిసారీ శాసనమండలి సభ్యుడిగానే (ఎమ్మెల్సీ) ఆ పదవిని చేపట్టడం ఆయన రాజకీయ చతురతకు నిదర్శనం. ఏదేమైనా, నితీశ్ పదవి పగ్గాలు స్వీకరిస్తారా? లేదా? అనే విషయంలో గందరగోళం లేకపోయినా, ఆ పగ్గాలు ఎన్ని రోజులు నిలిచి ఉంటాయి? అనే విషయంలో మాత్రం బీహార్ రాజకీయం గందరగోళంగా ఉంది.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# చీకటి నా సోపతి

అమ్మ గర్భం నుండే నాకు చీకటి
సోపతైంది

నా గుండె చుట్టూ ముసిరిన బాధలను
ఎండిపోయి మలకపడ్డ నా పేగు
గోడును
ఆ చీకటి తోనే మనసార
శెప్పుకుంటాను
నా మనసు వికలమై గాజు ముక్క లా
పల్గినపుడు నా కనురెప్పల నుండి జారే
కన్నీళ్లను తన దగ్గరనే
తూడ్చుకుంటాను

పగలంతా కంటి కెమెరాతో తీసిన
అందమ్మైన దృశ్యాలను కాగితంపై
కమ్మని కవనాలుగా గేసేది కూడా ఈ
చిక్కటి నిశిధిలోనే
చెరువులో చేప పిల్లల్లా ఎగిరిపడే నా
ఆలోచనలకు రంగును అద్దేది కూడా
ఈ నల్లని చీకటిలోనే

నేను ఏకాంతంలోకి ఎల్లి నా మది
మైదానంలో మయూరంలా
పురివిప్పుకునేది
కూడా ఈ చీకటిలోనే
నేను నా అంతరంగ పొరల్లోకి వెళ్ళి
నాకు
నేనుగా కడుపు నిండా మాట్లాడేది
తనతోనే పగలంతా చెమటను
చిందించిన సూర్యున్ని
పడమటి కొండల్లో పక్కేసి సక్కంగ
జొకొట్టేది కూడా ఈ చీకటే కదా !

కలుపు మొక్కలు కలుసుకొని విషపు
ఊడలను విపణి లో దించేది కూడా
ఈ చీకటిలోనే కదా !
ఎత్తులను చిత్తు చేసే నిచ్చెనలను
వేసేది
కూడా ఈ చీకటిలోనే కదా !
చీకటే లేకుంటే.వెలుగుకు
విలువెక్కడిది
అలసిన చెమట చుక్కలకు బతుకెక్కడిది

అందుకే చీకటి నాకు ఆప్తురాలు
చీకటి నాకు చిరకాలపు దోస్తురాలు
అది నాకు అందమ్మైన ప్రియురాలు

- తాటిపాముల రమేశ్ (తార)
7981566031



# విద్యార్థి దశలోనే బంగారు భవితకు పునాది

## నవంబర్ 17... అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం

**విద్యార్థుల పోరాటానికి , వారి బలిదానానికి గుర్తుగా నవంబర్ 17వ తేదీని అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంగా జరుపు కుంటారు. 1939 లో సామ్రాజ్య విస్తరణ కాంక్షతో నాజీలను పొరుగు దేశాలతో యుద్ధానికి తరలించాడు ... హిట్లర్. ఈ క్రమంలో జకోస్లోవేకియా దేశంలో ప్రాగ్ నగరములోని విశ్వవిద్యాలం లోనికి నాజీ సేనల ప్రవేశాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. తమ ప్రవేశాన్ని నిలవరించిన విశ్వ విద్యాలయ విద్యార్థులపై పాశవికంగా కాల్పులు జరిపి పదిమంది విద్యార్థి నాయకులను సంహరించి మరో 1200 మందిని నాజీలు సృష్టించిన కాంసంట్రేషన్ క్యాంప్ అనే నరకం లోనికి తరలించారు. ఆ సంఘటన జరిగింది 1939 నవంబర్ 17 న. ఆ తర్వాత రెండేళ్ళకు లండన్ లో సమావేశమైన అంతర్జాతీయ విద్యార్థుల సమైక్య మండలి నాటి వీరోచిత విద్యార్థి పోరాటానికి, వారి బలిదానానికి గుర్తుగా నవంబర్ 17 ను " అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం" గా ప్రకటించింది. అయితే పోరాటాలు మాత్రమే విద్యార్థి జీవితంలో ముఖ్యమైనవి కావు. ప్రతి విద్యార్థికి లక్ష్య నిర్దేశం అత్యవసరం, అనివార్యం. భారత దేశంలో 2004లో ముంబైలో ప్రపంచ సామాజిక సదస్సు నవంబర్ 17న జరిగింది. అంతర్జాతీయ విద్యార్థి సంఘాలు, జాతీయ సంఘాలు, ఇటాలియన్ సంఘాలు హాజరయ్యాయి.**



విద్యార్థుల అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన అంశాలపై చర్చించాయి.

విద్య "కొరకై" అర్థించువాడు 'విద్యార్థి. కాని నేడు విద్యార్థి అనే పదానికి పరిమితి కుదించి స్కూలు, కాలేజీ , విశ్వ విద్యాలయములలో చదివే వారినే విద్యార్థులుగా భావిస్తున్నారు . కాలంతో పాటే అన్నీ మారాయి... అంతే వేగంగా చదువుకునే విద్యార్థుల్లో కూడా మార్పులు చోటు చేసుకున్నాయి... ఒకప్పుడు ఐదేళ్లు నిండితే కాని అక్షరాభ్యాసం చేసి పాఠశాలల్లో చేర్చే వారు కాదు... అది మారి రెండేళ్ల ప్రాయానికే పూర్వ ప్రాథమిక పాఠశాలలు... నర్సరీ విద్యలు, కాన్సెప్ట్ పాఠశాలలు అంటూ ఏమీ తెలియని, అడుగులు సరిగా వేయలేని వయస్సులో బడిబాట పట్టి పసి వయసులోనే విద్యార్థిగా మారుతున్నాడు. పలక బలపం పట్టి అఆఇఈలు దిద్దే చేతులు పెన్ను పేపరు పట్టి ఎబిసిడిలు రాస్తున్నాయి. ఒకప్పుడు ఐదవ తరగతి దాటితే ఆరులో ఇంగ్లీష్ విద్య అందుబాటు లోకి వచ్చేది. అమ్మా... ఆవు అంటూ పలికే నాలుకలు ఎ ఫర్ ఆపిల్.. బి ఫర్ బాల్ అనే శబ్దాలను ఉచ్చరిస్తున్నాయి... పలకా బలపం మాయమై పెన్ను పేపరుతోనే చదువులు మొదలవుతున్నాయి. పరిసరాల విజ్ఞానం అంటూ అంతో ఇంతో చదివే వయసులోనే కంప్యూటర్ ముందు కూర్చొని చేతిలో మౌస్ తీసుకొని ప్రపంచ పరిజ్ఞానాన్ని, అంతరిక్ష రహస్యాలు తెలుసుకునే స్థాయికి ఎదిగ చూస్తున్నారు విద్యార్థులు... ఐదేళ్లు నిండిన తర్వాత బడి డుమ్మాలు కొట్టే దశ నుండి ఎప్పుడు బడివేళ అవుతుందా అని ఎదురు చూసే విధంగా తయారయ్యారు నేటి విద్యార్థులు. పాఠశాల సమయంలోనే ఆటలకు ప్రాధాన్యం ఇచ్చే రోజులు పోయి పుస్తకాల్లో మునిగే స్థితికి మారాయి. బాల భానుని లేలేత కిరణాలు పడీ పడడంతో కాలంతో పరుగులు తీస్తూ చకచకా తయరై డ్రెస్సులు, మోయలేనంత బరువున్న పుస్తకాల బ్యాగులతో స్కూలు బస్సుల్లో కాన్వెంట్ చదువులంటూ పరుగులు. వచ్చి రాగానే ట్యూషన్‌లు, ఆలోపు స్పెషల్ క్లాసులు ఇలా నిద్రించే సమయం తప్ప ఆడిపాడే వయస్సంతా అక్షరాలతో కుస్తీ పడుతూనే కాలం వెళ్లదీస్తున్నారు విద్యార్థులు. ఒకప్పుడు ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యలు చదవాలంటే మహా నగరాలకు వెళ్లాల్సి వచ్చేది... మారిన కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రొఫెషనల్ విద్యలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు సదరు విద్యాభ్యాసంపై ఆసక్తి కనబరుస్తున్నారు.

> **విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుంది. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించు కోవడం ద్వారానే ఉపాధి అవకాశాలు పొందేందుకు వీలుంటుంది.**

జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది, మరువలేనిది. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుంది. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించు కోవడం ద్వారానే ఉపాధి అవకాశాలు పొందేందుకు వీలుంటుంది. విద్యార్థులు విద్యార్థి దశను వృధా చేయకుండా జీవితానికి పూలబాట వేసుకునేందుకు వినియోగించు కోవాలి. అదేవిధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి .

డిగ్రీ కోసం కాక విజ్ఞానము కోసం తపించే వారంతా నిజమైన విద్యార్థులని ప్రపంచము నేడు అంగీకరిస్తుంది. మన దేశములో పురాతన శాసనాల గురించి, ప్రాచీన గ్రంధాల గురించి , చరిత్ర , ఆర్కియాలజీ, వివిధ శాస్త్రాలలో, అంశాలలో కృషి చేసి పేరెన్నికగన్న చాలా మందికి డిగ్రీలు లేవు. అయినప్పటికీ ఆయా అంశాలలో నిష్ణాతులు వారు. నిత్య విద్యార్థులుగా శ్రమిస్తారు.విద్యను ఆర్జించడానికి వయసుతో సంబంధం లేదు. ప్రతిఒక్కరూ జీవించి ఉన్నంత కాలము ఏదో ఒక కొత్త విద్యను నేర్చుకుంటూనే ఉంటారు. కనుక ప్రతి ఒక్కరిని విద్యార్థిగానే భావించాల్సి వుంటుంది. వయసుతో సంబంధం లేనిది విద్య అని అర్థము చేసుకున్నందునే వయోజన విద్య పథకము మొదలైనవి అమలు చేశారు. గృహిణి , ఉద్యోగి , ఏస్థాయిలో, ఏ వయసులో ఉన్నవారైనా విద్యార్థిగా ఆలోచించ వచ్చన్నది నేటి భావన.

విజ్ఞానము సంపాదించడం , అదికూడా సక్రమ మార్గంలో ఉండడం , కృషి , పట్టుదల , క్రమశిక్షణ మున్నగునవి విద్యార్థికి ఉండాల్సిన లక్షణాలు. పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల అవగాహన విద్యార్థికి అదనపు లక్షణాలు. తాను ఆర్జించిన విద్యను సక్రమ మార్గములో వినియోగిస్తూ విద్యార్జనకు అంతం లేదన్నది గ్రహించిన వాడే నిజమైన విద్యార్థి. వారే సమాజానికి ఉపయోగ పడతారు. అలాగే విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి. సామాజిక బాధ్యతతో కూడిన నైతిక విలువలను పెంపొందించు కోవాలి. నవసమాజ నిర్మాణ స్థాపకులుగా ఎదగాలి. అదే అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవ సందేశము.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# సమాజ సేవలో తరించిన పద్మజా నాయుడు



## నవంబర్ 17... పద్మజా నాయుడు జయంతి

పద్మజా నాయుడు (నవంబర్ 17, 1900 – మే 2, 1975) స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ గా పని చేసిన మహిళ. ఆమె హైదరా బాద్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంయుక్త వ్యవ స్థాపకురాలు. పురుషుల ఆధిపత్య ప్రజా రంగంలో, సామాజిక సేవ కురాలిగా, రాజకీయ నాయకు రాలిగా, పాలకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.

పద్మజా నాయుడు 1900 నవంబర్ 17న హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె (బెంగాలీ) తల్లి ప్రఖ్యాత కవి, భారత స్వాతంత్ర్య సమర యోధుడు సరోజిని నాయుడు. ఆమె (తెలుగు) తండ్రి ముత్యల గోవింద్రజులు నాయుడు వైద్యుడు. ఆమెకు జైసూర్య, లీలమణి, ఆదిత్య, రణధీర అనే నలుగురు తోబుట్టువులు.

పద్మజా నాయుడు పెద్దగా చదువు కోలేదు. చిన్ననాడు చేరిన మహ బూబియా బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ళు మాత్రమే చదివారు. బాల్యంలో తరుచుగా అనారోగ్యానికి గురికావడంతో ఆమె చదువు సరిగా సాగలేక పోయింది. ఆమె నేర్చుకున్న విద్య, సంస్కారం అంతా తన తల్లి వివాస మైన గోల్డెన్ థ్రెషోల్డ్‌కు వచ్చి పోయే వారి మధ్యే సాగి పోయింది.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వర్క్స్ శాఖను ఏర్పాటు చేసి ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రజారోగ్య పరిరక్షణకై ఆమె ఎంతో మంది ముస్లిం స్త్రీలను సభ్యులుగా చేర్చుకొని ప్లేగు రిలీఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. పౌరుల స్వేచ్ఛ కొరకు, జాగిర్దారీ వ్యవస్థకు వ్యతి రేకంగా స్థాపించ బడిన స్వదేశీ లీగ్ అనే సంస్థకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆ సంస్థ ఆధ్వర్యం లోనే, ఆమె తన సంపాదకత్వంలో వన్ వరల్డ్ అనే పత్రికను నడిపారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావి తులైన కొందరు ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్స్ అసోసి యేషన్ స్థాపించగా, సంస్థకు పద్మజా నాయుడు సహకారాన్ని అందించారు. 1935లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడి నప్పుడు, రైతుల దుర్భర పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి ఏర్పడిన హైదరాబాద్ సహాయక సంఘానికి ఆమె అధ్యక్షురాలుగా వ్యవహరించారు. అనేక ప్రాంతాలు పర్యటించి, భాధితులకు తక్షణ సహాయం అందేలా ఏర్పాట్లు చేశారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. అప్పటికి మహిళలకు ప్రత్యేకమైన జైళ్ళు లేకపోవడం, పలుకుబడి కలిగిన కుటుంబానికి చెందిన వారు కావడం మూలాన ఆమెను హయత్ నగర్ లోని బేగం గారి దేవిడిలో సకల సౌకర్యాలు కలిగిన రాజభవనంలో నిర్బంధించారు. దానికి ఆమె సంతోషించక తనతో పాటు అరెస్ట్ అయిన తక్కిన మహిళలకు ఎందుకు ఆ వసతులు కల్పించలేదని ప్రశ్నించారు. చైనా యుద్ధ సమయంలో ఆమె తనకున్న విలువైన బంగారు ఆభరణాలను నేషనల్ డిఫెన్స్ ఫౌండేషన్ కు సమర్పించారు. భారతదేశం నుండి "క్రమబద్ధమైన బ్రిటీష్ ఉప సంహరణ" కోరుతూ మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు ఆమె 1942 లో జైలు పాలైనారు. ఖాదీ గురించి గాంధీ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేందుకు, విదేశీ వస్తువులను బహిష్కరించడానికి కృషి సల్పారు.

1950 లో పద్మజా నాయుడు భారత రాజ్యంగ సభకు ఎన్నికై రెండేళ్ళు ఆ పదవిలో కొనసాగారు. ఆ తరువాత ఆమె 1956 నుండి 1967 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా తల్లితో పాటు పనిచేసిన పద్మజ, 21 యేళ్ల వయసులోనే హైదరాబాదులో భారత జాతీయ కాంగ్రెస్ సహ వ్యవస్థాపకురాలు అయ్యారు. స్వాతంత్ర్యానంతరం పద్మజా నాయుడు పార్లమెంటుకు ఎన్నికైనారు. కానీ అనారోగ్యం వల్ల రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. అర్ధ శతాబ్దానికి పైగా ఉన్న ఆమె ప్రజా జీవితంలో, స్వచ్ఛంద సేవలో ఔత్సాహికురాలై, ఆమె మానవ సంక్షేమ నిర్దేశిత, అంతర్జాతీయ మానవతా సంస్థ రెడ్‌క్రాస్ సొసైటీ తో సంబంధం కలిగి ఉండేది. బంగ్లాదేశ్ శరణార్థుల సహాయచర్య లప్పుడు భారత రెడ్ క్రాస్ సంస్థ ఛైర్ పర్సన్ గాను పని చేసి, ప్రముఖ పాత్ర పోషించారు. పద్మజా నాయుడుకు భారత్ సేవక్ సమాజ్, అఖిల భారత హస్తకళల బోర్డు, నెహ్రూ స్మారక నిధి వంటి సంస్థలతో అనుబంధం ఉండేది.

1961లో పద్మజ తన కవితా సంకలనం "ది ఫెదర్ ఆఫ్ డాన్" పేరుతో ప్రచురించారు. 1975లో పద్మజా నాయుడు స్మృత్యర్థం డార్జిలింగులోని జంతు ప్రదర్శన శాలను పద్మజా నాయుడు హిమాలయ జంతు ప్రదర్శన శాలగా మార్చగా, నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రారంభో త్సవం చేశారు. పద్మజా నాయుడు తన తల్లి (సరోజిని నాయుడు) నివాసం ది గోల్డెన్ థ్రెషోల్డ్‌ను 1970 లలో హైదరాబాద్ విశ్వవిద్యా లయానికి (యుఒహెచ్) అప్పగించారు.

భారతజాతికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు పద్మ విభూషణ్ పురస్కారం లభించింది. పద్మజా నాయుడు 1975 మే 2 న పరమపదించారు.

# బొప్పాయి పండుతో ఎన్నో లాభాలు



**బొప్పాయి పండ్లను తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటారు. అయితే బొప్పాయి పండ్లే కాదు, వాటిల్లో ఉండే విత్తనాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది ఈ పండ్లను తిన్న తరువాత వాటిల్లో ఉండే విత్తనాలు పడేస్తారు. కానీ పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలోని విత్తనాలను కూడా మనం తినవచ్చు.**

ఇవి ఎన్నో పోషకాలను కలిగి ఉంటాయి. కనుక ఈ విత్తనాలను తింటే మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. బొప్పాయి పండ్లలోని విత్తనాలు మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ విత్తనాలను రోజుకు మనం పావు టీస్పూన్ మోతాదులో నేరుగా అలాగే తినవచ్చు. ఇలా తినలేమని అనుకునేవారు ఈ విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి తినవచ్చు. ఆ పొడిని మనం రోజూ తినే ఆహారాలపై చల్లి కూడా తినవచ్చు. ఇలా తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

బొప్పాయి పండ్లలో మాదిరిగానే వాటి విత్తనాల్లోనూ పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో ఉండే ప్రోటీన్లను సరిగ్గా జీర్ణం చేస్తుంది. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. అతిగా భోజనం చేసినప్పుడు కూడా ఈ విత్తనాలను తింటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. అజీర్తి సమస్య తలెత్తదు. ఈ విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకం సమస్యను తగ్గిస్తుంది. పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తుంది.


**లివర్, కిడ్నీల ఆరోగ్యానికి..**

ఈ విత్తనాల్లో యాంటీ పారాసైటిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ విత్తనాలను తింటుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులు నశిస్తాయి. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. పొట్టలో పురుగులు ఉన్నవారు ఈ విత్తనాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. బొప్పాయి విత్తనాలను తినడం వల్ల కిడ్నీలు, లివర్ ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాల్లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోయి అవి శుభ్రంగా మారుతాయి. ఈ విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు డీటాక్సిఫయింగ్ గుణాలను సైతం కలిగి ఉంటాయి. కనుక కిడ్నీలు, లివర్ శుభ్రంగా మారుతాయి. కిడ్నీలపై పడే ఆక్సీకరణ ఒత్తిడి ప్రభావం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ విత్తనాల్లో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు.

**ఎలా తినాలి..?**

బొప్పాయి విత్తనాలు ఘాటైన, చేదైన రుచిని కలిగి ఉంటాయి. ఆవాల రుచిలా అనిపిస్తాయి. అయితే ఈ విత్తనాలను తినడం ప్రారంభిస్తే వీటిని ముందుగా తక్కువ మోతాదులో తినాలి. తరువాత మోతాదును పెంచవచ్చు. ముందుగా 3 లేదా 5 విత్తనాలను లేదా పావు టీస్పూన్ విత్తనాలను నేరుగా తినవచ్చు. నేరుగా తినలేకపోతే ఈ విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని అరటీస్పూన్ మోతాదులో తినవచ్చు. దీన్ని మీరు తీసుకునే స్మూతీలు, పెరుగు, తేనెతో కలిపి తీసుకోవచ్చు. ఈ విత్తనాల పొడి ఘాటుగా ఉంటుంది కనుక కారం, మిరియాలకు ప్రత్యామ్నాయంగా కూడా దీన్ని ఉపయోగించవచ్చు. సలాడ్స్, సూప్‌లు, వేపుళ్ల వంటి వాటిపై ఈ విత్తనాల పొడిని చల్లి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. బొప్పాయ విత్తనాలను గర్భిణీలు, పాలిచ్చే తల్లులు తినకూడదు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడే వారు కూడా ఈ విత్తనాలను తినకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ బొప్పాయి విత్తనాలను తింటుంటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# హార్ట్ ఎటాక్ రాకుండా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి..!



మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్స్ ఉంటాయన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకటి చెడు కొలెస్ట్రాల్. దీన్నే ఎల్‌డీఎల్ అంటారు. ఇంకొకటి మంచి కొలెస్ట్రాల్. దీన్నే హెచ్‌డీఎల్ అంటారు. శరీరంలో ఈ రెండు కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉండాలి. హెచ్‌డీఎల్ తగినంతగా ఉంటేనే ఎల్‌డీఎల్‌ను తగ్గిస్తుంది. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉండి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అయితే శరీరంలో ఎల్‌డీఎల్ అధికంగా పేరుకుపోతే గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా ఎల్‌డీఎల్ రక్త నాళాల్లో పేరుకుపోతుంది. దీన్నే ప్లేక్ అంటారు. ఇందులో ఎల్‌డీఎల్‌తోపాటు ఇతర మృత చర్మ కణాలు, రక్తం, ఇతర కణజాలం కూడా ఉంటాయి. అవన్నీ కలిసి ప్లేక్‌లా మారుతాయి. దీంతో రక్త నాళాల్లో బ్లాక్స్ లేదా క్లాట్స్ ఏర్పడుతాయి. ఇవి హార్ట్ ఎటాక్ వచ్చేలా చేస్తాయి. కనుక శరీరంలో ఎల్‌డీఎల్‌ను అదుపులో ఉంచుకోవాల్సి ఉంటుంది. అలాగే రక్త నాళాల్లో బ్లాక్స్ లేదా క్లాట్స్ ఏర్పడకుండా చూసుకోవాలి. ఇందుకు గాను పలు ఆహారాలు మనకు ఎంతగానో దోహదం చేస్తాయి.

**గ్రీన్ టీ, ఆలివ్ ఆయిల్..**

రక్త నాళాల్లో క్లాట్స్ లేదా బ్లాక్స్ ఏర్పడకుండా అవి ఆరోగ్యంగా ఉండాలన్నా, ఎల్‌డీఎల్ స్థాయిలు తగ్గాలన్నా రోజూ గ్రీన్ టీని తాగుతుండాలి. గ్రీన్ టీని రోజుకు 2 లేదా 3 కప్పులు తాగితే ఉపయోగం ఉంటుంది. గ్రీన్ టీలో కాటెకిన్స్, ఫినాల్స్ అనబడే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. రక్తంలో ఉండే ఎల్‌డీఎల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో క్లాట్స్ కరిగిపోతాయి. ఫలితంగా రక్త నాళాల ఆరోగ్యం మెరుగు పడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇక రక్త నాళాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, ఎల్‌డీఎల్ స్థాయిలు తగ్గాలన్నా అందుకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆలివ్ ఆయిల్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే హార్ట్ ఎటాక్‌లు వచ్చే అవకాశాలు సుమారుగా 41 శాతం వరకు తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. కనుక రోజూ ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే మేలు జరుగుతుంది.

**పాలకూర, పసుపు..**

రక్త నాళాల ఆరోగ్యం కోసం పాలకూర కూడా మేలు చేస్తుంది. ఇందులో ఫైబర్, పొటాషియం, ఫోలేట్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్త నాళాలను శుభ్రం చేసి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రలో ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పసుపును ఆహారంలో భాగం చేసుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. పసుపులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రక్త నాళాల వాపులను తగ్గిస్తాయి. రక్త నాళాల్లో ఉండే ప్లేక్‌ను తొలగిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. పసుపు కలిపిన గోరు వెచ్చని నీళ్లను లేదా పాలను రోజూ రాత్రి పూట తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**యాపిల్, బీట్ రూట్..**

రోజూ ఒక యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం రాదని అంటుంటారు. అది అక్షరాలా వాస్తవమేనని చెప్పవచ్చు. ఎందుకంటే యాపిల్‌లో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్త నాళాల్లో ఉండే ప్లేక్‌ను కరిగిస్తాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అందువల్ల రోజూ ఒక యాపిల్‌ను తింటుండాలి. ఇక బీట్‌రూట్ కూడా గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. బీట్‌రూట్ రోజూ ఒక కప్పు మోతాదులో తినాలి. లేదా ఒక కప్పు మోతాదులో దాని జ్యూస్‌ను తాగాలి. బీట్ రూట్‌లో నైట్రేట్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్త నాళాల్లో ఉండే క్లాట్స్ కరిగేలా చేస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటే రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుకుని గుండె పనితీరును మెరుగు పరుచుకోవచ్చు.

# రోజూ పరగడుపునే తేనెను తీసుకోవడం మరిచిపోకండి..



తేనెను మనం తరచూ పలు ఆహారాల్లో భాగంగా తీసుకుంటూనే ఉంటాం. దీన్ని గోరు వెచ్చని నీటిలో కలిపి లేదా ఇతర పానీయాల్లోనూ కలిపి తీసుకుంటారు. అయితే వాస్తవానికి తేనెను రోజూ తీసుకోవచ్చు. రోజూ ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ మోతాదులో తేనెను తీసుకుంటుంటే అనేక లాభాలను పొందవచ్చు. తేనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. సహజసిద్ధంగా తయారైన తేనెను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఎందుకంటే ఇందులో కొన్ని రకాల ఎంజైమ్‌లు అలాగే ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. తేనెను రోజూ పరగడుపునే తీసుకోవడం అన్నది పూర్వకాలం నుంచి ఉన్నదే. కానీ ప్రస్తుతం చాలా మంది దీన్ని ఇలా తీసుకోవడం లేదు. ఈ క్రమంలోనే రోజూ తేనెను ఉదయం పరగడుపునే ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

తేనెను రోజూ తీసుకోవడం వల్ల పిత్తాశయం ఆరోగ్యంగా ఉంటుంది. పైత్య రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. తేనె ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. ఇందులో పలు రకాల ఎంజైమ్‌లు ఉంటాయి. అందువల్ల తేనెను పరగడుపునే తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. పొట్టలో అధికంగా యాసిడ్లు ఉత్పత్తి అయ్యే వారు, కడుపులో మంట, అజీర్తి, గుండెల్లో మంట వంటి సమస్యలు ఉన్నవారు రోజూ తేనెను తీసుకుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఆయా సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు.

**రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు..**


తేనెలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. తేనెలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని తీసుకుంటే బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. తేనెలో ఫ్రక్టోజ్, గ్లూకోజ్ అనే సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. కనుక దీన్ని తీసుకోవడం వల్ల శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. యాక్టివ్‌గా మారుతారు. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి.

**బరువు తగ్గేందుకు..**

తేనెను ఉదయం తీసుకోవడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని ప్రయత్నం చేస్తున్న వారు రోజూ తేనెను తీసుకోవడం వల్ల ఎంతగానో ఫలితం ఉంటుంది. తేనెలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనెను తీసుకుంటే అన్ని రకాల గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. గొంతులో గరగర, మంట, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే దగ్గు నుంచి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అయితే తేనెను నేరుగా నీళ్లు లేదా గోరు వెచ్చని నీళ్లలో కలిపి తీసుకోవడం వల్ల ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి.

# క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉన్నా.. లోన్ ఇవ్వడం లేదా

**వాస్తవం చాలా భిన్నంగా ఉంటుంది.**




చాలా మంది తమ క్రెడిట్ స్కోరు 750 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే వారు సులభంగా రుణం పొందుతారని నమ్ముతారు. కానీ వాస్తవం చాలా భిన్నంగా ఉంటుంది. కొన్నిసార్లు మంచి స్కోరు ఉన్నప్పటికీ రుణం లేదా క్రెడిట్ కార్డ్ దరఖాస్తులు తిరస్కరించబడతాయి. ఎందుకంటే బ్యాంకులు మీ స్కోరును మాత్రమే చూడవు, మీ మొత్తం ఆర్థిక పరిస్థితి, ఉద్యోగ స్థిరత్వం, బాధ్యతల స్థాయిని కూడా పరిశీలిస్తాయి. క్రెడిట్ స్కోర్ అనేది మీ గత చరిత్ర, గత రుణాలను తిరిగి చెల్లించే మీ సామర్థ్యాన్ని సూచిస్తుంది. అయితే క్రెడిట్ స్కోర్ ఆధారంగా మాత్రమే మొదటిసారి రుణగ్రహీతలను తిరస్కరించడం సముచితం కాదని ప్రభుత్వం, ఇప్పుడు స్పష్టం చేశాయి. కస్టమర్ మొత్తం ఆర్థిక సామర్థ్యాలు, సాధారణ ఆదాయం, ప్రస్తుత ఆర్థిక బాధ్యతలను అంచనా వేసిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకోవాలని బ్యాంకులకు సూచించబడింది. రుణ ఆమోదంలో ప్రధాన అంశాలు మీ ఆదాయం, ఉద్యోగ స్థిరత్వం. మీరు తరచుగా ఉద్యోగాలు మారుస్తుంటే లేదా ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉంటే, బ్యాంకులు మిమ్మల్ని ప్రమాదకర కస్టమర్‌గా పరిగణించవచ్చు. ఒకే రంగంలో స్థిరంగా పనిచేయడం, నమ్మకమైన కంపెనీతో సంబంధం కలిగి ఉండటం కూడా మీకు అనుకూలంగా పనిచేస్తుంది. అదేవిధంగా మీ ప్రస్తుత అప్పు బ్యాంకులకు కూడా ముఖ్యమైనది. మీ ఆదాయంలో 40-50 శాతం కంటే ఎక్కువ చెల్లింపుల కోసం ఖర్చు చేస్తే, బ్యాంకులు కొత్త రుణం ఇవ్వడానికి వెనుకాడతాయి.

**ఒకటి కంటే ఎక్కువ రుణాలు**

మరో ప్రధాన కారణం ఏమిటంటే ప్రజలు ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ లోన్లు లేదా క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటారు. దీని ఫలితంగా మీ క్రెడిట్ నివేదికలో బహుళ కఠినమైన విచారణలు కనిపిస్తాయి. బ్యాంకులు దీనిని ఆర్థిక ఒత్తిడికి సంకేతంగా భావిస్తాయి, ఇది దరఖాస్తు తిరస్కరించబడే అవకాశాలను పెంచుతుంది. అదనంగా మీరు దరఖాస్తు చేసుకుంటున్న బ్యాంకుతో మీ గత రికార్డు కూడా ముఖ్యమైనది. మీరు గతంలో లను కోల్పోయి ఉంటే లేదా అదే బ్యాంకులో రుణాలు సెటిల్ చేసి ఉంటే, ఇది మీకు వ్యతిరేకంగా పనిచేయవచ్చు. కొత్త నిబంధనల ప్రకారం.. మొదటిసారి రుణం తీసుకునేవారికి కనీస క్రెడిట్ స్కోర్ నిబంధన తొలగించబడింది. దీని అర్థం బ్యాంకులు ఇకపై కేవలం స్కోరు ఆధారంగా మాత్రమే రుణాలను తిరస్కరించలేవు. వారు కస్టమర్ ఆర్థిక బలం, రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం, ఉద్యోగ భద్రత వంటి ఇతర అంశాలను అంచనా వేయాలి. మీరు రుణం ఆమోదం పొందే అవకాశాలను పెంచుకోవాలనుకుంటే, ఉద్యోగ స్థిరత్వాన్ని కొనసాగించాలనుకుంటే, మీ అప్పులను తక్కువగా ఉంచుకోవాలనుకుంటే, అనవసరమైన రుణ దరఖాస్తులను నివారించాలనుకుంటే. అలాగే, మీ భవిష్యత్తు స్కోరు, బ్యాంక్ విశ్వాసం దానిపై ఆధారపడి ఉంటుంది కాబట్టి, లు, బిల్లులను సకాలంలో చెల్లించడం కొనసాగించండి. మొత్తంమీద, క్రెడిట్ స్కోరు రుణం వైపు మొదటి అడుగు, కానీ తుది నిర్ణయం మీ మొత్తం ఆర్థిక ప్రొఫైల్‌పై ఆధారపడి ఉంటుంది.

# పిల్లలను ధనవంతులను చేసే పథకాల గురించి మీకు తెలుసా?



ఈ రోజుల్లో విద్య, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును మెరుగు పర్చేందుకు ప్రయత్నిస్తుంటారు. తల్లిదండ్రులు తమ పిల్లలు పుట్టిన వెంటనే వారి పేర్లలో పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తారు. వారు పెద్దయ్యాక వారి స్వంత కాళ్ళపై నిలబడటానికి ఇది సహాయపడుతుంది. ఈ లక్ష్యంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పథకాల నుండి స్టాక్ మార్కెట్ సంబంధిత పథకాల వరకు ప్రతిదానిలోనూ పెట్టుబడి పెడుతున్నారు. పిల్లల-నిర్దిష్ట పథకాలను అందిస్తున్నారు. ఇక్కడ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును భద్రపరచడానికి ఇప్పుడే పెట్టుబడి పెట్టవచ్చు.

**సుకన్య సమృద్ధి యోజన:**

సుకన్య సమృద్ధి యోజన అనేది ప్రభుత్వ చిన్న పొదుపు పథకం. ఇది ప్రత్యేకంగా కుమార్తెల భవిష్యత్తు కోసం రూపొందించింది కేంద్ర ప్రభుత్వం. బేటీ బచావో బేటీ పఢావో పథకం కింద ప్రారంభించిన ఈ పథకం అసలుపై పన్ను ప్రయోజనాలను, చిన్న పొదుపు పథకాలలో అత్యధిక రాబడిని అందిస్తుంది. తాజా వడ్డీ రేట్ల ప్రకారం.. సుకన్య సమృద్ధి యోజన అన్ని చిన్న పొదుపు పథకాలలో అత్యధిక వడ్డీ రేటు 8.2% అందిస్తుంది. ఎవరైనా తమ కుమార్తె కోసం ఖాతాను తెరిచి కేవలం రూ.250తో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. ఈ పథకానికి మెచ్యూరిటీ వ్యవధి ఖాతా తెరిచిన తేదీ నుండి 21 సంవత్సరాలు. వాత్సల్య పథకం అనేది జాతీయ పెన్షన్ వ్యవస్థ కింద ఒక చిన్న పథకం. ఇది తల్లిదండ్రులు లేదా సంరక్షకులు తమ పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పదవీ విరమణ పొదుపు ఖాతాను తెరవడానికి అనుమతిస్తుంది. పిల్లల 18వ పుట్టినరోజు తర్వాత ఖాతా స్వయంచాలకంగా ప్రామాణిక ఖాతాగా మారుతుంది. దీని వలన పదవీ విరమణ పొదుపులు ముందుగానే ప్రారంభమై, చక్రవడ్డీ వడ్డీ ద్వారా పెరుగుతాయి. కనీస వార్షిక సహకారం రూ.1,000, గరిష్ట పరిమితి లేదు.

**మైనర్లకు పీపీఎఫ్:** మైనర్లకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది పిల్లల భవిష్యత్తు అవసరాల కోసం దీర్ఘకాలిక పొదుపు నిధిని నిర్మించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. పీపీఎఫ్ ఖాతా కొన్ని ముఖ్య లక్షణాలలో 15 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి, పన్ను ప్రయోజనాలు, చక్రవడ్డీ ఉన్నాయి. తల్లిదండ్రులు మైనర్ తరపున పీపీఎఫ్ ఖాతాను తెరవవచ్చు. పాక్షిక ఉపసంహరణ లు నిర్దిష్ట పరిస్థితులలో మాత్రమే సాధ్యమవుతాయి. నిధులను మైనర్ ప్రయోజనం కోసం ఉపయోగించాలి.


**పిల్లల కోసం రికరింగ్ డిపాజిట్ పథకాలు:**

చాలా బ్యాంకులు పిల్లల కోసం ప్రత్యేక రికరింగ్ డిపాజిట్ పథకాలను అందిస్తున్నాయి. ఇవి తక్కువ పెట్టుబడి మొత్తాలు, సాపేక్షంగా ఎక్కువ వడ్డీ రేట్లు వంటి ప్రయోజనాలను అందిస్తాయి. ముందుగా నిర్ణయించిన మొత్తాన్ని ప్రతి నెలా ఒక నిర్దిష్ట కాలానికి ఆర్‌డీ ఖాతాలో జమ చేస్తారు. అదనంగా ఖాతాదారులు తమ పొదుపుపై ?స్థిర వడ్డీ రేటును పొందుతారు. వడ్డీ రేట్లు బ్యాంకు నుండి బ్యాంకుకు మారవచ్చు.

**పిల్లల కోసం మ్యూచువల్ ఫండ్లు:**

పిల్లల కోసం మ్యూచువల్ ఫండ్లు సాధారణ మ్యూచువల్ ఫండ్ల మాదిరిగానే పనిచేస్తాయి. కానీ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు ఖర్చుల కోసం పెట్టుబడి పెట్టడానికి సహాయపడటానికి రూపొందించారు. కొన్ని ప్రసిద్ధ మ్యూచువల్ ఫండ్ పథకాలలో చిల్డ్రన్స్ ఫండ్, ప్రుడెన్షియల్ చైల్డ్ కేర్ ఫండ్ గిఫ్ట్ ప్లాన్, టాటా యంగ్ సిటిజన్స్ ఫండ్, చిల్డ్రన్స్ ఈక్విటీ ఫండ్ ఉన్నాయి.

# మిమ్మల్ని సేఫ్‌గా ఉంచే 4 పెట్టుబడులు ఇవే!



చాలా మంది స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతుంటారు. వారిలో ఎక్కువ మంది నష్టపోతుంటారు. స్టాక్ మార్కెట్ అనేది నిత్యం ఒడిదుడుగులకు లోనౌతూ ఉంటుంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్ల పరిస్థితి అలాగే ఉంది. ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, వాణిజ్య సమస్యలు, మార్కెట్ల ప్రకంపనలు ఇన్వెస్టర్ల సంపదను పెద్ద రిస్క్‌లో పెడుతున్నాయి. అయితే ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా పెట్టుబడిదారులను సేఫ్‌గా ఉండే ఓ నాలుగు పెట్టుబడి మార్గాల గురించి రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ రియోసాకీ వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రపంచ ఆర్థిక అస్థిరతలు ఊహించని ఆర్థిక పతనానికి దారితీయవచ్చని ఆయన హెచ్చరించారు. ఈ పరిస్థితి ప్రస్తుతం ప్రారంభ దశలోనే ఉందని కచ్చితంగా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు ముద్రించే ఫియెట్ కరెన్సీలు ఎల్లప్పిటికీ ఫేక్ అని.. పేదలను అవి ఇంకా పేదలుగా మారుస్తుంటాయని కియోసాకి అభిప్రాయపడ్డారు. అందుకే ప్రజలు తమ డబ్బును బిట్ కాయిన్, సిల్వర్, గోల్డ్, ఇథిరియం వంటి నిజమైన ఆస్తుల్లో పెట్టాలన్నారు. బిట్ కాయిన్ పరిమిత స్థాయిలో మైనింగ్ చేయటానికి వీలు ఉన్నందున డబ్బును అతి భయపెడుతుందని చెప్పారు. అందుకే దానిని కొనొచ్చని చెప్పారు. అలాగే ప్రభుత్వాలు విక్రయించే బాండ్స్ అలాగే బ్యాంకింగ్ వ్యవస్థ కూడా పెద్ద అబద్ధంగా కియోసాకీ చెప్పారు. తక్కువ రిస్క్ తీసుకోవాలనుకునే ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయటం నుంచి బాండ్స్ కొనటం వరకు వివిధ మార్గాలను ఎంచుకుంటుంటారని, కానీ ఇవి సేఫ్ అనుకోవటం భ్రమగా పేర్కొన్నారు కియోసాకీ.

## నినాదం మార్కెట్

### మెక్‌డొనాల్డ్స్‌ను ఇష్టపడే రైల్వే ప్రయాణికులకు సూపర్ గుడ్‌న్యూస్..!




భారతీయ రైల్వే తన క్యాటరింగ్ విధానాన్ని సవరించింది. త్వరలో మెక్‌డొనాల్డ్స్ వంటి ప్రముఖ బ్రాండ్‌లు రైల్వే స్టేషన్లలో అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రయాణీకులకు శుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించి, స్టేషన్‌లలో ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. జోనల్ రైల్వేలు అవుట్‌లెట్‌ల కేటాయింపును ఈ-వేలం ద్వారా నిర్వహిస్తాయి. భారతీయ రైల్వే క్యాటరింగ్ విధానంలో కీలక మార్పు చేసింది. మెక్‌డొనాల్డ్స్, బాస్కిన్ రాబిన్స్, పిజ్జా హట్, హల్దిరామ్స్, బికనేర్‌వాలా వంటి ప్రధాన బ్రాండ్‌లను త్వరలో దేశవ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో ప్రారంభం కావచ్చు. రైల్వే బోర్డు తన క్యాటరింగ్ విధానాన్ని సవరించి, ప్రీమియం బ్రాండ్‌ల కోసం అవుట్‌లెట్‌లను ప్రారంభించడానికి ఆమోదం తెలిపింది. ఇది ప్రయాణీకులకు స్టేషన్‌లో మరిన్ని ఎంపికలతో మెరుగైన, శుభ్రమైన ఆహారాన్ని అందించనుంది. ప్రీమియం బ్రాండ్ అవుట్‌లెట్‌ల కోసం మార్గదర్శకాలను ఏర్పాటు చేయాలని మొదట ప్రతిపాదించింది దక్షిణ మధ్య రైల్వే. దేశవ్యాప్తంగా 1,200 కి పైగా రైల్వే స్టేషన్‌లను పునరాభివృద్ధి చేస్తున్న సమయంలో ఈ చర్య వచ్చింది. ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్ వంటి ప్రధాన నగరాల్లో నిర్మిస్తున్న ఆధునిక స్టేషన్లు ఈ బ్రాండ్‌లను సులభంగా వసతి కల్పించగలవు.

**కొత్త పాలసీలో..**

రైల్వే జారీ చేసిన సవరించిన నిబంధనల ప్రకారం.. ఇప్పుడు జోనల్ రైల్వేలు ఏ స్టేషన్లలో అటువంటి అవుట్‌లెట్‌లను తెరవాలో నిర్ణయించుకోగలవు. సింగిల్ బ్రాండ్, కంపెనీ యాజమాన్యంలోని లేదా ఫ్రాంచైజ్ అవుట్‌లెట్‌లు రెండింటినీ తెరవవచ్చు. ఇవి స్టేషన్ ప్లానింగ్ లేదా బ్లూప్రింట్‌లో చేర్చబడతాయి, కానీ ప్రస్తుత రిజర్వేషన్ విధానాన్ని ప్రభావితం చేయవు. ప్రస్తుత రిజర్వేషన్ విధానం ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, స్వాతంత్ర్య సమరయోధులు, వారి వితంతువులు, రైల్వే స్వాధీనం చేసుకున్న భూమి నుండి నిర్వాసితులైన వారికి స్టాళ్లను కేటాయిస్తారు. నామినేషన్ల ఆధారంగా కొత్త ప్రీమియం బ్రాండ్ అవుట్‌లెట్‌లను మంజూరు చేయబోమని రైల్వేలు స్పష్టం చేశాయి. అన్ని కేటాయింపులు ఈ-వేలం ద్వారా చేయబడతాయి. ప్రతి బ్రాండ్‌కు ఒక అవుట్‌లెట్‌కు ఐదు సంవత్సరాల కాలపరిమితి ఉంటుంది.

# త్వరలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ



**అల్వాల్, నవంబర్ 16 (నినాదం):** టెంపుల్ అల్వాల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని విగ్రహ దాత జోగి రాజు తెలిపారు 18వ తారీకు మంగళవారం సాయంత్రం విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన ఆశీస్సులు తీసుకోవాలని జోగిరాజు కోరారు

# హెర్బలైఫ్‌పై అవగాహన సదస్సు



**అల్వాల్, నవంబర్ 16 (నినాదం):** అల్వాల్‌లో హెర్బా లైఫ్ వెల్ నెస్ కోచ్ జ్యోతి యాదవ్ ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్వాల్ లో వెల్ నెస్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఈ రోజుల్లో చిన్న వయసులోనే అధిక బరువు వలన అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ బీపీ ,షుగర్, థైరాయిడ్ లు వస్తున్నాయని అలాంటి వారికి మా యొక్క వెల్ నెస్ సెంటర్ ద్వారా మంచి పౌష్టిక ఆహారం ద్వారా మంచి లైఫ్ స్టైల్ ద్వారా ఫ్యూచర్ లో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా మంచి ఆరోగ్యం కల్పించాలని ప్రజల్లో ఆరోగ్యం కోసం అవగాహన కల్పించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. మా యొక్క వెల్ నెస్ కమ్యూనిటీ సెంటర్ ద్వారా ఎంతో మంది మంచి హెల్తీ గా అయ్యారని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి ప్రసాద్, రమా ప్రియ, జ్యోతి యాదవ్,శారదా మాయ, జ్యోతి , లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



**జవహర్‌నగర్, నవంబర్ 16 (నినాదం):** వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ భరత్ నగర్ ఆర్జీకే కాలనీలో దినేష్ కుమార్ తన తల్లిదండ్రులు కమల్ కుమార్ (56) తో నివాసం ఉంటున్నారు. కమల్ కుమార్ దాదాపు 8 నెలల క్రితం తన భార్యతో గొడవ పడగా కమల్ కుమార్ భార్య ఇంటి నుండి వెళ్లిపోయింది. అప్పటినుండి కమల్ కుమార్ కొడుకు దినేష్ కుమార్ దగ్గరనే ఉంటున్నాడు. ఈనెల 12వ తేదీన రాత్రి తండ్రి కొడుకులు ఇద్దరు భోంచేసి నిద్రకు ఉపక్రమించారు. మధ్య రాత్రి మేల్కొని చూసేసరికి తండ్రి కనిపించలేదు. ఈ మేరకు దినేష్ కుమార్ తండ్రి కొరకు చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి ఆచూకీ కై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గాజులరామారం పద్మశాలి సంఘం మరింత బలోపేతం

### నవంబర్ 19న పద్మశాలి కార్తీకమాసం వనభోజనాలు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 16 (నినాదం):** రానున్న కాలంలో గాజులరామారం పద్మశాలి సంఘం మరింత బలోపేతం చేయడానికి పార్టీలకతీతంగా కృషి చేస్తామని పలువురు సంఘం నాయకులు అభిప్రా యం వ్యక్తం చేశారు.ఆదివారం జరిగిన గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం కుల బంధువుల సమావేశం గాజులరామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ ఫేస్ 1 రోడ్ నెంబర్ 5లో గల కస్తూరి బాలరాజు సగృహం లో జరిగింది.రాజకీయ పార్టీలకు అతీతంగా గాజులరామారం పద్మశాలి సంఘమును అభివృద్ధి చేయడానికి అందరు కృషి చేయాలనీ కోరారు. అన్ని పార్టీల సహకారం తో ముందుకు సాగాలని సభ్యులు సూచించారు. ఈనెల 19 వతేదీన గాజులరామారం పద్మశాలి సంఘంఆధ్వర్యంలో కార్తీక మాసం వన భోజనాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. రానున్న కాలం లో మార్కొండేయ భవనం తో పాటు మార్కొండేయ ఆలయం ఏర్పాటుకు సంఘం ఆధ్వర్యంలో లో కృషి చేయాలని సభ్యులు సూచించారు.ఈనెల 19 న పద్మశాలి కార్తీకమాసం వనభోజనాల కార్యాక్రమాన్ని పద్మశాలి కుల బంధువులందరు పాల్గొని విజయవంతం చేయాలనీ వారు కోరారు.

# రాజకీయాల కంటే వ్యక్తులు వ్యక్తులు చేసిన కృషి గొప్పది

### రాజకీయాల కంటే వ్యక్తులు చేసిన కృషి గొప్పది

### సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్‌మోహన్ పేరు పెట్టేలా సీఎంకి ఉత్తరం రాస్తా..

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట పట్టణంలోని విక్టరీ చౌరస్తా వద్ద గల పార్క్ ప్రాంగణం లో సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే దివంగత ఆనంతుల మదన్ మోహన్ విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు కెసిఆర్ మంజూరు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాల కు మదన్ మోహన్ పేరు కు పెట్టేలా కృషి చేస్తా. అన్నారు రాజకీయాల కంటే వ్యక్తులు వ్యక్తులు చేసిన కృషి గొప్పది అన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట ఎన్నికలో మదన్ మోహన్ ను గెలిపించారు, మలిదశ ఉద్యమం ఎన్నికల్లో కేసీఆర్ ను గెలిపించారు అని ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని వారు గొప్పగా నడిపారు. అన్నారు సిద్దిపేట కు కేసీఆర్ కు, సిద్దిపేట కు మదన్ మోహన్ కు విడదీయరాని సంబంధం ఉంది. అన్నారు పార్టీలు, రాజకీయాలు శాశ్వతం కాదు.. వ్యక్తులు చేసిన సేవలే శాశ్వతం అని చాటి చెప్పడమే మన సిద్దిపేట విజన్ సిద్దిపేటకు సేవ చేసిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.ఒక రాజకీయ నేతగా కాకుండా ఒక వ్యక్తిగా మదన్ మోహన్ తనదైన శైలిలో సిద్దిపేటకు సేవ చేశారుఅన్నారు తెలంగాణ ఉద్యమంలో మదన్ మోహన్ గారు అనాడు విశేషంగా కృషి చేశారు. అన్నారు ఆ స్ఫూర్తితో కేసీఆర్ ఉద్యమించి ఏకంగా తెలంగాణనే సాకారం చేశారు. అన్నారుసిద్దిపేట మెడికల్ కాలేజీ కి మదన్ మోహన్ పేరు పెట్టేలా సీఎం కి ఉత్తరం రాస్తా అన్నారు ఈ కార్యక్రమం లో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, వరంగల్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం





**సిద్దిపేట( నినాదం):** సిద్దిపేట పట్టణం లోని హౌసింగ్ బోర్డ్ కాలనీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో చివరి కార్తీక శనివారం ,ఏకాదశి తిథి కావడంతో కార్తీక దీపోత్సవము స్త్రీ జాగరణ సమితి అధ్యక్షురాలు లక్కిరెడ్డి విజయ సుబాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హరే కృష్ణ సత్సంగ్ కంచరి బజార్ శ్రీ రంగదాసు తీర్థ ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నగర సంకీర్తన నిర్వహించారు .అనంతరం దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ ప్రసన్న ఆంజనేయులు ఆధ్వర్యంలో దీప పూజను శాస్త్రోక్తంగా గానిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి నీటి బొట్టులో గంగాదేవి కొలువై ఉంటుంది కావున స్థానికంగా గంగాలాలలో గంగను ఆవాహన చేసి ,గంగా హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ పారాయణ సమితి సుమన ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక మంగళహారతులతో గంగా హారతులు ఇచ్చారు. కైలాస విజయ ఆధ్వర్యంలో గోదా పారాయణ గ్రూపు వారు భజన కార్యక్రమాలు నిర్వహించారు. హరే కృష్ణ సత్సంగ్ వారి సంకీర్తనలు భక్తులని అలరించాయి. కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షు రాలు , స్త్రీ జాగరణ సమితి ఉపాధ్యక్షురాలు ఉమా సురేష్ రెడ్డి , కార్యక్రమాన్ని సమన్వయ పరచగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి ప్రసాద వితరణ చేసి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో వికాస తరంగిణి పురుమళ్ళ సుజాత ప్రముఖ నృత్య కళాకారుని భవాని విజయ్ పాల్గొన్నారు.

# కొమ్ము కిషన్ కుటుంబానికి అండగా ఉంటాం

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**సిద్దిపేట (దుబ్బాక) నినాదం:** తెలంగాణ ఉద్యమ కారులు ఘనపూర్ కు చెందిన కొమ్ము కిషన్ అకాల మరణం బాధాకరమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచారం వ్యక్తం చేశారు.. ఘనపూర్ లో ఇటీవల మరణించిన కొమ్ము కిషన్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఘనపూర్ లో ఇటీవల బి ఆర్ ఎస్ నాయకులు యాటెల్లి రాజు తండ్రి మరణించడంతో ఆయనను పరామర్శించారు. ఇటీవల ప్రమాదానికి గురైన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మంగలి యాదగిరిని పరామర్శించారు. ఇటీవల ప్రమాదానికి గురైన సొసైటీ చైర్మన్ కే హరికృష్ణా రెడ్డి ని పరామర్శించారు.. పరామర్శించిన వారిలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, గురువా రెడ్డి, కుర్మ యాదగిరి, గంగనిగల్ల మల్లయ్య, కొమ్ము శరత్, భైరా గౌడ్, అరుణ్ కుమార్, రాజశేఖర్, బాలయ్య,రామస్వామి, రాజు తదితరులు ఉన్నారు.

# శతవర్ష జయంతికి హరీష్‌రావుకు ఆహ్వానం



**సిద్దిపేట(నినాదం):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత వర్ష జయంతి సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి సిద్దిపేట సత్య సాయి బాబా దేవాలయ వారు ఆహ్వానం పలికారు.. ఈ నెల 19 నుండి 23 వరకు జరిగే శత వర్ష జయంతి వేడుకలు సిద్దిపేట సత్య సాయి బాబా దేవాలయం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ ఉత్సవాలకు రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికని స్వామి ప్రసాదాన్ని హరీష్ రావు కి అందజేశారు

### ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణానికి..

# నిధులు మంజూరు చేయండి

### కేంద్ర మంత్రికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి వినతి



**పటాన్ చెరు. నవంబర్. 16(నినాదం):** రాష్టంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని, స్వచ్ విద్యాలయ మిషన్ కింద టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రి సావిత్రి ఠాకూర్ కు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ స్కూల్స్ లో టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, చాలా చోట్ల శిథిలావస్థ చేరుకున్నాయని తెలిపారు. టాయిలెట్స్ లేకపోవడంతో బయటకు వెళ్తే చిన్నారులు పాము కాట్లకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇందులో ముఖ్యంగా పేద ఆడపిల్లలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రతి స్కూల్ లో సామూహిక టాయిలెట్స్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఈ సమస్య మీద కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి తెలిపారు.

# ఎన్టీఆర్ నగర్ అభివృద్ధికి సహకరిస్తా..

### వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 16 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఎన్ టి ఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్,కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ లను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గం సభ్యులను శాలువాలతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్వైజర్ పి . అంజన్ గౌడ్, అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు మిర్జా అజ్మాత్ బైగ్, వీరేష్ గౌడ్,జనరల్ సెక్రటరీ అబ్దుల్ రజాక్, జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్ గౌడ్, షబ్బీరుద్దీన్, శ్రీనివాస్ గుప్తా, సయ్యద్ బారి, ట్రేసరర్ శ్రీనివాస్ గౌడ్, సల్మాన్, ఆర్గనైసింగ్ సెక్రెటరీస్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

### అభివృద్ధి పనులు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి





**కుత్బుల్లాపూర్, నవంబర్ 16(నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి సెంట్రల్ స్కూల్ నుండి జగన్ స్టూడియో వరకు ఉన్న రహదారి పూర్తిగా పాడువటంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. రోడ్లు పాడవడంతో ఆక్సిడెంట్స్ జరుగుతున్నవని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న విషయము కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సీసీ రోడ్, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు నిధులు మంజూరు చేయించారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంతో ఆదివారం 22 వ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమానికి కొలన్ హన్మంత్ రెడ్డి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడా శ్రీనివాసరావు , ఆలేటి శ్రీనివాసరావు , సాంబశివరావు , వీరయ్య, మధు , సత్య , బాల్ రెడ్డి , మల్లేష్ మతం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహమ్మదీయ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా..

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**కాప్రా, నవంబర్ 16 (నినాదం) :** కాప్రా డివిజన్ పరిధిలోని మహమ్మదీయ కాలనీలో రూ.7 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు బద్రుద్దీన్, కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై హేమలతకు ఘన సన్మానం



**మహేశ్వరం, నవంబర్ 16 (నినాదం):** ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో నందు ఆర్మీ అకాడమీ శిక్షణ పొందిన ఎస్ఐలకు శాలువాతో సన్మానించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఎస్సైగా ఉద్యోగాలు సాధించిన సతీష్ రెడ్డి హేమలత ఎస్సైలు ఈరోజు హైదరాబాదులో ఉప్పలచాలబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారి నివాసంలో కృతజ్ఞతలు భావంతో కలవడానికి వచ్చిన సందర్భంగా వాళ్లకి శాలువాతో సన్మానించి ఎస్సై సతీష్ రెడ్డి ఎస్ఐ ఏమనతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు అకాడమీ చైర్మన్ నందు గారు మాజీ జెడ్పిటిసి నరసింహ గారు బుచ్చిబాబు నరేందర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడిగా నేమూరీ మహేష్ గౌడ్



**కాప్రా, నవంబర్ 16 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గా నేమూరీ మహేష్ గౌడ్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం సిరి గార్డెన్ లో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రకటించడం జరిగింది.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



**మహేశ్వరం నవంబర్ 16 (నినాదం):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామ వాస్తవ్యులు తలకొండపల్లి మాజీ ఎంపీపీ శ్రీమతి శ్రీ డప్పు లక్ష్మీదేవి రఘు రాములు దంపతుల కుమార్తె ప్రియాంక, మహేష్ వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాజీ జెడ్పిటిసి నరసింహ బుచ్చిబాబు వంశీ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం)** రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు నాగం తిరుపతి రెడ్డి ఆహ్వానం మేరకు హైదరాబాద్ శంషాబాద్ మై పెయిర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మనస్విని, రంజిత్ సాయిల వివాహానికి ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఖిల్లా ఘనపురం మండలం మానాజిపేట్ గ్రామానికి చెందిన కొల్లి మైబు, వెంకటమ్మ దంపతుల కుమారుడు కొల్లి వెంకటేష్ వివాహ వేడుక మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం)** ఖిల్లా ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బాలీశ్వర్ రెడ్డి మాతృమూర్తి తేనెటి పద్మమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్

**కల్వకుర్తి, నవంబర్ 16 (నినాదం) :** బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం కల్వకుర్తి పట్టణంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ సంఘాల నాయకులు కల్వకుర్తి పట్టణంలోని శివాజీ చౌక్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం బీసీ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం పునరా లోలించాలని అన్నారు. బీసీల కు 42 శాతం రిజర్వేషనలను కచ్చితంగా అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమం కొనసాగిస్తామన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం




**కరీంనగర్ నవంబర్ 16 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ సప్తగిరి కాలనీ ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల సాధనే లక్ష్యంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందన్నారు. జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న డబ్ల్యూజేఐ తెలంగాణలో బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటోందన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం ప్రత్యేక కార్యాచ రణతో ముందుకు సాగుతున్నదని రావికంటి శ్రీనివాస్ వెల్లడించారు. కొన్ని యాజమాన్యాలు జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వడం లేదన్న విషయంపై లేబర్ కమిషన్ అధికారు లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఓ వైపున యూనియన్ నిర్మాణం కోసం కృషి చేస్తూనే మరో వైపున జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్న ఘనత డబ్ల్యూజేఐకే దక్కిందని రావికంటి శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, కార్యదర్శి శివనాథుని ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ పాల్గొన్నారు. బి ఎం ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. అధ్యక్షులుగా, దారం జగన్నాథరెడ్డి(భారత శక్తి), ఉపాధ్యక్షులుగా మొగురం రమేష్, (తెలంగాణ తేజ ఎడిటర్) నర్సరీ కేదారి,(ప్రజాస్థానం దినపత్రిక) ప్రధాన కార్యదర్శిగా,గుడాల శ్రీనివాస్ (దిశ), మహిళ కార్యదర్శులుగా వేముల సుమ (బతుకమ్మ టీవీ) లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రవీందర్ ( ప్రజాసాక్షి), జి రమేష్ (బీఆర్ కె న్యూస్), సంయుక్త కార్యదర్శులుగా కీసర సదానందం (మన తెలంగాణ), డి ఎస్ ప్రసాద్ (ఎడిటర్ తెలంగాణ న్యూస్) బూర్ల వెంకటేష్ (ప్రజా సాక్షి) కోశాధికారిగా చిటుమల్ల మహేందర్ కార్యవర్గ సభ్యులుగా కృష్ణ హరి (తెలుగు ప్రభ) అనుగు శ్రీనివాసరెడ్డి, జి రామకృష్ణ (విజయక్రాంతి), కంది శ్రీనివాస రెడ్డి (వార్త), పి సంతోష్ గౌడ్ (ఆంధ్రప్రభ), జాలి నరేష్, కస్తూరి ప్రభాకర్ (డెస్క్), ఆకుల సంజీవ రావు, గంగం రాజు (ఉదయం), కే రవీంద్ర చారి (జనత), ఎండి రహీముద్దీన్ (స్కై లైన్), సిహెచ్ వెంకటేష్ (నవ జ్యోతి), కే కుమార్ (జనం న్యూస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సంజీవని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జమ్మికుంట, నవంబర్ 16 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో మండలంలోని బిజీ గిరి షరీఫ్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఆదివారం ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో ఫ్రీ హెల్త్ క్యాంప్ ప్రారంభం కాగా, సుమారు 300 మందికి పైగా ప్రజలు హాజరై క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులను సైతం పంపిణీ చేశారు. నిపుణులైన వైద్యులు ప్రజలకు వారి అనారోగ్య సమస్యలపై తగు సూచనలు చేశారు. గోల్డ్ మెడలిస్ట్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఊడుగుల సురేశ్, జనరల్ ల్యాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ఊడుగుల అనిత, గైనకాలజిస్ట్, ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ముషం ప్రణీత, ఎముకలు, కీళ్ల నరములు, కండరాల ప్రత్యేక వైద్య నిపుణులు, జాయింట్ రిప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ ముషం సురేశ్, చాతీ వైద్య నిపుణులు డాక్టర్ కిశోర్ కుమార్ కామిశెట్టి ప్రజలకు హెల్త్ క్యాంప్లో అందుబాటులో ఉండి సేవలందించారు. క్యాంపు విజయవంతం కావడానికి సహకరించిన స్థానిక నిర్వాహకులు, సిబ్బంది తదితరులకు సంజీవని ఆసుపత్రి వారు ధన్యవాదాలు తెలిపారు.





**వైద్యరంగంలో సంజీవని సేవలు అద్భుతం..**

సంజీవని ఆసుపత్రి ప్రారంభించిన పదిమంది మండలం లోని వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎంతో మంది పేదలకు వైద్య సేవలందించారు. వైద్య సేవలతో పేదలకు మందులను కూడా అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. జమ్మికుంటలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు తమకు తోచిన విధంగా నిరుపేదలకు వైద్య సలహాలు ఇస్తూ ఉచిత వైద్యం అందించిన ఘనత సంజీవనికి మాత్రమే దక్కు తుంది. సంజీవని ఆసుపత్రి సేవలను పట్టణ ప్రజలతోపాటు మండల ప్రజలు కూడా అభినందిస్తున్నారు.

### ఆధునిక యంత్రాలతో వ్యవసాయం

## మరింత లాభసాటి : ప్రణవ్

### డ్రోన్ స్ప్రే పై రైతులకు అవగాహన కల్పించాలి

### డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్




**జమ్మికుంట, నవంబర్ 16 (నినాదం):** ఆధునిక కాలంలో రైతులకు డ్రోన్ స్ప్రే పై అవగాహన కల్పించి,వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిదాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డ్రోన్ స్ప్రే వలన కలిగే లాభాలు,రైతుకు ఏ విధంగా వీటి వాడకం వల్ల ఉపయోగం కలుగుతుందో తెలియజేయాలని షాప్ యజమాని కాసర్ల వినయ్ తేజ రెడ్డిని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందనీ,ఇలాంటి ఆధునిక యంత్రాలతో రైతులకు మరింత లాభసాటిగా చేయాలని కోరారు. అనంతరం ప్రణవ్ బాబును శాలువాతో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మండల అధ్యక్షుడు పరశురామారావు అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మోలుగురి సదయ్య గూడెపు సారంగపాణి పుల్లూరి సదానందం నాయకులు రావికంటి రాజు పొన్నగంటి రవి యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారపు మహేష్, తదితరులు పాల్గొన్నారు

### బాధిత కుటుంబానికి

## అండగా నిలిచిన యూత్ కాంగ్రెస్ నేత

### -5వేల ఆర్థిక సహాయం అందించిన మహేష్



**జమ్మికుంట, నవంబర్ 16 ( నినాదం ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల కొత్తపల్లి లోని చెర్రి బేకరీ లో శుక్రవారం రాత్రి11 గంటలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగగా బేకరీ షాపు పూర్తిగా దగ్ధమైనది. ఈ విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శనివారం చెర్రీ బేకరి ని సందర్శించి యాజమాని హనుమండ్ల చంద్రమౌళి పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.. ప్రమాదం జరిగిన తీరు ని అడిగి తెలుసుకున్నారు. సుమారు 6లక్షల నష్టం వాటిలిందని తెలుసుకొని జీవనాధారం కోల్పోయిన వారికి 5000 నగదు అందజేసి వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బేకరీ యజమాని మహేష్ కి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ, బేకరీ ని నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న ఆ కుటుంబానికి మానవత వాదులు అండగా నిలవాలని కోరారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### -వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి



**జమ్మికుంట, నవంబర్ 16 (నినాదం) :** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున వీణవంక మండలంలోని కొండపాక పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే మెరుపు దాడి నిర్వహించి ఏడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆవుల తిరుపతి హెడ్ కానిస్టేబుల్ అశోక్ కానిస్టేబుల్స్ వినీత్ దినేష్ లు పాల్గొన్నారు.

### బిసి రిజర్వేషన్లు

## పార్టీ పరంగా కాకుండా చట్టబద్ధంగా కావాలి





**అంబేద్కర్ నగర్ బీసీ జేఏసీ నాయకులు**

**న్యాయ సాధన దీక్షకు భారీగా తరలివెళ్లిన నాయకులు**

**జవహర్ నగర్, నవంబర్ 16 (నినాదం):** బిసిలకు 42% రిజర్వేషన్లు పార్టీ పరంగా కాకుండా చట్టబద్ధంగా అమలు చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం బిసి జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇందిరా పార్కులో నిర్వహించిన బీసీ ల న్యాయ సాధన దీక్షకు మద్దతుగా, జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ నుండి బిసి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు జై బీసీ, జై జై బీసీ, అంటూ నినాదాలతో భారీ ర్యాలీగా తరలి వెళ్లి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా పరంగా బీసీలు ఎంత మేరకు జనాభా ఉన్నామో, మాకు అంతా వాటా ఇవ్వాల్సిందే... మేము న్యాయపరమైన వాటనే అడుగుతున్నామని... ఇతరులది మాకు ఇవ్వమని అడగడం లేదన్నారు. ఇది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అన్నారు. మా న్యాయపరమైన వాటాను అమలు చేయకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచైనా సాధించుకుంటా మన్నారు. లేనిచో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మారగోని వెంకటేష్ గౌడ్, పంతంగి సిద్దులు యాదవ్, సురేష్ ముదిరాజ్, చాగంటి వెంకటేష్, జ్ఞానేశ్వర్ గౌడ్, బాల నర్సింహా, కొండమడుగు నర్సింహా చారీ, పొలాస సాయి, కిరణ్, రామ కృష్ణ, భాస్కర్ చారీ, బూరుగు కృష్ణ యాదవ్, అశోక్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### డబ్ల్యూ.జె.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొంగలకుమార్ ఎంపిక




**జమ్మికుంట, నవంబర్ 16 (నినాదం):** కరీంనగర్ జిల్లా డబ్ల్యూ జె ఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి జిల్లా నూతన కమిటీ రాష్ట్ర నాయకులు తాడూరి కర్ణాకర్ అధ్యక్షత కమిటీ నియామకం జరిగింది, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ముఖ్య అధ్యక్షులుగా హాజరయ్యారు.జమ్మికుంటకు చెందిన కొంగల కుమార్ డబ్ల్యూ.జె.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. జర్నలిస్ట్ సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ చైతన్యం పెంచుతూ ముందుకు సాగుతున్న కుమార్‌కు ఈ బాధ్యత రావడం నాయకత్వానికి ప్రతిఫలంగా నిలిచింది. ప్రభుత్వానికి , ప్రజల వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు నిరంతరం నిజాన్ని నిర్భయంగా రాస్తూ వారి పరిష్కారం చురుగ్గా నిలిచిన కుమార్‌కి జిల్లా స్థాయి గుర్తింపు,ఆయన నియామకానికి కృషి చేసిన జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) సీనియర్ జర్నలిస్ట్ నర్సిని కేదారి, గౌరవ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రమోద్, అనిల్ దేశాయ్, సత్య నారాయణ జిల్లాలలో అన్ని మండలాల జర్నలిస్టు లు పాల్గొన్నారు.

### తిమ్మాపూర్‌లో షార్ట్ ఫిలింను ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ



**కరీంనగర్, నవంబర్ 16(నినాదం):** తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ నా పెద్ద కొడుకు చాలా మంచోడు షార్ట్ ఫిలిం అనే షార్ట్ ఫిలిం ను క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ వర్మ మాట్లాడుతూ, ఒక మంచి సందేశాత్మక సినిమాను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో దర్శకులు అక్కెన భాస్కర్ ఈ షార్ట్ ఫిలింకు శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఈ సినిమాలో బంధాలను తల్లిదండ్రులు , కొడుకు కోడలు మధ్య అనురాగాలు ఆప్యాయ తలను, బాధ్యతలను తెలియజేసే విధంగా షార్ట్ ఫిలిం ఉంటుం దని చిత్ర దర్శకుడు ఈ సందర్భంగా తెలియజేశారు. తెలియజేశారు. ఈ సినిమాలో నటీనటులు అలేఖ్య , రాధా కిషన్ తెలంగాణ లక్ష్మి పెద్ద , సర్వర్ బై తిరుపతి, సమరసింహారెడ్డి నందు తదితరులు నటిస్తున్నారు

## డయాబెటిక్ అవేర్‌నెస్ మంత్




**కోరుట్ల, నవంబర్ 16:** డయాబెటిక్ అవేర్‌నెస్ మంత్ పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో నంది చౌక్ నుండి బస్టాండ్ వరకు 2కే రన్ కోరుట్ల లయన్స్ క్లబ్ విజయవంతం గా నిర్వహించింది. పట్టణ ప్రజలు, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 80 మంది లయన్స్ క్లబ్ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ యువకులురన్‌లో పరిగెత్తి ఆరోగ్య చైతన్యాన్ని పెంచడంలో భాగమయ్యారు. రన్‌లో పాల్గొన్న వారికి గుర్తుగా లయన్స్ క్లబ్ పక్షాన టీ-షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ లయన్ గుంటుక సురేష్, జోనల్ చైర్మన్ లయన్ అజయేంద్ర రావు, పీఆర్వోలు లయన్ ఆడెపు మధు, లయన్ అల్లాడి ప్రవీణ్, లయన్ పోతని ప్రవీణ్,డిస్ట్రిక్ట్ చీఫ్ కోఆర్డినేటర్ లయన్ మంచాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ యువత ఆరోగ్య చైతన్యంలో ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి పీఎస్ టీ ఎస్ టీం సభ్యులు,ప్రజలు అభినందనలు తెలిపారు.కోరుట్ల లయన్స్ క్లబ్ తరఫున పట్టణ ఆరోగ్యానికి తోడ్పడే ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

### మంత్రి పొన్నంను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోల సంఘ నాయకులు



**కరీంనగర్, నవంబర్ 16(నినాదం)** హుస్నాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడిన సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.ఈ పవిత్ర కార్యక్రమానికి మంత్రి ప్రత్యేక ఆహ్వానం మేరకు టీఎన్జీవోల సంఘం ప్రతినిధుల బృందం హాజరై, మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. మంత్రి పై సత్యనారాయణ స్వామి వారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని సంఘం తరపున ఆకాంక్షించారు., ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు మంత్రి కి టీఎన్జీవోల సంఘం హర్షపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్షణ్ రావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, భగవాన్ రెడ్డి, పవన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

### బిల్లుకు చట్ట బద్ధత కల్పించేలా

## కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి

### -బీసీ జేఏసి న్యాయ సాధన దీక్ష

### -జేఏసీ నేతలు ఆది మల్లేశం, నర్సింగోజు శ్రీనివాస్




**కరీంనగర్, నవంబర్ 16(నినాదం):** ఆదివారం రోజున కలెక్టరేట్ వద్ద బీసీ జేఏసీ రాష్ట్ర చెర్మన్, రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని కోరుతూ, కరీంనగర్ జిల్లా సచివాలయం ఎదుట బీసీ జాక్ న్యాయ సాధన దీక్షను బీసీ జేఏసీ నేతలు చేపట్టారు.ఈ సందర్భంగా జేఏసీ నేతలు ఆది మల్లేశం, నాగుల కనుకయ్య, నర్సింగోజు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.పార్లమెంటులో సమావేశాలలో మొత్తం కాంగ్రెస్ ఎంపీలు 42 శాతం రిజర్వేషన్లు అంశం పైన చర్చ జరపాలని,బిల్లు ఆమోదం పొందేలా చూడాలని, రాజ్యాంగ సవరణ చేసి బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి బిల్లుకు చట్ట బద్ధత కల్పించేలా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.42 శాతం బీసీ రిజర్వేషన్లు చట్ట బద్ధంగా అమలు అయిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని,లేకుంటే బీసీ జేఏసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బీసీ జాక్ నాయకులు జీఎస్ ఆనంద్,ఉమా మహేశ్వర్, గున్నాల కన్నాంబ, మహేష్, బాబన్న, అంజద్,నల్లగోని శ్రీనివాస్, నితిన్, మహేందర్ పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న మాజీ కౌన్సిలర్





**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని రవి**

**జమ్మికుంట, నవంబర్ 16 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని 24 వ వార్డులో గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో నూతనంగా చేపడుతున్న ఒక ప్రైవేట్ కంపెనీ సెల్ టవర్ ను అడ్డుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి. ఈ సందర్భంగా సాయిని రవి మాట్లాడుతూ, 24వ వార్డు పరిధిలో ఇప్పటికే రెండు సెల్ఫోన్ టవర్లు ఉన్నాయనీ అదనంగా మరొక టవర్ నిర్మాణం చేపట్టడం సరికాదని అన్నారు. ఒక కిలోమీటర్ పరిధి లోపల ఇప్పటికే రెండు సెల్ టవర్లు ఉండగా కేవలం 50 మీటర్ల డిస్టెన్స్ లో మరొక సెల్ టవర్ నిర్మాణానికి ఫంక్షన్ హాల్ యజమాని అనుమతి ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. డబ్బుల కోసం పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని ఇప్పటికే టవర్ల నుండి వెలబడుతున్న రేడియేషన్తో వృద్ధులు పిల్లలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ టవర్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. వాతావరణం లో వచ్చిన మార్పులతో ఇప్పటికే ప్రజలు వివిధ రోగాల బారిన పడుతుంటే కొత్తగా టవర్లు నిర్మించి దానితో వచ్చే రేడియేషన్ ప్రభావంతో ప్రజలు మరింత అనారోగ్యానికి గురవుతారని ప్రజల సంక్షేమం కోసం ఈ టవర్ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నట్లు సాయిని రవి పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాజీ కౌన్సిలర్ పిట్టల రమేష్ పుతాటి తిరుపతి తో పాటు కాలనీవాసులు ఎండి సర్వర్ వీర్ల అఖిల్ కుమ్మరి శ్యామ్ రాజేష్ పాల్గొన్నారు.

### చేయూత వారి పెళ్లికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం)** వనపర్తి మండలం చిట్యాల సమీపంలో ఉన్న చేయూత అనాథాశ్రమంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. మాధవి, సందీప్ రెడ్డి నూతన వధూవరులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

## శిరీష జ్యువెలరీ షాప్‌ను ప్రారంభించిన

# మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**- గోల్డ్ షాప్ లకు నిలయంగా మారిన రామ విలాస్ బజార్**



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 15(నినాదం న్యూస్ ):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లోని రామ విలాస్ బజార్ లో ప్రోప్రేటర్ మాలి అన్నమ్మ ప్రతాప్ సింగ్ దంపతుల శిరీష జ్యువెలరీ షాప్ ను డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డిఎస్ రెడ్యా నాయక్,గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రారంభించారు.మరిపెడ మున్సి పాలిటీ వ్యాపార రంగంలో దూసుకుపోతుందని వారు అన్నారు.మరిపెడ మండలంలోని రామ విలాస్ బజార్ గోల్డ్ షాపులకు నిలయంగా మారిందని ఇక్కడి ప్రజానికం అంటున్నారన్నారు.కష్టమర్లకు నమ్మకం కలిగే విధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నప్పుడే ఆర్థికంగా ఎదగగలుగుతామన్నారు.గోల్డ్ షాప్ ప్రారంభంకు విచ్చేసిన అతిధులకు ఘనంగా సత్కరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ వెంకన్న,జరుపుల కాలు నాయక్, పాంగోత్ వేంకన్నా,జాటోత్ బాలాజీ, పేపర్ శ్రీను,కేలోత్ వస్రం,బాలాజీ, కుటుంబ సభ్యులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్ బాబు

**- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్**



**మల్హర్ నవంబర్ 5(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడితెల రాజయ్య స్వరూప, తనయుడు కుమార స్వామి నవ్యశ్రీ వివాహ మహో త్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఐటీ పరిశ్ర మల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, తాడిచెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు రమేష్, తిర్రి సమ్మయ్య, కుంట సదానందం, మేనం సతీష్ , రావుల ఆంజనేయులు, మేనం శ్రీనివాస్, ఆకుల రాకేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండ్లూరి జంటకు తనుగుల దీవెన

**హైదరాబాద్ (నినాదం):** నూతన వధూవరులను టీవై జెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ , డాక్టర్ తను గుల జితేం దర్ రావు అశీర్వా దించారు.తమ కలల సౌదాలను నిర్మించుకోవాలని ఎన్నో కలలు కన్నా వరుడు సాయి కిషన్ ( కీర్తిశేషులు గండ్లూరి రంగారా వు, ఉమామ హేశ్వరి కుమారుడు ) వధువు లక్ష్మి మేఘన ( చెరువు మల్లికార్జున శర్మ శ్రీమతి మంజుల పుత్రిక) జంట వేద బ్రాహ్మణోత్తముల మంత్రోచ్ఛరణల మధ్య ఏకమై తమ నూతన దాంపత్య జీవితానికి ముఖ్యమైన మూడుముళ్ల బంధానికి నిర్ణయించిన సమయం 2025 నవంబర్ 15 న శనివారం ఉదయం 10 గం,13 నిమిషాలకు ము హూర్తం ఖరారు చేశారు. ఆ బ్రహ్మ ముహూర్తాన హైదరాబాద్ నగర పరిధి జిల్లెలగూ డలోని హెూటల్ స్వాగత్ గ్రాండ్ కన్వెన్షన్ భాస్కర హాల్లో ఘనంగా జరిగిన వివాహ మహెూత్సవ వేడుకకు టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ , డాక్టర్ తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**మునుగోడు నవంబర్ 16 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. చండూరు మండలం ఉడతల పెల్లి లోని విజిఎల్ గార్డెన్ లో చండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి సోదరుడి కుమారుడి రిసెప్షన్ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కోటయ్య గూడెం మాదన్న చెరువును చెరువు కట్టను గ్రామ ప్రజలు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మార్పీ నుండి ఉదయ సముద్రం వరకు వచ్చే ఎస్ఎల్బీసీ కెనాల్ పై కురంపల్లి వద్ద మోటర్‌ని ఏర్పాటు చేసి నీటిని లిఫ్టు చేసినట్లయితే మాదన్న చెరువును నింపవచ్చని ఆ చెరువు నిండితే ఉడతలపల్లి చెరువు తో పాటు కష్టాల గ్రామానికి చెందిన, భూ ములు మొత్తం సస్య శ్యామలగా మారుతాయి అని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో గుండ్రపల్లి గ్రామం నుండి చండూరు పట్టణానికి త్రాగు నీటిని అందించడానికి ఏర్పాటు చేసిన, పైప్ లైన్ వృధాగా ఉన్నదని కురంపల్లి వద్ద ఒక మోటర్ ను ఏర్పాటు చేసి. ఆ పైపులైను కి కనెక్షన్ చేసినట్లయితే చాలా తక్కువ ఖర్చుతో మాదన్న గూడెం చెరువును నింపే అవకాశాలు ఉన్నాయని ఈ విషయాలను పరిశీలించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా మాదన్న చెరువు పై దృష్టి సారిస్తానని అన్నారు. చండూరు మండలం తాస్కాంత గూడెంలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో, పాల్గొన్నారు. తాస్కాని గూడానికి చెందీన షేక్ లతీఫ్ మున్నాబి దంపతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పాటు తన సొంత నిధులను కొంత సమకూర్చుకొని ఇంటిని పూర్తి చేసుకున్నాడు షేక్ లతీఫ్.. నియోజకవర్గంలోనే మొట్ట మొదట ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో, గృహ నిర్మాణ శాఖ అధికారులు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, చండూరు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. మునుగోడు పట్టణంలోని చౌటుప్పల్ రోడ్డులో శ్రీ వెంకటేశ్వర అసోసియేషన్స్ బిల్డింగ్, డిజైనింగ్ మరియు ల్యాండ్ సర్వే కార్యాలయాన్ని ప్రారంభించారు.



## రిటైర్డు ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించడంలో ప్రభుత్వం పక్షపాతం

**-టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ. ఖాదర్ షాష**



**వనపర్తి ప్రతినిధి నవంబర్ 16 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డు ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించకుండా పక్షపాత ధోరణి అవలంబిస్తున్నదని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఖాదర్ షాష అన్నారు. ఆదివారం పెన్షనర్ల సమస్యపై ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2024 నుండి సుమారు పదివేల మందికి పైగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు 20 నెలలు గడిచినప్పటికీ వీరు దాచుకున్న డబ్బులు చెల్లించకపోవడం వల్ల ఆవేదనకు గురయ్యారని చెప్పారు. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40 మంది చనిపోయారని, ఉమ్మడి మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాకు సంబంధించిన రిటైరైన ప్రధానోపాధ్యాయులు సిలువేరు సత్యనారాయణ మతిస్థిమితం లేక తప్పిపోయి ఐదు నెలలు అవుతున్నదని ఆయన గుర్తు చేశారు. ఐదు సంవత్సరాలు పనిచేసిన ప్రజాప్రతినిధులు ఒకటి, రెండు, మూడు పెన్షన్లు టంచనుగా పొందుతున్నారని, 35 సంవత్సరాలు సేవలందించిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు వారు దాచుకున్న డబ్బులు తిరిగి ఇవ్వటానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యమని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే డిఏలు పెండింగు, పిఆర్సి ఊసే లేదు, మెడికల్ బిల్లులు రావు, ఈ హెచ్ ఎస్ స్కీం లేదని ఆయన ఆరోపించారు. ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలు పెరగకముందే వెంటనే ప్రభుత్వం స్పందించి 2024 ఏప్రిల్ నుండి నేటి వరకు రిటైర్మెంట్ అయిన పెన్షనర్లందరికి వారికి రావలసిన బెనిఫిట్స్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రజా ప్రభుత్వాన్ని ఆయన కోరారు

## నేడు మిర్యాలగూడలో మంత్రుల పర్యటన



**మిర్యాలగూడ నవంబర్ (నినాదం):-** మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్ర మాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు పౌర సరఫరాల శాఖ, నీటి పారు దల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవన నిర్మాణల శాఖ, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల పర్యటన ఏర్పాట్లనుజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ మాట్లాడుతూ మంత్రులు ఉదయం 9:30 నిమిషాలకు హెలి ప్యాడ్ ల్యాండ్ దిగుతారని అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వపల్లి శివారులో శెట్టిపాలెం నుంచి అవంతిపురం వరకు నిర్మిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.అనంతరం ఈదులగూడ బైపాస్ రోడ్డు సమీపంలో కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన బిల్డింగ్ ప్రారంభిస్తారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల అదనంగా నిర్మించిన నూతన భవనం ప్రారంభిస్తారు.పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో 75 కోట్ల 25 లక్షలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యాక్రమాల శంకుస్థాపన ఫలకాలు ప్రారంభిస్తారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాధ కార్యక్రమం లో పాల్గొంటారు.అనంతరం 12:30 నిమిషాలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పాల్గొంటారని తెలిపారు.

## ఆలయంలో బోర్ వేయించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు భక్తుల విప్లవ కుమార్



**మునుగోడు నవంబర్ 16 (నినాదం) :** మునుగోడు నియోజక వర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం. వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో, అయ్యప్ప స్వాములు,మరియు,భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో వేయించారు. అలాగే దేవాలయం ముందు షెడ్డుకు విరాళంగా ధనరూపేన సహకారం అందించారు. అందించినందుకు దేవాల య కమిటీ సభ్యులు ప్రత్యేక సన్మాన కార్యక్రమం చేశారు.సన్మాన కార్యక్రమం లో, దేవాలయ అధ్యక్షులు నాగిల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి ఎలుక రాజు, నాగరాజు,ఉపాధ్యక్షులు. ఉష్కాగుల శ్రీనివాస్ గౌడ్, తోర్పునూరి నరసింహా గౌడ్, గట్టు పవన్, నక్కెరగంటి శ్రీశైలం, చెవగోని మహేష్ గౌడ్, ఉదరి యాదయ్య, జక్కర్తి శేఖర్,ఉదరి మారయ్య, దేవాలయ గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్, సలహాదారులు అన్నమోని గోవిందరాజు, ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ. పి. సంతోష్ కుమార్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లో పాల్గొన్న మాజీ ఎంపీపీ

**చింతలపల్లి మలహాల్ రావు**



**మల్హర్ నవంబర్ 15 (నినాదం):** గుంటూరులో ఐ టి సి వెల్కమ్ హెూటల్ లో జరుగుతున్న సుగంధ ద్రవ్యాల జాతీయ సెమినార్ లో పెద్ద తూండ్ల ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ల నుండి దీనిలో పాల్గొన్నా రైతులు చింతలపల్లి మలహాల్ రావు బండారి నర్సింగరావు భోగి వినోద్ కుమార్ బండారి రఘుపతి నేషనల్ స్పైసెస్ బోర్డు అధికారులు ఎన్జీవోస్ నెంబర్లు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఎఫ్ పి ఓ రైతులు దేశంలోని సుగంధ ద్రవ్యాలు పండించే రాష్ట్రాల అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది

## త్రయథ్లాన్‌లో జడ్పీ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

**రాష్ట్ర స్థాయికి హారిక, మహాలక్ష్మి, అక్షిత ఎంపిక**



**నల్లబెల్లి, నవంబర్ 16 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న కేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ జిల్లాస్థాయి టాలెంట్ పోటీలలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభతో మెరిశారు. అమ్మాయిలను అథ్లెటిక్స్ వైపు మళ్లించి భవిష్యత్ ఒలింపియన్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టాలెంట్ సెర్చ్ పోటీల్లో అండర్-14 త్రయథ్లాన్ విభాగం అత్యంత ప్రతిష్టా త్మకంగా సాగింది.పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శంకరయ్య మార్గదర్శకత్వంలో పోటీలకు సిద్ధమైన హారిక, మహాలక్ష్మి, అక్షితలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, పోరాట పటిమలను ప్రదర్శిస్తూ వరు సగా బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించాయి. ఈ ముగ్గురు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం దక్కించుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం పాఠశాల మొత్తాన్ని సంతోషభరితులను చేసింది.త్రయథ్లాన్‌లో పరుగులు, జంపులు, త్రో ఈవెంట్లలో విద్యార్థినులు చూపించిన పట్టుదల, ప్రతిభ పోటీలను వీక్షించిన అధికారులను ఆకట్టుకున్నాయి. చిన్న వయస్సులోనే ఇంత అద్భుతమైన శారీరక సామర్థ్యం కనబరచడం ప్రశంసనీయం అని క్రీడాధికారులు అభినందిం చినట్లు సమాచారం.విజయంపై స్పందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత మాట్లాడుతు మా పాఠశాల అమ్మాయిలు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుశారీరక శిక్షకుడు శంకరయ్య కృషి కారణంగానే ఈ ఫలితం సాధ్యమైందిఅని తెలిపారు. ఉపాధ్యాయుడు గిన్నా రపు బుచ్చన్న మాట్లాడుతు,అమ్మాయిల క్రమశిక్షణ, రోజువారీ కఠిన సాధన ఈ విజయానికి మూలం. రాష్ట్ర స్థాయిలో కూడా మా విద్యార్థినులు మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని నమ్మకం అన్నారు.గ్రామస్థులు, తల్లిదండ్రులు విద్యార్థినులను ఘనంగా అభినందించి, రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచేలా శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ జెడ్పిటిసికి మాతృవియోగం

**-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం):** ఖిల్లా ఘణపురం మండలం సోలిపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, సింగిల్ విండో మాజీ చైర్మన్ తేనేటి రవీందర్ రెడ్డి మాతృమూర్తి పద్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి పద్మమ్మ మృతదేహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఖిల్లా ఘణపురం సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, వెంకట్రావు, గంజాయి రమేష్, మాజీ ఎంపిటీసీ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ సతీష్, ఆగారం ప్రకాష్, శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు


## బీసీల న్యాయసాధన దీక్ష విజయవంతం


**-తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ నవంబర్ 16( నినాదం):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం మిర్యాలగూడ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీల న్యాయ సాధన దీక్షను నిర్వహించిన బి సి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కు చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు బీసీలను అణిచివేస్తున్న రాజకీయ పార్టీలకు త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్న కొంత మంది అగ్రవర్ణాలకు తగిన బుద్ధి చెప్పి రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి... కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , తమ్మడ బోయిన అర్జున్ , ఎండి సలీం , పగిడి రామలింగ యాదవ్, దశరథ్ నాయక్, పోలగానివెంకటేష్ గౌడ్, జక్క నాగేశ్వరరావు, సిద్ధం రాజు, బోయపల్లి రవీందర్ గౌడ్, ఉపేందర్, ఎర్రవెల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

# బాల సదనంకు విద్యార్థినులు వెళ్లేదెట్లా...?




**-వర్షం పడితే రోడ్డంతా బురదే..!**

**-అధికారులు జర స్పందించాలి మరి**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట సమీపంలోని మెడికల్ కళాశాల ఎదురుగా బాల సదనము ఉంది. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలసదనంలో అనాధ పిల్లలు, విడిచిపెట్టిన పిల్లలు, దుర్భర పిల్లలకు ఆశ్రయం కల్పించేందుకు బాధ బాలసదనం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉంటున్న విద్యార్థినిలకు ఉచిత భోజనం, వసతి, విద్య ఏర్పాటు చేశారు. ఇక్కడ నివాసం ఉంటున్న విద్యార్థినిలు చదువుకునేందుకు వనపర్తి పట్టణంలోని మర్రికుంట ప్రభుత్వ పాఠశాలకు ఆటోలో వెళ్లి వస్తుంటారు. మెడికల్ కళాశాల ముందు రోడ్డు నుండి బాలసదనము వరకు ఉన్న రోడ్డు కాలువలో ఉండడంతో ఎప్పుడూ నీళ్లు ప్రవహిస్తూ బురదగా మారింది. వర్షాకాలం వస్తే చాలు కాళ్లు ఎత్తి కాలు పెట్టే వీలులేని పరిస్థితిలో రోడ్డు ఉంది. బాలసదనంకు విద్యార్థినిలు, ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. బాలసదనం పక్కనే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయం కూడా ఉంది. లక్షలు వెచ్చించి బాలసదనము నిర్మించిన రోడ్డు బాగా లేకపోవడంతో నిత్యం విద్యార్థినిలు, సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. బాలసదనం వెళ్లే రోడ్డులో చిన్నపాటి కల్వర్టు ఏర్పాటు చేస్తే ఎంత వర్షం వచ్చినా విద్యార్థులకు, వాహనాలకు ఇబ్బంది ఉండదని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టి విద్యార్థినులకు, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## చేయూత అనాధాశ్రమానికి రూ.6 లక్షల వాహనం ఎమ్మెల్యే వితరణ



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల చేయూత అనాధాశ్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తమ తల్లిదండ్రులైన కీర్తిశేషులు సాయి రెడ్డి, వెంకటమ్మల జ్ఞాపకార్థం రూ.6 లక్షల విలువ గల వాహనాన్ని వితరణ చేశారు.కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకోని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే తన గొప్ప మనసును చాటుకున్నారని చేయూత అనాధాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.చేయూత అనాధాశ్రమం నుంచి గ్రామాలలోని అనాధ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు ఈ వాహనాన్ని ఉపయోగించనున్నట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి సాయం



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం) :** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోల్కెపహాడ్ గ్రామానికి చెందిన బుసాపాకుల గిరమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది.ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మంద సత్యశీలారెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు


## ఐఎంఏ ఆధ్వర్యంలో హిమోఫిలియాపై అవగాహన




**కరీంనగర్, నవంబర్ 16(నినాదం):** కరీంనగర్ ఐఎంఏ, హాల్‌లో హిమోఫిలియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హెచ్ ఐఎఫ్ తో కలిసి హిమోఫిలియా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. రక్తస్రావం జరిగినప్పుడు లోపభూయిష్ట కారకాన్ని భర్తీ చేయాల్సిన అవసరం ఉన్న పిల్లలతో సహా దాదాపు 70 మంది రోగులతో సంభాషించారు,సిటీ ఆసుపత్రిలోని డాక్టర్ వెంకటరెడ్డి చికిత్సా కేంద్రంలో ఉచితంగా రక్తమార్పిడి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆదర్శ ఆసుపత్రులు, మీనాక్షి ఆసుపత్రులు కూడా వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చాయి. రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ రామ్‌కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన భారీ అవగాహన శిబిరాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమం లో ఐఎంఏ జిల్లా అధ్యక్షులు ఆకుల శైలజ, వివిధ డాక్టర్స్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 26న బహిరంగ సభను జయప్రదం చేయండి

### పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



**మహేశ్వరం నవంబర్ 16( నినాదం):** మహేశ్వరం నియోజకవర్గం సిపిఐ కార్యాలయంలో మహేశ్వరం కందుకూరు మండలాల కౌన్సిల్ సభ్యుల సమావేశం నియోజకవర్గ కార్యదర్శి దత్తు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పానుగంటి పర్వతాలు హాజరై మాట్లాడుతూ భారత గడ్డ పైన 1925 డిసెంబర్ 26.న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక కర్షక శ్రేయస్సు కోసం సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన పార్టీయే భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో భూ పోరాటాలు ఎంతోమంది ప్రాణ త్యాగాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన కొనియాడారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని పార్టీ శ్రేణులు కార్మికులు కర్షకులు రైతులు పార్టీ శ్రేయోభిలాషులు పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దత్తు నాయక్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం లో సరూర్నగర్ బాలాపూర్, కందుకూరు మహేశ్వర%శ% మండలాలలో జీపు జాతను నిర్వహించి భారత కమ్యూనిస్టు పార్టీ తెలియజేయడం కోసం కార్యకర్తలు నడుము బిగించి గడపగడపకు ప్రచారం చేయాలని తెలిపారు

# సామినేని హంతకుల తేల్చేవరకూ పోరాటం

**19న కాంగ్రెస్, బీజేపేతర పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం**

**ప్రజాస్వామ్యవాదులతో కలిసి నిరసన కార్యక్రమాలు**

**పోలీసు కార్యాలయాల ముట్టడికి కార్యాచరణ**

**డిప్యూటీ సీఎం భట్టీ ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు**




**ఖమ్మం, నవంబర్ 16(నినాదం):** సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతు సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష, కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు తెలిపారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపేతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీనికి ప్రజాస్వామ్య, ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని, నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. సామినేని హత్య కేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అఖిలపక్షాలు, ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు.

**కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణ.**

సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు. హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేసి.. రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయి? ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఆర్థిక సమస్యలు ఏమున్నాయి?.... రామారావు కుమారులు, కుమార్తె, మనవళ్లు, మనవరాళ్లు వాళ్లు చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో వారికి శత్రువులు ఎవరున్నారు? అని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేరస్తులు ఫలానా వాళ్లు అంటే వాళ్లను విచారించకపోగా, హత్య జరిగిన రోజు ఆ గ్రామ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రెస్మీట్లు పెట్టి ఏ తప్పుడు ఆరోపణలైతే చేశారో ఆ ప్రచారాలకు అనుగుణంగా పోలీసు విచారణ సాగుతోందన్నారు. ఇలా ఎన్ని రోజులు పోలీసు విచారణ సాగించినా దోషులు తేలే పరిస్థితి లేదన్నారు. ఇదీ రాజకీయ హత్య అంటే పోలీసు కమిషనర్ ఏమాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లా అత్యున్నతమైన పోలీసు అధికారే ఇలా ఉన్నారంటే ఏ మేరకు అధికార పార్టీ ఒత్తిడి పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ హత్య వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎవరంటే... వారి పైనే పోలీసు కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ రూపంలో విచారణ కొనసాగితే సభ్యసమాజం, ప్రజాస్వామ్యం ఏమవుతుందని ప్రశ్నించారు. తాము చేసిన నేరాన్ని తప్పించుకోవటం కోసం చేసే ప్రచారాన్ని నమ్మి విచారణ సాగిస్తే దోషులను ఎప్పటికీ పట్టుకోలేదని తాము సీపీకి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికీ విచారించే పద్ధతిలో మార్పురాలేదన్నారు. తాము పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పెడదామని భావించే వ్యక్తిని, తమ పార్టీ పూర్తికాలం కార్యకర్తను, తమ పార్టీకి చెందిన రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేశు విచారణకు రమ్మని మధిర సీఐ ఫోన్ చేయటాన్ని బట్టి విచారణ ఎంత పక్కదోవ పట్టేలా వెళుతుందో అర్థం చేసుకోవచ్చని విశ్లేషించారు. నేరస్తుల అరెస్ట్ చేసేదాకా ఉద్యమం. ఈ సమస్యను ఇలా వదలకుండా నేరస్తులను అరెస్ట్ చేసే దాకా ఉద్యమించాలని నిర్ణయించుకున్నామని సుదర్శన్రావు అన్నారు. దీనిలో భాగంగానే 19న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఆందోళనలు, పోలీసు కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. అజాతశత్రువు, మచ్చలేని మనిషి రామారావు హత్యపై సమాజమంతా స్పందించాలన్నారు. ఈ హత్యాకాండను నిరసిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## భీమన్న గుట్టను కాపాడాలని ఈటెల రాజేందర్‌కి వినతి



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 16.(నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలో అన్యాక్రాంతమవుతున్న భీమన్న గుట్టను కాపాడాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు ముదిరాజ్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఆకస్మిక పర్యటనలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఎంపీ ఈటల రాజేందర్ గారిని కలిసి ఎన్నో ఏళ్లుగా భీమన్న గుట్టపై పండ్ల చెట్ల పెంపకం చేస్తూ జీవనోపాధి జీవనోపాధి గడుపుతున్నామని మరియు భీమన్న గుట్ట వద్ద ముదిరాజుల ఆరాధ్య దైవం అయిన ముదిరాజులు కొలిచే భీమన్న దేవుడి గుడి ఉన్నదని, ముదిరాజుల సెంటిమెంట్ కు సంబంధించిన విషయం కాబట్టి భీమన్న గుట్ట ఆక్రమణకు గురవుతోందని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ముదిరాజ్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు వాపోయారు. ఈ విషయమై ఈటెల రాజేందర్ కి వినతిపత్రం సమర్పిస్తూ న్యాయం చేయవలసిందిగా అర్థించారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ, సంబంధిత మంత్రి తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ముదిరాజ్ కోరు కమిటీ నాయకులు పాల్గొనడం జరిగింది .

### ఆలయ పున ప్రతిష్ఠ

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెఎల్‌పి నేత



**నిర్మల్ ప్రతినిధి,( దిలావర్పూర్) నవంబర్ 16.(నినాదం):** దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ దేవాలయం, మరియు పెద్ద పోచమ్మ దేవాలయాల పునః ప్రతిష్టాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అం దజేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, విడిసి సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

# సహాయకులు లేకుండా నడుస్తున్న బడి బస్సులు




**ధర్మారం నవంబర్ 14 (నినాదం) :** మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో నడుస్తున్న బస్సులకు సహాయకు(క్లీనర్) లు లేకుండా గ్రామాలలో నడిపిస్తున్నారు దీని వలన చిన్న పిల్లలు బస్సును ఎక్కేటప్పుడు దిగేటప్పుడు చాలా ఇబ్బందులు గురవుతూన్నారు. ప్రతి బస్సుకు డ్రైవర్ ఎంత ముఖ్యమో సహాయకుడు కూడా అంతే ముఖ్యం అని నిబంధనలు ఉన్న పాఠశాల యజమాన్యాలు ఈ విషయాన్ని పట్టించుకోకుండా వారి యొక్క ఖర్చులను మిగిల్చుకోవడానికి అనగా కాసులకు కక్కుర్తి పడి విద్యార్థుల ప్రాణాలతోని చెలగాటమాడుతున్నారని వాదనలు వ్యక్తమవుతున్నాయి. అయితే రవాణా శాఖ అధికారులు సహాయకులను నియమించుకోవాలని, నిబంధనలు ఉన్న వారిని నియమించ కుండా, అడిగినప్పుడు మాత్రం చూపించుకు నేందుకు కొంతమందిని మాత్రమే పాఠశాలల యజమాన్యాలు నియమించుకొని కాలం వెల్ల దీస్తూన్నారు. ఏదైనా బస్సు ప్రమాదం జరిగిన ప్పుడు మాత్రం అధికారులు హడావుడి చేస్తూ మిగతా రోజులలో కన్నెత్తి చూడకుండా చూసి, చూడనట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అనుకుంటున్నారు. బస్సులకు ఉండాల్సిన కనీస సౌకర్యాలు కూడా ఉండటం లేదని వారి బ్యాగులు భుజాలపై వేసుకొని బస్సు ఎక్కాలంటే, దిగాలన్న చిన్న పిల్లలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అలాగే కొన్ని రూట్లల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని బస్సులు నడుపుతున్నారనిఆరోపణలు వినిపిస్తున్నాయి.

**టాటా ఏస్‌తో విద్యార్థులను తరలిస్తున్నారు**

మండల కేంద్రంలో ఉన్న ఓ ప్రైవేటు ప్రైమరీ పాఠశాలలో పూర్తిగా టాటా ఏసీ వాహనాలతోనే విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకొని, నడిపిస్తున్నారు. ఈ విషయంలో రమణ శాఖ అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి నడుస్తున్న ఈ తతంగాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు మేల్కొని పాఠశాల బస్సుల పైన శ్రద్ధ పెట్టి విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించే విధంగా అలాగే ఏదైనా ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కేసు ఫైల్ చేసి అరెస్టుకు ఆలస్యం ఎందుకు...?

**ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా, దాడులు చేస్తారా..?**

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మాతాంగి రేవంత్ మహారాజ్**




**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 16 (నినాదం):** బైడోవర్,రౌడీ షీట్ ఉన్న వ్యక్తి పై కేసు నమోదై ఆరు లు గడిచిన అరెస్టు చేయకపోవడానికి కారణం ఏంటి? ఇది ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమేనని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మాతాంగి రేవంత్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గోదావరి ఖనిలోని విటల్ నగర్ లో నిబంధన విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపును అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి, మూసివేయిం చినందుకు కక్షతో ఈనెల నవంబర్ 11 మంగళ వారం రాత్రి 11గంటలకు రంజిత్ అనే వ్యక్తి ధర్మసమాజ్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కనకం గణేష్ మహారాజ్ పై దాడి చేసి ప్రాణాలు తీసేందుకు ప్రయత్నించాడన్నారు. ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తానని రౌడీ షీట్, బైండోవర్ కేసులు ఉన్నా రంజిత్ బహిరంగనే హెచ్చరికలు జారీచేసిన కూడా పోలీసులు పట్టించుకోవడంలేదని మండి పడ్డారు. అతడి పై ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసు నమోదయ్యా ఆరు రోజులు గడిచాయి. ఎమ్మెల్యే అనుచరుడు అయినందుకే పోలీసులు అతడిని అరెస్టు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల్లో అతడి అరెస్ట్ చేయకపోతే ధర్మ సమాజ పార్టీ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావే శంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ,జేఏసీ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి జైకర్ బాబు,జిల్లా ప్రచార కమిటీ నాయకులు ఎదుల్ల శంకరయ్య మహారాజ్, సుల్తానా బాద్ మండల అధ్యక్షులు అవునూరి సతీష్ కూమర్ మహారాజ్,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు ఆషాడం ముఖేష్ మహారాజ్,ఆరెపల్లి లక్ష్మణ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కంకాలమ్మ జాతరకు పోటెత్తిన జనం





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 16(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కంకలమ్మ కేతేశ్వరస్వామి 21వ మహా జాతరకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం ప్రారంభమైన జాతరకు ఆదివారం జిల్లాతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కంకలమ్మ కేతేశ్వరులకు మొక్కులు చెల్లించుకున్నారు. మేదరి సంఘస్తుల సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.
అమ్మవారికి టీటీడీ ప్రతినిధులు పట్టువస్త్రాలను సమర్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కంకలమ్మ గుట్ట జనసంద్రంగా మారింది. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాల్లో మహిళలు, యువతులు కొనుగోళ్లు చేస్తూ సందడి చేశారు. ఆలయ ప్రాంగణంలో కళాకారుల సాంస్కృతిక నృత్యాలు, ఒగ్గుడోలు విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శివసత్తుల విన్యాసాలు, బోనాల సమర్పణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పులిగోరు ప్రసాదం పంపిణీ చేశారు. కాగజ్నగర్ డిఎస్పి వహీదుద్దీన్, కౌటాల సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు జాతరలో బందోబస్తు నిర్వహించారు.

### కేంద్ర మంత్రిని కలిసిన

## బిజెపి ఎంపి, బీజేఎల్పి నేత



**నిర్మల్ ప్రతినిధి,(భైంసా) నవంబర్16.(నినాదం):** నిర్మల్ జిల్లాలో నీ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి ని మహారాష్ట్ర లోని నాగ్ పూర్ లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ భేటీలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. నిర్మల్ జిల్లాలో రహదారుల అభివృద్ధి అంశంపై కేంద్ర మంత్రితో చర్చించినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో పలు సమస్యలపై సైతం మంత్రి తో చర్చించడం జరిగిందని అన్నారు. రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు విషయంలో కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.



### జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పై

## అవగాహన కార్యక్రమాలు

### -ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్




**నిర్మల్ ప్రతినిధి, నవంబర్16. (నినాదం):** రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ సూచనల మేరకు ఈరోజు డిఫెన్సివ్ డ్రైవింగ్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్లపై ప్రయాణిస్తున్న వాహన దారులకు, ప్రజలకు నిర్మల్ పోలీసులు తెలియజేస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు పాటిస్తూ, ఇతర వాహనదారుల నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాల నుండి మనలను మనం ఎలా కాపాడుకోవాలనే జాగ్రత్తల గురించి చాలా స్పష్టంగా తెలియ జేశారు. తప్పు దారిలో వచ్చే డ్రైవింగ్ వాహనాలను ముందుగానే గుర్తించాలని,మొబైల్ ఉపయోగించే డ్రైవర్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతే కాకుండా సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు పాటించాలని,ఎవరైనా వాహన దారులు అకస్మిక బ్రేకులు వేసినప్పుడు వారికి దూరంగా ఉండేందుకు అవసరమైన దూరం పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్. హెచ్. ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో నిత్య అన్నదానం

**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్ర మం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 41వ రోజు మంగళవారం 225 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో కొండపల్లి వాసు గురు స్వామీ, పి. వీరయ్య, కొండపల్లి వేణు గోపాలరావు, అల్లబోయిన రాము,కక్కిరేణి ప్రభాకర్,కొమెర వెంకన్న, గాదం శ్రీను, ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## కుక్కల దాడిలో గొర్రె మృతి


**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీధులలో నడవాలంటే ముసలి వాళ్లు చిన్నపిల్లలు భయపడుతున్న పరిస్థితి. మండలంలోని వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాలో కుక్కలు దాడిలో రైతు వాంకుడోత్ మలుసూరు సాకుతున్న గొర్రె మృతి చెందింది. అర్ధరాత్రి సమయంలో కుక్కలు దాడి చేశాయని రైతు ఆవేదన చెందారు. దీంతో పదివేల రూపాయల వరకు నష్టపోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల సాగుతూ జీవనం కొనసాగిస్తున్నానని, ఇలా కుక్కల దాడిలో గొర్రె మృతి చెందడం పట్ల ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించాలని అదేవిధంగా గ్రామంలో కుక్కలను నిర్మూలించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## నేటి నుంచి కొనుగోలు కేంద్రాలకు పత్తిని తేవద్దు

### -జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం)** వనపర్తి జిల్లాలోని రైతులు మార్కెట్ యార్డులు, సిసిఐ కొనుగోలు కేంద్రాలకు, మిల్లుల వద్ద కొనే ప్రైవేట్ పత్తి తీసుకొని రావొద్దని జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ ఆదేశించారు. భారత పత్తి సంస్థ పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలు సడలించే వరకు నవంబర్ 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోలు, ప్రైవేట్ కొనుగోళ్లు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తెలిపినట్లు ఆయన వివరించారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్టుకు గాని లేదా జిన్నింగ్ మిల్లు వద్దకు పత్తిని తీసుకొని రావొద్దని అన్నారు. సీసీఐకు పత్తి అమ్ముకునే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకురావొద్దని తెలిపారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకొని రావొద్దని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని రైతు సోదరులు గమనించాలని ఆయన కోరారు

## ఎమ్మెల్యే పిఏగా పనిచేస్తున్న ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలి




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం) :** మైలారం గ్రామంలో ప్రభుత్వ స్కూల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రూరల్ ఎమ్మెల్యే పిఏ గా పనిచేస్తున్నారని వారి పైన జిల్లా ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో కోటగల్లి నీలం రామచంద్ర భవన్ లో ఆదివారం విలేకరుల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు పీఏలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పని చేయొద్దని విద్య హక్కు చట్టం, సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించి పిఏగా పనిచేస్తున్నాడని, పిఏగా పనిచేయడానికి ప్రభుత్వం నుంచి ఏమైనా అనుమతి ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, పేద విద్యార్థులు పాఠాలు చెప్పాల్సింది పోయి ప్రభుత్వ ఉపాధ్యాయుడు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటూ పీఏ గా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. గతంలోనే సంబంధిత ఎంఈఓ కు, డీఈవో కు విషయాన్ని చేరవేశామని ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్తూనే ఉపాధ్యాయులను పీఏ గా పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. విధులు నిర్వహించకుండా లక్ష రూపాయలు జీతం తీసుకుంటున్న శ్రీనివాసరెడ్డి పై చర్యలు చేపట్టాలని లేనిచో ఆందోళన కార్యక్రమలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు నిఖిల్, మనోజ్, నగర అధ్యక్ష కార్యదర్శులు సిరం పవన్ కుమార్, డి.సాయి కిరణ్, నాయకులు రాజేష్, శంకర్, వినోద్ పాల్గొన్నారు.

# మా ప్రభుత్వ పనితీరుకు జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితమే నిదర్శనం



### ఇది ప్రజా ఆశీర్వాద ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

**ఇల్లందు నవంబర్ 16: (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పని తీరుకు జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇల్లందులో పర్యటించిన ఆయన పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృతనిజయంతో ఉందని, ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ అధి నాయకులను ఎమ్మెల్యేలను మంత్రులను సమన్వయం చేస్తూ అధికారుల సలహాలు సూచనలతో ముందుకు సాగుతున్నాడని తెలిపారు. ఇది ప్రజా ఆశీర్వాదం ప్రభుత్వమని ప్రజా సంక్షేమం కోసమే పాటుపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి పెరుగుతున్న ఆదరణ మద్దతును చూసి ఓర్వలేక బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎన్ని ఆరోపణలు చేసిన ప్రచారం చేసిన ప్రజల కాంగ్రెస్ వైపే ఉన్నారంటానికి జూబ్లీహిల్స్ ఎన్నికలు నిదర్శనమని భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఇల్లందు ప్రభుత్వ వైశాలలో ప్రారంభించిన టువంటి ఎమర్జెన్సీ వార్డ్ తో పాటు ఇతర సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ దేశాలకు అవసరమైనటువంటి అంబులెన్స్ రోగుల సహాయకులు వేచి ఉండే గది ఇతర ఇతర సదుపాయాలను త్వరితగతన అందించాలని ఐటీడీఏ పీవో రాహుల్ ని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరలో 100 పడకల ఆసుపత్రిని పూర్తి చేయాలని నిర్మాణం పనులు చేపట్టే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, డి సి హెచ్ వరం బాబు ఏఎంసీ చైర్మన్ రాంబాబు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలోనే ఆర్యవైశ్య సంఘం జిల్లా శాశ్వత భవనం

**కొత్తగూడెంలో నిర్మాణానికి రూ.24లక్షల నిధులు కేటాయింపు**

**23న జరిగే మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ జయప్రదం చేయండి**

**ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్**

**కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో విస్తృత పర్యటన**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్16(నినాదం) :** త్వరలోనే ఆర్యవైశ్య సంఘం జిల్లా శాశ్వత భవనం నిర్మించనున్నామని, కొత్తగూడెంలో నిర్మాణానికి ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో రూ. 24లక్షల నిధులు కేటాయించారని, అందరి సహకారంతో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ అన్నారు. కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన కార్యక్రమం ఎంతో ఆనందోత్సాహాల నడుమ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దారా రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రజలందరూ ఈ 23న లక్ష్మీదేవిపల్లిలోని దారా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే మెగా హెల్త్ క్యాంపునకు విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు కూడా పెంచాలని కోరారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ శాశ్వత భవన నిర్మాణానికి రూ. 24లక్షలు తన సొంత నిధులు కేటాయించారని, ఆయనకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రామవరంలో స్థల దాత, పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు తన తండ్రి పేరు మీద 400 గజాల స్థలం సంఘం కోసం అందజేశారని, అందరి సహకారంతో అక్కడ శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణానికి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. అనంతరం దారా రమేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లాడ సాయికుమార్, పొలిటికల్ కమిటీ చైర్మన్ కోదుమూరి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు దారా ధీరజ్, మిట్టపల్లి పాండయ్య, కంభంపాటి రమేష్, గుడాల అచ్యుతం, కొదుమూరి శ్రీనివాస్, ముక్కా కనకేశ్వరరావు. చిట్లూరి కిషోర్, కొత్తా రామకృష్ణ, చెంచు వెంకట సుబ్బారావు, ఎండూరి వీరభద్రం,,యశోద రాంబాబు, కురిచేటి శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, నరసింహారావు, శేషు, కత్తి రాము, దోసపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్ దొంగల ముఠా అరెస్ట్

**40 కిలోల కాపర్ కాయిల్స్ రూ.5.5లక్షల నగదు స్వాధీనం**

**విలేకరుల సమావేశంలో పోలీసు కమిషనర్ సాయిచైతన్య**




నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (నినాదం) : అంతర్ రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్ దోపిడీ ముఠాను ఇందల్వాయి వద్ద పట్టుకొని 40 కిలోల కాపర్ కాయిల్స్, రూ. 5. 5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఆదివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు. గత సంవత్సరం కాలం నుంచి నిజామాబాద్ జిల్లా లోని ఇందల్వాయి, ధర్పల్లి, డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, మెండోరా, ముప్కాల్, మోర్తాడ్, మోపాల్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, నవీపేట్, వర్ని, మండలాల్లో ఈ ముఠా కార్యకలాపాలు నిర్వహిస్తూ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ కాయిల్స్ చోరీ చేస్తున్నారు. అంతరాష్ట్ర దొంగల ముఠా లోని ఏడుగురు సభ్యులలో నుంచి ఐదుగురిని శనివారం అరెస్టు చేశామని, అలాగే దొంగలించిన కాపర్ కాయిల్స్ ను కొన్న ముగ్గురు వ్యక్తులను కూడా అరెస్ట్ చేశామన్నారు. నిందితులు నిజామాబాద్ జిల్లా లోని పై పోలీస్ స్టేషన్ పరిధిలలో 101 ట్రాన్స్ ఫార్మర్ లను పగులగొట్టి అందులో ఉన్న కాపర్ కాయిల్స్ ను చోరీ చేయగా 44 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ ఏసీపీ రాజ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ టీం లను నియమించగా శనివారం ఇందలవాయి మండల పరిధిలో గన్నారం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి నిందితులను పట్టుకున్నారు. మహారాష్ట్రకు చెందిన తుంబారె సుధాకర్, ఉత్తర ప్రదేశ్ కు చెందిన హర్బీర్ శర్మ, ఏపీ కి చెందిన అలీ మహమ్మద్, యడాల వెంకటేశ్వర్లు , మహబూబ్ నగర్ కు చెందిన శానపల్లి రవీందర్ అనే నిందితులను పట్టుకున్నారు. అలాగే కాపర్ కాయిల్స్ కొనుగోలు చేసిన వ్యాపారులు, లింగప్ప, గాజుల శ్రీ శైలం, మహమ్మద్ హైదర్ అలీ లను అరెస్ట్ చేశారు. అనంతరం వారి వద్ద నుంచి 40 కేజీల కాపర్ కాయిల్స్, రూ. 5 లక్షల 50 వేల నగదు, రెండు స్కూటీ లు, 6 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరుపర్చారు. ఈకేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన ఏసీపీ రాజ వెంకట రెడ్డి డిచ్ పల్లి సీఐ వినోద్, ఇందల్వాయి ఎస్సై సందీప్, డిచ్ పల్లి ఎస్సై షరీఫ్, జక్రాన్ పల్లి ఎస్సై మహేష్, సిబ్బందిని సీపీ అభినందించారు.



## ఓటమి విజయానికి నాంది : ప్రభుత్వ చిఫ్ విప్ మహేందర్ రెడ్డి

**వికారాబాద్, నవంబర్ 17(నినాదం):** క్రిడల్లో గెలుపు ఓటములు సహజమాని ఓటమిని గెలుపుకు నాందిగా స్వీకరించాలని ప్రభుత్వ చిఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. జిల్లా పరిధిలోని తాండూర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన 12 వ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా జయ అపజయాలు సాధారణమని వాటిని సునయసంగా స్వీ కరించాలన్నారు పట్టుదలతో ముందుకు సాగడం విజయానికి పునాదిగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి సిసి ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తంరావు, డాక్టర్ సంపత్ కుమార్, సీనియర్ నాయకుడు అబ్దుల్ రాహుఫ్, అబ్దుల్ ఖని, బిర్కెట్ రఘు, ఇంతియాస్, ఆదాంఖాన్, అంజాద్, అప్సర్, మనీష్, విజయ భాస్కర్, అజారుద్దిన్, మారూఫ్, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ఆ హీరో కోసం ఇంట్లో నుంచి అయినా వెళ్లిపోతా..

**బిగ్‌బాస్ బ్యూటీ షాకింగ్ కామెంట్స్**



బిగ్‌బాస్ షో అప్పుడే 11వ వారంలోకి అడుగు పెట్టనుంది. అలాగే మరో నాలుగు వారాల్లో బిగ్‌బాస్ సీజన్ 9వ సీజన్ కూడా గ్రాండ్ ఫినాలేకి కూడా చేరుకోబోతుంది. ఇక ఈ వారం డబుల్ ఎలిమినేషన్‌లో భాగంగా నిఖిల్ ఇంటి నుంచి బయటకు రాగా.. మరికొద్ది గంటల్లో మరో కంటెస్టెంట్ గౌరవ్ కూడా ఎలిమినేట్ అవ్వనున్నట్లు సమాచారం. తాజాగా, ఓ ప్రోమో విడుదలైంది. ఇందులో నాగచైతన్య గెస్ట్‌గా వచ్చారు. "నాకు యాక్టింగ్‌తో పాటు రేసింగ్ అంటే బాగా ఇష్టమని మీకు తెలుసు. నాలుగేళ్ల క్రితం ఇండియన్ రేసింగ్ లీగ్ అని ఓ ఫెస్టివల్ స్టార్ట్ అయ్యింది. అందులో హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ టీమ్‌కి నేనే ఓనర్‌ను అని అనగా.. నాకు తెలియకుండా ఎప్పుడు చేశావని నాగార్జున అడగ్గా.. చేశానులే అని ఆన్సర్ ఇచ్చాడు. ఆ తర్వాత హౌస్‌మెట్స్ అందరికీ పరిచయం చేశారు. దీంతో చైతుని చూడ గానే.. మీరంటే పిచ్చి అని రీతూ చెప్పింది. ఆ తర్వాత నాగ్ నేనంటే ఇష్టమని అన్నావుగా అని నాగార్జున చెప్పగా.. ఎప్పటికీ మీరు మీరే సార్ అని రీతూ తెలిపింది. చైతూలో నీకు బాగా నచ్చిన విషయం ఏంటో చెప్పమని నాగ్ అడగ్గా... చైతూ సార్ కాళ్లు ఉంటాయి సార్, ఎంత తెల్లగా ఉంటాయో, శిల్పాన్ని చెక్కినట్లుగా ఉంటారు అంటుంది. ఆ శిల్పాన్ని చెక్కింది నేనే అని నాగ్ అనడంతో అంతా నవ్వేస్తారు. కార్తీక్ అనే పేరుంది కదా సార్.. నా బాయ్ ఫ్రెండ్ పేరు కార్తీక్ ఉండాలని కొన్ని రోజులు వెతికాను అని రీతూ చెప్పింది.అయితే మీ పేరు జెస్సీ కాదు కదా అని చైతూ సెటైర్ వేయడంతో అంతా నవ్వేస్తారు. ఆ తర్వాత నాగ్.. నిన్ను బైక్ మీద తీసుకుని వెళ్తాడని రీతూకి బంపర్ ఆఫర్ ఇస్తాడు. వెంటనే ఆమె ఆలోచించకుండా.. ఐయామ్ కమింగ్.. ఆయన కోసం ఎలిమినేట్ అయి ఇంట్లోంచి వచ్చేయడానికి ఓకే అని చేప్పేసింది. దీంతో షాక్ అయిన చైతు.. నువ్వు గెలిచినా కూడా తర్వాత నిన్ను నేను బైక్ మీద తీసుకెళ్తా అని అంటాడు. వీరిద్దరి మధ్య సంభాషణ చాలా ఫన్నీగా జరిగినప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.



## తప్పుడు ప్రచారం చేస్తే గట్టి ధర చెల్లించాలి

**డ్రగ్ రాకెట్ కేసుపై స్పందించిన నోరా ఫతేహి పోస్ట్**

రూ. 252డ్రగ్ రాకెట్‌తో బాలీవుడ్ నటీనటులకు సంబంధం ఉన్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఈ లిస్ట్‌లో స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్‌తో పాటు ఆమె సోదరుడు సిద్ధాంత్ కపూర్, నోరా ఫతేహి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయేన్సర్ ఓర్రీ, అబ్బాస్-ముస్తాన్, ర్యాపర్ వరుణ్ మదుర్, వంటి హై ప్రొఫైల్ ఈవెంట్లకు హాజరయ్యారని తెలుస్తోంది. అయితే అండర్ వరల్డ్ ఫిగర్ దావూద్ ఇబ్రహీం సిండికేట్‌కు కూడా దీనితో లింక్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఫారిన్ కంట్రీస్ నుంచి లగ్జరీ, డ్రగ్ ఫ్యూల్డ్ పార్టీలకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని ముంబై పోలీసులు అనుమానిస్తున్నారు. గత కొద్ది కాలంగా ఇందుకు సంబంధించిన వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా, ఈ కేసులో తన పేరు ఉండటంపై నోరా ఫతేహి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా స్పందించి క్లారిటీ ఇచ్చింది. నేను పార్టీలకు వెళ్లను నా పనిలోనే బిజీగా ఉంటాను. నాకు వ్యక్తిగత జీవితం కూడా లేదు. అలాంటి వారితో నేను ఎప్పుడూ మింగిల్ అవ్వలేదు అవ్వను కూడా. దుబాయ్‌కి వెళితే నా హైస్కూల్ ఫ్రెండ్స్‌తో గడుపుతాను. కావాలనే నా పేరుని ఇందులోకి లాగుతున్నారు. కానీ ఈసారి అలా జరగనివ్వను. నాపై తప్పుడు ఆలోచనలు చేస్తే భారీ ధర చెల్లించాల్సి వస్తుంది" అని చిన్నపాటి వార్నింగ్ ఇచ్చింది. అయితే నోరా గతంలో కూడా ఇటువంటి ఫేక్ న్యూస్‌తో తనను దెబ్బతీయడానికి ప్రయత్నించారని, కానీ అవి ఫలించలేదని చెప్పారు. తనకు సంబంధం లేని పార్టీలకు, కార్యకలాపాలకు తన పేరు వాడొద్దు అని కఠినంగా హెచ్చరించింది.

## వారణాసి' నా డ్రీమ్ ప్రాజెక్ట్..

**అందరినీ గర్వపడేలా చేస్తాను : మహేష్ బాబు**



మహేష్ బాబు రాజమౌళి కాంబోలో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ఇతర పాత్రలకు సంబంధించిన పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకోగా.. మహేష్ బాబు ఫస్ట్ లుక్ కోసం అభిమానులే కాదు.. సినీ సెలబ్రిటీలు సైతం వెయిట్ చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. తాజాగా, మూవీ మేకర్స్ అభిమానుల కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఓ ఈవెంట్ నిర్వహించి టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి అంచనాలను పెంచారు. 'వారణాసి' పేరుతో రాబోతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో గూస్ బంప్స్‌ను తెప్పిస్తోంది. ఇక ఈ ఈవెంట్‌లో పాల్గొన్న మహేష్ బాబు ఆసక్తికర కామెంట్స్ చేశారు."నాన్న గారు అంటే నాకు ఎంత ఇష్టమో మీ అందరికీ తెలుసు. ఆయన చెప్పే ప్రతీ మాట వినేవాడిని. ఆయన ఎప్పుడూ నన్ను ఒక పౌరాణికం సినిమా చేయమని అడిగే వారు. నువ్వు అలాంటి గెటప్స్‌లో చాలా బాగుంటావు అని చెప్పేవారు. కానీ ఆయన మాట నేను వినలేదు. నా మాటలు ఆయన వింటూ ఉంటారు. ఆయన ఆశీస్సులు ఎప్పుడూ నాతోనే ఉంటాయిని నమ్ముతున్నాను. 'వారణాసి' నా డ్రీమ్ ప్రాజెక్ట్. దీనికి ఎంత కష్టపడాలో అంత కష్టపడతాను. అందరినీ గర్వపడేలా చేస్తాను. 'వారణాసి' రిలీజ్ అయినప్పుడు యావత్ దేశం మన గురించి గర్వంగా ఫీల్ అవుతుంది. ఇది టైటిల్ అనౌన్స్‌మెంట్ మాత్రమే. ముందు ముందు ఎలా ఉండబోతుందో మీ ఊహకే వదిలేస్తున్నా" అని అన్నారు.




## 'స్పిరిట్'తో స్టార్ వారసుల ఎంట్రీ ఫిక్స్..

ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో 'స్పిరిట్' ఒకటి. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి ప్రభాస్ సరసన రొమాన్స్ చేయనుంది. ఇందులో శ్రీకాంత్, తరుణ్, మడోన్నా సెబాస్టియన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. హర్షవర్ధన్ రమేశ్వర మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది విడుదల కానుంది. ఇక ఇందులో ప్రభాస్ మొదటిసారి పోలీసుగా నటిస్తుండటంతో ప్రేక్షకుల్లో భారీ హైప్ నెలకొంది. షూటింగ్ జరుపుకుంటున్న 'స్పిరిట్' అప్డేట్స్ కోసం అంతా ఎదురుచూస్తుండగా.. ఈ సినిమాకు సంబంధించిన వార్తలెన్నో వైరల్ అవుతున్నాయి. ఇందులో సుధీర్ బాబు తనయుడు డార్లింగ్ చిన్నప్పటి క్యారెక్టర్‌లో నటిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. తాజాగా, ఈ చిత్రంతో ఇద్దరు స్టార్ వారసులు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు టాక్. ఇక ఈ వార్తలు చూసిన నెటిజన్లు హీరోలుగా అనుకుంటున్నారు. అసలు విషయంలోకి వెళితే.. తనయుడు రిషి మనోజ్, రవితేజ కొడుకు మహదాన్ భూపతిరాజు 'స్పిరిల్' మూవీ కోసం అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బాలయ్య అభిమానులకు బిగ్ గుడ్ న్యూస్..




బాలయ్య అభిమానులకు పండుగలాంటి వార్తను బోయపాటి శ్రీను చెప్పారు. 'అఖండ-2' సినిమాను 3లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. భారతీయ చిత్ర పరిశ్రమలోనే ఇది ఒక గొప్ప అనుభూతి కానుందని తెలిపారు. 'అఖండ-2' బిగ్ రివీల్ పేరుతో జరిగిన ప్రేస్‌మీట్‌లో డైరెక్టర్ ఆసక్తిర కామెంట్స్ చేశారు. "బాలకృష్ణ అభిమానులు, ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఈ సినిమాను 3లో తీసుకొస్తున్నాం. భారతదేశ ఆత్మ, పరమాత్మ, ఈ మూవీ మన దేశ ధర్మం, ధైర్యం ప్రపంచ దేశాల్లో మతం కనిపిస్తుంది. కానీ దేశంలో మాత్రమే సనాతన ధర్మం కనిపిస్తుంది. దాని ఆధారంగా రూపొందిస్తున్నాము. ఈ సినిమాను దేశమంతా చూడాలనుకుంటున్నా. అందుకే కొన్ని రోజుల క్రితం ప్రచారాన్ని ముంబయి నుంచి ప్రారంభించాం. రామాయణం, మహాభారతం, భగవతగీత. ఇవి మూడూ మా సినిమాలో ఉన్నాయి. ఈ మూడింటికి ఉన్న ఆత్మనే 'అఖండ-2" అని చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ఈ విషయం తెలుసుకున్న బాలయ్య అభిమానులు సంతోష పడుతున్నారు. కాగా.. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ 'అఖండ'కు సీక్వెల్‌గా రాబోతుంది. ఫాంటసీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతుండగా.. 14 రీల్స్ ప్లస్ మరియు %×వ% ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్మించారు. సంయుక్త మీనన్, ఆది పినిశెట్టి, హర్షల్ మల్హోత్రా, కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ సినిమా క్రిస్మస్ కానుకగా.. డిసెంబర్ 25 థియేటర్స్‌లోకి రాబోతుంది.

## అలాంటి పాత్రలు హీరోయిన్లు ఎందుకు చేయకూడదు : కామాక్షి భాస్కర్ల

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ కామాక్షి భాస్కర్ల 'మా ఊరి పొలిమేర' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి ఊహించని క్రేజ్‌ను రాబట్టుకుంది. ఆ తర్వాత ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, రౌడీ బాయ్స్, వీరూపాక్ష వంటి హిట్ చిత్రాల్లో నటించి తన పాపులారిటీని మరింత పెంచుకుని వరుస అవకాశాలు దక్కించుకుంటుంది. ప్రస్తుతం కామాక్షి '12ఏ రైల్వే కాలనీ' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను నాని కాసరగడ్డ తెరకెక్కించగా.. అల్లరి నరేష్ హీరోగా నటించారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నవంబర్ 21న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్‌లో పాల్గొన్న కామాక్షి ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నేను ఇందేలో నరేష్‌కు జోడీగా ఆరాధన పాత్రలో నటించాను. ఈ పాత్ర లేకపోతే ఈ కథే లేదు. ఈ సినిమా చూశాక మీ అందరికీ నా పాత్ర గుర్తుండిపోతుంది. విజయ్ సేతుపతి, శ్రీవిష్ణు, సుహాస్.. ఇలా చాలామంది హీరోలు అన్ని రకాల పాత్రలు చేసుకుంటూ వచ్చారు. హీరోయిన్లు అలా ఎందుకు చేయకూడదని ఓ సవాల్‌గా తీసుకుని ఈ పాత్ర చేశాను. ఇకనుంచి అయినా విభిన్న రకాల పాత్రలో పోషించే ప్రయత్నం చేస్తున్నాను. అలా ఈ ఐదేళ్ల నా ప్రయాణంలో చేసిన విరూపాక్ష, పొలిమేర మంచి పేరు తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం 'డెకాయిట్' చేస్తున్నను. అలాగే ఓ పెద్ద ప్రాజెక్ట్‌లోనూ భాగం అయ్యాను. త్వరలోనే వివరాలను అధికారికంగా వెల్లడిస్తా. వీటితో పాటు 'పొలిమేర-3' షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాను" అని చెప్పుకొచ్చింది.



ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787